సంస్కృత సూక్తి రత్నకోశః

ప్రథమా మఞ్జూషా

సంకలనం తాత్పర్యం చ

డా. పుల్లెల శ్రీరామచంద్రః

సంస్కృత భాషాప్రచారసమితి,
నాంపల్లి స్టేషన్ రోడ్,
హైదరాబాదు - 500 001

సంస్కృతసూక్తి రత్నకోశః
ప్రథమామఞ్జూషా
డా. పుల్లెల శ్రీరామచంద్రుడు
1992

2000 కాపీలు

వెల. రూ.16/-లు

లభించు స్థానము:
కార్యదర్శి,
సంస్కృత భాషా ప్రచార సమితి,
5-4-743 రెండవ అంతస్తు,
హరేకృష్ణదేవాలయం ప్రక్కన,
నాంపల్లి స్టేషన్ రోడ్,
హైదరాబాదు-500 001

Samskrta Sukti
Ratnakosah,
Prathama Manjusa
Dr.P.Sri Ramachandrudu
1992

Copies : 2000

Price Rs.16/-

For Copies:
Secretary,
Samskrta Bhasha
Prachara Samiti,
5-4-743 2nd Floor,
Besides Harekrishna Temple,
Nampally Station Road,
Hyderabad-500 001

Printed at:
Prasad Graphics
Himayatnagar,
Hyderabad-29

తొలిపలుకు

"సూక్తి", "సూక్తం", "సదుక్తి", "సుభాషితం" ఇవన్నీ పర్యాయ పదాలు. "సూక్తి" అంటే "మంచి మాట" అని అర్థం. ఇది బుద్ధికి పదను పట్టే నీతిబోధకవాక్యం కావచ్చు; మనస్సుకు వినోదం కలిగించే హాస్యభరితమైన మాట కావచ్చు, హృదయాన్ని స్పందింపజేసే రసభావోద్దీపకమైన వాక్యం కావచ్చు. "కావ్యం" అంటే కూడా ఇదే. పైన చెప్పిన పదాలన్నీపూర్వం "కావ్య" పర్యాయాలుగా ఉండేవి. అందుచేతనే మన అలంకారశాస్త్రగ్రంథాలలో కావ్యం అంటే ఏమిటో లక్షణం చెప్పిదానికి ఉదాహరణంగా ఒక శ్లోకం చూపించడం అలవాటు. అంటే ఒక శ్లోకమే కావ్యం అని అర్థం. శ్లోకసంఖ్యాదులను పట్టి "మహాకావ్యం" మొదలైన పేర్లు వచ్చాయి.

ఐతే ఈ నాడు శ్లోకసమూహాత్మకము లేదా గద్యరూపవాక్యసమూహాత్మకము అయిన గ్రంథవిశేషమే కావ్యం అనే భావం ప్రచారంలో ఉంది. అలాగే స్వతంత్రంగా ఒక చమత్కారజనకమైన అర్థాన్ని బోధించే వాక్యం -శ్లోకం కావచ్చు తద్భిన్నం కావచ్చు- "సుభాషితం", "సూక్తి", అని కూడా మనం ఇప్పుడు అనుకుంటున్నాం.

ఇలాంటి "సూక్తులు" మన కావ్యనాటకేతిహాసపురాణాల్లో వేలకొలది లభిస్తాయి. అజ్ఞాతకర్తృకాలుగా కూడా ఎన్నో సూక్తులు పండితుల జిహ్వాగ్రాలమీద ఆడుతూ ఉంటాయి. వీటిలో కొన్ని అధిక్షేపణపరంగాను, కొన్ని అశ్లీలంగానూ కూడా ఉంటాయి. అయితే అన్నింటిలోనూ కూడా ఏదో ఒక చమత్కారం ఉంటుంది. అశ్లీలా లనుకొనేవాటినే మిగిలినవాటికంటె ఎక్కువగా గుర్తు ఉంచుకొని మాటిమాటికీ మిత్రగోష్ఠ్యాదులలో ఉదహరిస్తూ ఉండడం చూస్తూ ఉంటాం. భావావిష్కరణప్రధాన సాధనమైన భాష అత్యుదారభావాన్నీ, అతిసామాన్యభావాన్నీ కూడా ఆవిష్కరించడం సహజం. ఇది మానవచిత్తవృత్తి వైవిధ్యాన్ని సూచిస్తుంది. అందుచేత ఏదీ పరిహార్యం కాదు. అయితే కొన్ని భావాలను గుప్తంగా ఉంచడమే న్యాయం. ఎంతవరకు అనేది ఆ యా సమాజాల దృక్పథంమీద ఆధారపడి ఉంటుంది. సభ్యత్వాసభ్యతాలను నిర్ణయించేది సమాజమే. యాభై సంవత్సరాల క్రితం చాలా అసభ్యం అనుకొన్నవి ఈ నాడు పత్రికలలోను, నవలల్లోనూ, స్త్రీ బాల యువ వృద్ధాదులు అందరూ కలిసి చూచే దృశ్యచిత్రాదులలోనూ ఎంత బాహాటంగా చిత్రీకరింపబడుతున్నాయో చూస్తూనే ఉన్నాం.

సంస్కృతవాఙ్మయంలో ఉన్న కొన్ని సూక్తులను తెలుగుతాత్పర్యంతో ప్రచురించినట్లయితే ఆంధ్ర పాఠకలోకానికి ఆనందహేతువు కాగల దనే అభిప్రాయంతో సంస్కృత భాషా ప్రచార సమితి ద్వారా "సంస్కృతసూక్తి రత్నకోశః" అనే పేరుతో ఈ గ్రంథం ప్రచురిస్తున్నాం. ఇది ప్రథమ మంజూష (మొదటి రత్నాలపెట్టె). పఠితలు చూపే ఆదరోత్సాహాలను పట్టి మరి కొన్ని మంజూషలను ముందుముందు అందించాలని సమితి అభిప్రాయం.

హైదరాబాదు,

6-3-1992.

పుల్లెల శ్రీరామచంద్రుడు
కులపతి
సంస్కృత భాషా ప్రచార సమితి

సంక్షిప్త పదసూచి

కుమా.	కుమారసంభవం
నీ.దీ.	నీలకంఠ దీక్షితులు
పం.రా. (ప.రా.)	పండితరాయలు
పా.లో.	పారసీకలోకోక్తయః
పు.శ్రీ.రా.	పుల్లెల శ్రీరామచంద్రుడు
ప్రా.గా.	ప్రాకృతగాథ
భ.హ.(భ) (భర్తృ)	భర్తృహరి
మ.భా (భా)	మహాభారతం
మాళవికా.	మాళవికాగ్నిమిత్రం
రఘు.	రఘువంశం
రామా.	రామాయణం

శ్రీః
ఓం స్వస్తి శ్రీ గణేశాయ నమః

సంస్కృతసూక్తిరత్నకోశః - ప్రథమా మఞ్జూషా

సంకలనం తాత్పర్యం చ -డా. పుల్లెల శ్రీరామచంద్రః

శ్లో॥ కంతవ కరకమలస్థాం స్ఫాటికీమక్షమాలాం
నఖకిరణవిభిన్నాం దాడిమీబీజబుద్ధ్యా
ప్రతికలమనుకర్షన్ యేన కీరో నిషిద్ధః
స భవతు మమ భూత్యై వాణి తే మన్దహాసః 1.

తాత్పర్యం:- ఓ! వాణీ! నీ కరకమలంలో ఉన్న స్ఫటికజపమాల మీద ఎఱ్ఱని గోళ్ల కిరణాలు పడడం చేత ఆ స్ఫటికపు పూసలను చూచి, దానిమ్మగింజ లని అనుకొని, నీ మరొక చేతిలో ఉన్న చిలుక మాటిమాటికీ లాగుతుండగా నీ ఏ చిరునవ్వు అది లాగకుండా చేసినదో ఆ చిరునవ్వు నాకు సర్వవిధాలా సమృద్ధిని ప్రసాదించుగాక.

గోళ్ల కిరణాలు ప్రసరించి స్ఫటికపు పూసలు దానిమ్మగింజల వలె అయినాయి. (తద్గుణాలంకారం). అలా చిలుక భ్రాంతి పడింది. (భ్రాంతిమదలంకారం). సరస్వతీదేవి చిరునవ్వు నవ్వగానే తెల్లని చిరునవ్వు ప్రసరించి మళ్లీ స్ఫటికాలు స్ఫటికాలలాగే కనబడినాయి (అతద్గుణాలంకారము) 1.

అ

శ్లో. అసంతుష్టా ద్విజా నష్టాః సంతుష్టా ఇవ పార్థివాః
సలజ్జా గణికా నష్టా నిర్లజ్జేవ కులాఙ్గనా 2.

తా. ఇది చాలులే అని సంతృప్తి చెందిన రాజుల వలెనే సంతృప్తి లేని బ్రాహ్మణులు నశిస్తారు. లజ్జ లేని కులాంగన వలె సిగ్గుపడే వేశ్య నశిస్తుంది.

శ్లో. అనభ్యాసే విషం శాస్త్రమ్ అజీర్ణే భోజనం విషమ్
మూర్ఖస్య చ విషం గోష్ఠీ వృద్ధస్య తరుణీ విషమ్ 3.

తా. సరిగా అభ్యసించకపోతే శాస్త్రం విషంలా కనబడుతుంది. అజీర్ణంగా ఉన్నప్పుడు తిన్న భోజనం విషం. మూర్ఖునికి విద్యాగోష్ఠి విషం. ముసలివానికి యువతి విషం. 3.

శ్లో. అతిరూపాద్ధృతా సీతాతిగర్వా ద్రావణో హతః
అతిదానా ద్బలిర్బద్ధో హ్యతి సర్వత్ర వర్జయేత్ 4

తా. ఎక్కువ సౌందర్యం ఉండడం వల్ల సీత హరించబడింది. ఎక్కువ గర్వం మూలాన రావణుడు చంపబడ్డాడు. అతిగా దానం ఇవ్వడం వల్ల బలి బంధించబడ్డాడు. అందుచేత అన్నింటా అతిని విడిచి పెట్టాలి (దేనిలోనూ అతి పనికి రాదు) 4.

శ్లో. అతిపరిచయాదవజ్ఞా సంతతగమనాదనాదరో భవతి
మలయే భిల్లపురంధ్రీ చన్దనతరుకాష్ఠమిన్ధనం కురుతే. 5.

తా. ఎక్కువ పరిచయం అవమానానికి హేతువు. మాటిమాటికి వెడుతూంటే అనాదరం ఏర్పడుతుంది. మలయపర్వతం మీద నివసించే భిల్ల(బోయ) స్త్రీ మంచిగంధపుకట్టను వంట వండుకొనేందుకు కట్టెగా ఉపయోగిస్తుంది.. 5.

శ్లో. అమృతం శిశిరే వహ్నిరమృతం ప్రియదర్శనమ్
అమృతం రాజసమ్మానమ్ అమృతం క్షీరభోజనమ్. 6.

తా. చలికాలంలో అగ్ని అమృతం. ఇష్టమైనవారి దర్శనం అమృతం. రాజసమ్మానం అమృతం. పాలతో భోజనం అమృతం. 6.

శ్లో. అమృతం శిశిరే వహ్నిరమృతం బాలభాషణమ్
అమృతం స్వప్రియా భార్యా హ్యమృతం స్వామిగౌరవమ్. 7.

తా. చలికాలంలో అగ్ని అమృతం. చంటిపిల్లల వచ్చీ రాని మాటలు అమృతం. ప్రియురాలైన భార్య అమృతం. ప్రభువునుండి లభించిన గౌరవం అమృతం. 7.

శ్లో.అర్థస్య పురుషో దాసో దాసస్త్వర్థో న కస్య చిత్
ఇతి సత్యం మహారాజ బద్ధోऽస్మ్యర్థేన కౌరవైః. 8.

తా. మహారాజా! "పురుషుడు ధనానికి దాసుడు కాని ధనం ఎవరికీ దాసుడు కాదు (దాస్యం చెయ్యదు)" అన్న మాట సత్యం. కౌరవులు నన్ను అర్థంచేత కట్టివేశారు. 8.

శ్లో.అయుక్తం స్వామినో యుక్తం యుక్తం నీచస్య దూషణమ్
అమృతం రాహవే మృత్యుర్విషం శంకరభూషణమ్. 9.

తా. యుక్తం కానిది కూడా ప్రభువుకు యుక్తమే! యుక్తమైనది కూడా నీచునికి (సామాన్యుని) దోషంగా పరిగణింపబడుతుంది. రాహువుకు అమృతం కూడా మృత్యుకారణం అయింది. శంకరునికి విషం కూడా కంఠంలో అలంకారం అయింది. 9.

శ్లో.అశ్వం నైవ గజం నైవ వ్యాఘ్రం నైవ చ నైవ చ.
అజాపుత్రం బలిం దద్యాద్దేవో దుర్బలఘాతకః. 10.

తా. గుఱ్ఱాన్ని కాదు, ఏనుగును కాదు, పెద్దపులిని కానే కాదు, మేకపిల్లని బలి ఇవ్వాలట. దేవుడు కూడా దుర్బలులనే చంపుతాడు. 10.

శ్లో.అపుత్రస్య గృహం శూన్యం దిశః శూన్యాస్త్వబాన్ధవాః
మూర్ఖస్య హృదయం శూన్యం సర్వశూన్యా దరిద్రతా. 11.

తా. పుత్రులు లేనివాని ఇల్లు శూన్యం. బంధువులు లేని దిక్కులు శూన్యాలు. మూర్ఖుని హృదయం శూన్యం. దరిద్రునికి అంతా శూన్యమే.

శ్లో.అపుత్రస్య గతిర్నాస్తి స్వర్గో నైవ చ నైవ చ
తస్మాత్పుత్రముఖం దృష్ట్వా పశ్చాద్భవతి తాపసః. 12.

తా.పుత్రులు లేనివానికి గతిలేదు.స్వర్గం అసలే లేదు. అందువలన పుత్రుని ముఖంచూచిన తరవాతనే తపస్సు చేసుకోవడం కోసం వెళ్లాలి.

శ్లో.అభిమానధనం యేషాం చిరం జీవన్తి తే నరాః
అభిమానవిహీనానాం కిం ధనేన కిమాయుషా. 13.

తా. ఆత్మాభిమానం అనే ధనం ఉన్నవాళ్లే చిరకాలం జీవించి నట్లు లెక్క. ఆత్మాభిమానం లేని వాళ్లకు ధనం ఉంటే ప్రయోజనం ఏమిటి? దీర్ఘాయుర్దాయం ఉంటే ఏమి ప్రయోజనం? 13.

శ్లో. అమితగుణోऽపి పదార్థో దోషేణైకేన నిన్దితో భవతి
నిఖిలరసాయనమహితో గన్ధేనోగ్రేణ లశున ఇవ. 14.

తా. అన్ని ఓషధులలోకీ చాలా గొప్పదే అయినా వెల్లుల్లి ఉగ్రమైన వాసనచేత నిందింపబడి నట్లు ఎన్ని గుణా లున్నా ఒక పదార్థం, ఒక్క దోషం చేత నింద్యం అవుతుంది. 14.

శ్లో. అధ్వా జరామనుష్యాణామనధ్వా వాజినాం జరా
అవివాహో జరా స్త్రీణాం వస్త్రాణామాతపో జరా 15.

తా. మనుష్యులకు చాలాదూరం నడవడం ముసలితనం. గుఱ్ఱాలకి నడవకపోవడం ముసలితనం. స్త్రీలకి వివాహం కాకపోవడం ముసలితనం. వస్త్రాలకు ఎండ ముసలితనం. 15.

శ్లో. అత్యన్తమతి మేధావీ త్రయాణామేకమశ్నుతే
అల్పాయుషో దరిద్రో వా హ్యానపత్యో న సంశయః. 16.

తా. మహాబుద్ధిశాలికి ఈ మూడింటిలో ఏదో ఒకటి తప్పకుండా వస్తుంది. అతడు అల్పాయుర్దాయవంతుడైనా అవుతాడు, దరిద్రుడైనా అవుతాడు, సంతానం లేనివాడైనా అవుతాడు. 16.

శ్లో. అనారమ్భో మనుష్యాణాం ప్రథమం బుద్ధిలక్షణమ్
ఆరబ్ధస్యాన్తగమనం ద్వితీయం బుద్ధిలక్షణమ్. 17.

తా. బుద్ధిమంతులైన వాళ్ల మొదటి లక్షణం ఏమి టంటే కష్టం అనుకున్న పని ప్రారంభించకుండా ఉండడం. ప్రారంభించినదానిని తుదముట్టించడం రెండవ లక్షణం. 17.

శ్లో. అజరామరవత్ప్రాజ్ఞో విద్యామర్థం చ సాధయేత్
గృహీత ఇవ కేశేషు మృత్యునా ధర్మమాచరేత్. 18.

తా. బుద్ధిమంతుడు తన కెన్నటికీ ముసలితనం కాని, మరణం కాని రావన్నట్లు విద్యనీ, ధనాన్నీ సంపాదించాలి. తన జుట్టు మృత్యువు చేతుల్లో ఉందా అన్నట్లు ధర్మం ఆచరించాలి. 18.

శ్లో. అధనా ధనమిచ్ఛన్తి వాచం చైవ చతుష్పదః
మానవాః స్వర్గమిచ్ఛన్తి మోక్షమిచ్ఛన్తి దేవతాః. 19.

తా. ధనం లేనివాళ్ళు ధనం కావాలని కోరుకుంటారు. చతుష్పాజ్జంతువులు మాటలాడే శక్తిని కోరుతూంటాయి. మానవులు స్వర్గం కోరుతూంటే దేవతలు మోక్షం కావాలని కోరుతూంటారు. 19.

శ్లో. అసహాయః పుమానేకః కార్యాన్తం నాధిగచ్ఛతి
తుషేణాపి వినిర్ముక్తస్తణ్డులో న ప్రరోహతి. 20.

తా. ఏ సాహాయ్యమూ లేని ఒంటరివాడు కార్యం పూర్తిచేయజాలడు. పొల్లు లేకపోయినా బియ్యపు గింజ మొలవదు. 20.

శ్లో. అఙ్కేషు శూన్యవిన్యాసాద్ వృద్ధిః స్యాత్తు దశాధికా
తస్మాద్ జ్ఞేయా విశేషేణ అఙ్కానాం వామతో గతిః 21.

తా. అంకె ప్రక్క సున్న ఉంచితే దాని విలువ పదేసి రెట్లు పెరుగుతుంది. అందుచేత అంకెలను లెక్కపెట్టేటప్పుడు కుడినుంచి ఎడమకు వెళ్లాలి. ఉదాహరణకి కొన్ని అంకెలు చెప్పడానికి సంస్కృతంలో కొన్ని సాంకేతికపదాలు వాడతారు. చంద్రుడు అంటె ఒకటి. సూర్యుడు = 2, బాణాలు= ఐదు, అగ్ని= 3 ఇత్యాదులు. అందుచేత ఎక్కడనైనా "బాణాగ్నిచంద్ర" అని అన్నట్లయితే 5,3,1 అని అంకెలు వేసుకొని వాటిని కుడినుంచి ఎడమకు చదివితే 135 అవుతుంది. 21.

శ్లో. అసారే ఖలు సంసారే సుఖభ్రాన్తిః శరీరిణామ్
లాలాపానమివాఙ్గుష్ఠే బాలానాం స్తన్యవిభ్రమః 22.

తా. సారం లేని ఈ సంసారంలో ఏదో సుఖం ఉందని మానవులు భ్రాంతి పడుతూ ఉంటారు. ఇది బొటనవ్రేలు నోటిలో పెట్టుకొని తన లాలాజలాన్నే చప్పరిస్తూ చనుపాలు తాగుతున్నాం అనుకొనే పసిపిల్లవాని భ్రాంతి వంటిది. 22.

శ్లో. అచ్యుతానన్తగోవిన్ద నామోచ్చారణభేషజాత్
నశ్యన్తి సకలా రోగాః సత్యం సత్యం వదామ్యహమ్ 23.

తా. 'అచ్యుత' 'అనంత' 'గోవింద' అనే నామాలను ఉచ్చరించడం అనే ఔషధం సేవిస్తే అన్ని రోగాలూ నశిస్తాయి, నేను చెప్పేది ముమ్మాటికీ నిజం. 23.

శ్లో. అత్యమ్బుపానాన్న విపచ్యతేऽన్నమనమ్బుపానాచ్చ స ఏవ దోషః
తస్మాన్నరో వహ్నివివర్ధనార్థం ముహుర్ముహుర్వారి పిబేదభూరి. 24.

తా. ఎక్కువ నీళ్లు త్రాగితే జఠరాగ్ని సరిగా పని చేయదు. నీళ్లు త్రాగకపోయినా అదే దోషం. అందుచేత జఠరాగ్నిని వృద్ధి పొందించాలంటే మాటిమాటికే నీళ్లు త్రాగాలి, తక్కువ త్రాగాలి. 24.

శ్లో. అప్రియాణ్యపి కుర్వాణో యః ప్రియః ప్రియ ఏవ సః
దగ్ధమన్దిరసారేఽపి కస్య వహ్నావనాదరః. 25.

తా. ఇష్టుడైనవాడు అప్రియకార్యాలు చేసినా అతడు ఇష్టుడే. ఇంట్లో ఉన్న సొత్తు అంతా కాల్చివేసినా అగ్నియందు అనాదరం ఎవరి కుంటుంది?

శ్లో. అన్నం నాస్త్యుదకం నాస్తి నాస్తి తామ్బూలచర్వణమ్
మన్దిరేషు మహోత్సాహః శుష్కచర్మస్య తాడనమ్ 26.

తా. అన్నం ఉండదు, ఉదకం ఉండదు, తాంబూలం కూడా ఉండదు. ఆ గృహాలలో కనబడే మహోత్సాహం అంతా ఎండిపోయిన చర్మము వాయించడం! డబడబలు మాత్రమే! 26.

శ్లో. అజీర్ణే భేషజం వారి జీర్ణే వారి బలప్రదమ్
అమృతం భోజనార్ధే తు భుక్తస్యోపరి తద్విషమ్. 27.

తా. అజీర్ణంగా ఉన్నప్పుడు నీరు మందు వంటిది. అజీర్ణం లేనప్పుడు నీరు తీసికొంటే అది బలం ఇస్తుంది. సగం భోజనంలో అమృతం. భోజనం తరువాత అది విషం. 27.

శ్లో. అబలా యత్ర ప్రబలా బాలో రాజా నిరక్షరో మన్త్రీ
నహి నహి తత్ర ధనాశా జీవిత ఆశాపి దుర్లభా భవతి. 28.

తా. స్త్రీకి ఎక్కడ ప్రాబల్యం ఉంటుందో, బాలుడు రాజుగా ఉంటాడో (లేదా రాజు మూర్ఖుడో) మంత్రి విద్యావిహీనుడో ఆ దేశంలో ధనాశ కాదు కదా జీవితంమీద ఆశ కూడా దుర్లభం. 28.

శ్లో. అధోఽధః పశ్యతః కస్య మహిమా నోపచీయతే
ఉపర్యుపరి పశ్యన్తః సర్వ ఏవ దరిద్రతి. 29.

తా:- క్రింది దృష్టి ఉంటే ఎవని మహిమ వృద్ధి పొందదు? ఎప్పుడూ పైపైకే చూచేవాళ్లు, అంటే తమ శక్తికి మించి పైకి వెళ్లాలని చూచేవాళ్లు ప్రతివాళ్లూ చివరకే దరిద్రు లవక తప్పదు. 29.

శ్లో. అప్రియస్యాపి పథ్యస్య పరిణామః సుఖావహః
వక్తా శ్రోతా చ యత్రాస్తి రమన్తే తత్ర సంపదః 30.

తా. ఇష్టం కాకపోయినా లాభకరమైనదాని పరిణామం సుఖకరంగా ఉంటుంది. అలాంటి పథ్యమైన(హితమైన) ఉపదేశం చేసేవాళ్లు, వినేవాళ్లూ ఉన్నచోట సంపదలు క్రీడిస్తాయి. 30.

శ్లో. అల్పతోయశ్చలత్కుమ్భో హ్యల్పదుగ్ధాశ్చ ధేనవః
అల్పవిద్యో మహాగర్వీ కురూపీ బహుచేష్టితః 31.

తా. నీళ్లు తక్కువ ఉన్న కుండ తొణుకుతుంది. కొత్తగా ఈనిన ఆవు తక్కువ పాలు ఇస్తుంది. చదువు తక్కువైనకొలదీ గర్వం ఎక్కువ. అనాకారికి వికారచేష్టలు ఎక్కువ. 31

శ్లో. అజవచ్చర్వణం కుర్యాద్ గజవత్ స్నానమాచరేత్
రాజవత్ ప్రవిశేద్గ్రామం చోరవద్ గమనం చరేత్. 32.

తా. మేక వలె తొందరగా నమిలి తినాలి. ఏనుగు వలె చాలాసేపు స్నానం చేయ్యాలి. రాజువలె హుందాగా గ్రామంలో ప్రవేశించాలి. దొంగ వలె పాదాలు చప్పుడు కాకుండా నడవాలి. 32.

శ్లో. అర్చకస్య ప్రభావేణ శిలా భవతి శంకరః
ఆభిరూప్యాచ్చ మూర్తీనాం దేవః సాంనిధ్యమృచ్ఛతి. 33.

తా. అర్చకుని ప్రభావం చేత శిల కూడా శంకరుడు అవుతుంది. విగ్రహాలు శాస్త్రోక్తప్రకారం చక్కగా ఉంటే వాటిలో దేవుడు ఉంటాడు.

శ్లో. అర్చకస్య తపోయోగాదర్చనస్యాతిశాయనాత్
ఆభిరూప్యాచ్చ మూర్తీనాం దేవః సాంనిధ్యమృచ్ఛతి. 34.

తా. అర్చకుని తపఃశక్తిచేత, అర్చన బాగా జరగడంచేత, విగ్రహాలు చక్కగా ఉండడం చేత దేవుడు వాటిలో ఉంటాడు. 34.

శ్లో. అక్షరాణి పరీక్ష్యన్తామ్ అమ్బరాడమ్బరేణ కిమ్.
శమ్బురమ్బరహీనోऽపి సర్వజ్ఞః కిం న జాయతే. 35.

తా. వేషం ఏం పరీక్షిస్తారు? చదువు పరీక్షించండి. దిగంబరుడైతే మాత్రం శివుడు సర్వజ్ఞుడు కాడా! 35.

శ్లో. అర్జునస్య ప్రతిజ్ఞే ద్వే న దైన్యం న పలాయనమ్
ఆయుః రక్షతి మర్మాణి ఆయురన్నం ప్రయచ్ఛతి. 36.

తా. దైన్యము లేకపోవడం, పారిపోకపోవడం ఈ రెండే అర్జునుని ప్రతిజ్ఞలు. ఆయుర్దాయం ఉంటే అదే మర్మాలను రక్షిస్తుంది. అదే అన్నం పెడుతుంది. 36.

శ్లో. అన్తఃకరణతత్త్వస్య దమ్పత్యోః స్నేహసంశ్రయాత్
ఆనన్దగ్రన్థిరేకోऽయమపత్యమితి కథ్యతే. 37.

తా. సంతానం అంటే దంపతుల అంతఃకరణాలు కలిపి, ప్రేమ వేసిన ఆనందగ్రంధి (ముడి) 37.

శ్లో. అశ్వస్య లక్షణం వేగో మదో మాతఙ్గలక్షణమ్
చాతుర్యం లక్షణం నార్యా ఉద్యోగః పురుషలక్షణమ్. 38.

తా. గుఱ్ఱానికి ఉండవలసిన లక్షణం వేగం, ఏనుగుకు మదం, స్త్రీకి నేర్పు, పురుషునికి ఉద్యోగం (సర్వదా ప్రయత్నశీలుడై ఉండడం). 38.

శ్లో. అయం నిజః పరో వేతి గణనా లఘుచేతసామ్
ఉదారచరితానాం తు వసుధైవ కుటుమ్బకమ్. 39.

తా. వీడు నావాడు, వీడు పరాయివాడు అనే ఆలోచన తేలికబుద్ధివాళ్లకే. ఉదారమైన చరిత్ర కలవారికి మాత్రం ఈ భూమి అంతా కుటుంబమే. 39.

శ్లో. అపాత్రే పాత్రతాబుద్ధిః పాత్రే బుద్ధిరపాత్రతా
ఋణానుబన్ధరూపేణ దాతురుత్పద్యతే మతిః 40.

తా. దానం చేసేవానికి అపాత్రుడు (దానం ఇవ్వతగనివాడు) సత్పాత్రగాను, సత్పాత్రుడు అపాత్రుడు గాను కనబడుతూంటా డంటే దీనికి కారణం పూర్వజన్మకు సంబంధించిన ఋణానుబంధం. 40.

శ్లో. అనిత్యాని శరీరాణి విభవో నైవ శాశ్వతః
నిత్యం సంనిహితో మృత్యుః కర్తవ్యో ధర్మసంగ్రహః. 41.

తా. శరీరాలు అనిత్యమైనవి. ఐశ్వర్యం శాశ్వతం కాదు. మృత్యుదేవత ఎల్లప్పుడు ప్రక్కనే పొంచి ఉంది. అందుచేత ధర్మసంపాదనం చేసుకోవాలి.

శ్లో.అభుక్త్వామలకం పథ్యం భుక్త్వా తు బదరీఫలమ్
కపిత్థం సర్వదా పథ్యం కదలీ న కదాచన 42.

తా. భోజనానికి ముందు ఉసిరికాయ పథ్యం. రేగిపండు భోజనం చేసిన తరవాత పథ్యం. వెలగపండు ఎల్లప్పుడూ పథ్యమే. అరటిపండు ఎప్పుడూ పథ్యం కాదు. 42.

శ్లో.అవశ్యమేవ భోక్తవ్యం కృతం కర్మ శుభాశుభమ్.
కృతకర్మక్షయో నాస్తి కల్పకోటిశతైరపి. 43.

తా. చేసిన కర్మ మంచిదైనా చెడ్డదైనా తప్పకుండా అనుభవించవలసినదే. వంద కోట్లకల్పాలకి కూడా చేసిన కర్మ అనుభవించకుండా క్షీణించదు. 43.

శ్లో.అధః పశ్యసి కిం బాలే తవ కిం పతితం భువి
రే రే మూఢ న జానాసి గతం తారుణ్యమౌక్తికమ్. 44.

తా:-బాలా! క్రింద చూస్తున్నా వేమిటి? నీదేమైనా నేలమీద పడిపోయిందా? ఓరీ! మూర్ఖా! యౌవనం అనే ముత్యం జారి పడిపోయిందనే సంగతి తెలియదా? 44.

శ్లో.అర్థాతురాణాం న గురుర్న బన్ధుః కామాతురాణాం న భయం న లజ్జా.
క్షుధాతురాణాం న రుచిర్న పక్వం చిన్తాతురాణాం న సుఖం న నిద్రా.

తా:-ధనమే కావాలనుకొనే వాళ్లకు గురువు లేదు బంధువు లేదు. కామాతురులకు భయమూ లేదు లజ్జా లేదు. ఆకలికొన్నవాళ్లకి రుచీ లేదు ఉడికిందా అన్న ధ్యాసా లేదు. చింతతో బాధపడుతూన్నవాళ్లకి సుఖమూ లేదు నిద్రా లేదు. 45.

శ్లో.అహస్తాని సహస్తానామపదాని చతుష్పదామ్
ఫల్గూని తత్ర మహతాం జీవో జీవస్య జీవనమ్. 46

తా:-చేతులు లేనివి చేతులున్న వాటికి, పాదాలు లేనివి పాదాలున్న వాటికి, చిన్నవి పెద్ద వాటికి ఈ విధంగా ఒక జీవుడు మరొక జీవునికి ఆహారం. 46

శ్లో.అయం బన్ధుః పరశ్చాయం మమాయమయమన్యతః
ఇతి బ్రహ్మన్న జానామి తేన జీవామ్యనామయః. 47.

తా.ఓ! బ్రాహ్మణుడా! "ఇతడు బంధువు ఇతడు పరుడు, వీడు నావాడు, ఇతడు పరులకు చెందినవాడు" అని నేనెన్నడూ ఎరుగను; అందుచేత ఆరోగ్యంగా జీవిస్తున్నాను. 47.

శ్లో.అపరిచలయా సక్త్యా సుదృశా స్నిగ్ధముగ్ధయా
ఋజు పశ్యామి సర్వత్ర తేన జీవామ్యనామయః. 48.

తా.అన్నింటినీ అందరినీ కూడా చలించని ఆసక్తితో, స్నేహపూర్ణమైన మంచి దృష్టితో ఏ మాత్రం వక్రత్వం లేకుండా చూస్తాను, అందుచేతనే ఏ రోగాలూ లేకుండా జీవిస్తున్నాను. 48.

శ్లో.అధీత్య చతురో వేదాన్ ధర్మశాస్త్రాణ్యనేకశః
పరం తత్త్వం న జానాతి దర్వీ పాకరసానివ. 49.

తా.ఒక్కొక్కడు నాలుగు వేదాలూ, అన్ని ధర్మశాస్త్రాలూ చదివి కూడా, గరిటె వంటకాలలోని రుచులను గ్రహించలేనట్లు, పరతత్త్వాన్ని గ్రహించలేడు. 49.

శ్లో.అప్రియం పరుషం చాపి పరద్రోహం పరస్త్రియః
అధర్మమనృతం చైవ దూరాత్ప్రాజ్ఞో వివర్జయేత్. 50.

తా.బుద్ధిమంతుడు అప్రియమైన మాటలను, పరుషవచనాన్ని, పరులకు ద్రోహమును, పరస్త్రీని, అధర్మాన్ని, అసత్యాన్ని దూరంగా విడిచిపెట్టాలి.

శ్లో.అశ్వప్లుతం మాఘవగర్జితం చ స్త్రీణాం చ చిత్తం పురుషస్య భాగ్యమ్
అవర్షణం చాప్యతివర్షణం చ దేవో న జానాతి కుతో మనుష్యః 51.

తా.గుఱ్ఱపు నడకను, ఇంద్రుని (మేఘ) గర్జితాన్ని, స్త్రీల చిత్తాన్ని, పురుషుల భాగ్యాన్ని, వర్షించకపోవడాన్ని, అతివృష్టినీ దేవుడు కూడా తెలుసుకొనలేడు; మనుష్యుడెట్లు తెలుసుకొనకలుగుతాడు? 51.

శ్లో.అలంకారప్రియో విష్ణుర్జలధారాప్రియః శివః
నమస్కారప్రియో భానుర్బ్రాహ్మణో భోజనప్రియః. 52.

తా.విష్ణువుకు అలంకారాలంటే ఇష్టం; శివునికి జలధార ఇష్టం. సూర్యునికి నమస్కారం ఇష్టం; బ్రాహ్మణునికి భోజనం ఇష్టం. 52.

శ్లో.అమా పూర్ణా గురుం హన్తి శిష్యం హన్తి చతుర్దశీ
ఉభయోరష్టమీ హన్తి ప్రతిపత్ పాఠనాశినీ. 53.

తా.(అమావాస్యాది తిథులలో వేదాధ్యయనం చెయ్యకూడదు) అమావాస్య, పూర్ణిమ గురువును చంపుతాయి. చతుర్దశి శిష్యుణ్ణి చంపుతుంది. అష్టమి ఇద్దరినీ చంపుతుంది. పాడ్యమి పాఠాన్ని నశింప చేస్తుంది. 53.

శ్లో.అజాయుద్ధమృషిశ్రాద్ధం ప్రభాతే మేఘడమ్బరమ్
దమ్పత్యోః కలహాశ్చైవ పరిణామే న కించన. 54.

తా.మేకలయుద్ధం, ఋషుల శ్రాద్ధం, ప్రాతఃకాలంలో ఉన్న మేఘాడంబరం, దంపతుల కలహం-వీటిలో చివరికి ఏమీ ఉండదు. 54.

శ్లో.అస్మాకం బదరీచక్రం బదరీ చ తవాఙ్గణే
బాదరాయణసంబన్ధాద్ యూయం యూయం వయం వయమ్ 55.

తా.మా బండి చక్రం బదరిదారువు (రేగికఱ్ఱ). మీ వాకిట్లో బదరి చెట్టు ఉన్నది. అందు చేత మన సంబంధం బాదరాయణసంబంధం. మీరు మీరే, మేము మేమే. 55.

శ్లో.అనాహూతాః స్వయం యాన్తి రసాస్వాదవిలోలుపాః
నివారితా న గచ్ఛన్తి మక్షికా ఇవ భిక్షుకాః 56.

తా.ఆ యా రసాలను (రుచులను) ఆస్వాదించాలనే ఆసక్తితో ఈగల వలె బిచ్చ గాళ్లు కూడా పిలవకుండానే వెడుతూ ఉంటారు, నివారించినా పోరు. 56.

శ్లో.అధమా ధనమిచ్ఛన్తి ధనమానౌ చ మధ్యమాః
ఉత్తమా మానమిచ్ఛన్తి మానో హి మహతాం ధనమ్. 57.

తా.అధములు ధనం కావాలని కోరుకుంటారు. మధ్యములు ధనమూ, మానమూ (గౌరవము) రెండూ కూడా కోరుకుంటారు. ఉత్తములు మానం మాత్రమే కోరుకుంటారు. ఎందుచేత నంటే మహాత్ములకి మానమే ధనం. 57.

శ్లో.అతీవ బలహీనం హి లఙ్ఘనం నైవ కారయేత్
యే గుణా లఙ్ఘనే ప్రోక్తాస్తే గుణా లఘుభోజనే. 58.

తా.చాలా నీరసించి ఉన్నవాణ్ణి లంఘనం (లంఖణం) చేయించకూడదు, లంఘనంలో చెప్పిన గుణా లన్నీ లఘుభోజనంలో కూడా ఉన్నాయి. అందుచేత తేలికగా భోజనం చేయించాలి. 58.

శ్లో. అభ్రవృన్దం విశాఖాన్తం ప్రసూత్యన్తం చ యౌవనమ్

రాజ్యాన్తం నరకం ధర్మద్యాచనాన్తం హి గౌరవమ్ 59

తా. మేఘాలు విశాఖకార్తితో ఆఖరు. యౌవనం ప్రసవంతో ఆఖరు. రాజ్యానికి చివర నరకం (తప్పదు) ఏదైనా యాచించే వరకే ఎవరికైనా గౌరవం ఉండేది. 59.

శ్లో. అమన్త్రమక్షరం నాస్తి నాస్తి మూలమనౌషధమ్

అయోగ్యః పురుషో నాస్తి యోజకస్తత్ర దుర్లభః. 60.

తా. మంత్రంగా ఉపయోగించని అక్షరం లేదు. ఔషధం కాని చెట్టు వేరు లేదా మొక్క వేరు లేదు. దేనికో ఒకదానికి ఉపయోగించని మనిషి ఉండడు. ఇంకనే మంటే వీటిని జాగర్తగా సమకూర్చేవాడు చాలా అరుదుగా ఉంటాడు. 60.

శ్లో. అన్యక్షేత్రే కృతం పాపం పుణ్యక్షేత్రే వినశ్యతి

పుణ్యక్షేత్రే కృతం పాపం వజ్రలేపో భవిష్యతి. 61.

తా. ఇతరప్రదేశాల్లో చేసిన పాపం పుణ్యక్షేత్రంలో (పుణ్యక్షేత్రయాత్ర చేస్తే) పోతుంది. పుణ్యక్షేత్రంలో చేసిన పాపం సిమెంటు పట్టులాగ పట్టుకొంటుంది. 61.

శ్లో. అపృచ్ఛం పుత్రదారాదీం స్తైరుక్తో2 హం రఘూత్తమ

పాపం తవైవ తత్సర్వం వయం తు ఫలభాగినః. 62.

తా. (దారపుత్రాదులపోషణం కోసం అనేకపాపాలు చేస్తున్న వ్యాధుణ్ణి చూచి-"నీ విన్ని పాపాలు చేస్తున్నన్నావు కదా, వీటిని నీ దారపుత్రాదులు కూడా పంచుకొంటారా; వాళ్లను అడుగుము" అని మునులు చెప్పి పంపుతారు, అతడు తిరిగి వచ్చి వాళ్లన్న మాటలు చెపుతాడు)

"రామా! నేను దారపుత్రాదులను అడిగితే 'పాపం అంతా నీదే; నీవు చేసిన పాప కార్యాల ఫలితంగా లభించిన ధనాదులలోనే మేము భాగస్వాములం' అని చెప్పినారు". 62.

శ్లో. అన్యైః సాకం విరోధేన వయం ప్రశ్నోత్తరం శతమ్
పరస్పరవిరోధేన వయం పఞ్చ చ తే శతమ్. 63

తా. (పాండవులు వనవాసం చేస్తున్నప్పుడు వాళ్లను అవమానించడం కోసం దుర్యోధనుడు సైన్యంతోను, మిత్రాదిపరివారంతోను కలిసి వనానికి వచ్చినప్పుడు గంధర్వరాజు ఆతనిని యుద్ధంలో ఓడించి తీసికొనిపోతూ ఉంటాడు. దుర్యోధనుణ్ణి విడుపించుకొని రండని యుదిష్ఠిరుడు తమ్ములను కోరగా వారు అంతగా సుముఖత్వం చూపించరు. అప్పుడు యుధిష్ఠిరుడు తమ్ముళ్లతో అన్న మాటలు ఇవి.)

"ఇతరులతో విరోధం వచ్చినప్పుడు మనం నూట ఐదుగురం. మనలో మనకు విరోధం వచ్చినప్పుడు మాత్రం మనం ఐదుగురం వాళ్లు (కౌరవులు) నూరుగురు". 63.

శ్లో. అశక్తస్తు భవేత్సాధుర్బ్రహ్మచారీ చ నిర్ధనః
వ్యాధితో దేవభక్తశ్చ వృద్ధా నారీ పతివ్రతా. 64.

తా. ఏమీ చేయలేనివాడు సాధువు (సత్పురుషుడు) అవుతాడు. ధనం లేనివాడు బ్రహ్మచారి అవుతాడు (గా ఉండిపోతాడు). రోగంతో బాధపడే వాడు దేవతాభక్తు డౌతాడు. వృద్ధ స్త్రీ పతివ్రత అవుతుంది. 64.

శ్లో. అనర్ఘమపి మాణిక్యం హేమాశ్రయమపేక్షతే
వినాశ్రయం న శోభన్తే పణ్డితా వనితా లతాః. 65.

తా. ఎంత అమూల్యమైన మాణిక్యమైనా అది శోభించాలంటే దానికి బంగారం ఆశ్రయం ఉండాలి. అదే విధంగా పండితులు, స్త్రీలు, లతలు ఆశ్రయం లేకపోతే ప్రకాశించరు. 65.

శ్లో. అగ్రతశ్చతురో వేదాః పృష్ఠతః సశరం ధనుః.
ఇదం బ్రాహ్మమిదం క్షాత్రం శాపాదపి శరాదపి 66.

తా. (ఇది పరశురాముణ్ణి గూర్చి చెప్పినది). ఎదుట (ముఖంలో) నాలుగు వేదాలు; వీపుమీద బాణాలతో కూడిన ధనస్సు, ఇదిగో నాదగ్గర బ్రాహ్మతేజస్సూ ఉంది క్షాత్రపరాక్రమమూ ఉంది, శాపంచేతనైనా సాధిస్తాను, శరంచేతనైనా సాధిస్తాను 66.

శ్లో.అన్యాయోపార్జితం విత్తం దశ వర్షాణి తిష్ఠతి.
ప్రాప్తే చైకాదశే వర్షే సమూలం చ వినశ్యతి. 67.

తా.అన్యాయంగా సంపాదించిన ధనం పది సంవత్సరాలు ఉంటుంది. పదకొండవ సంవత్సరం రాగానే అది సమూలంగా నశిస్తుంది. 68.

శ్లో.అజ్ఞశ్చాశ్రద్దధానశ్చ సంశయాత్మా వినశ్యతి.
నాయం లోకోస్తి న పరో న సుఖం సంశయాత్మనః 68.

తా.అజ్ఞాని, నమ్మకం లేనివాడు, సంశయస్వాభావుడు, వీళ్లు నశిస్తారు. సంశయాత్మకు (అడుగడుగునా సంశయించేవానికి) ఇహలోకమూ లేదు, పరలోకమూ లేదు, సుఖం అసలే లేదు. 68.

శ్లో.అమ్లానో బలవాన్ శూరశ్ఛాయేవానుగతః సదా
సత్యవాదీ మృదుర్దాన్తః స రాజవసతిం వ్రజేత్ 69.

తా.అలసిపోనివాడు, బలము కలవాడు, శూరుడు, ఎల్లప్పుడు నీడ వలె దగ్గరనే ఉండే వాడు, సత్యం పలికేవాడు, మృదుస్వభావం కలవాడు, ఇంద్రియనిగ్రహం కలవాడు-ఇలాంటివాడే రాజగృహానికి వెళ్లాలి (రాజసేవకోసం ప్రయత్నించాలి). 69.

శ్లో.అన్యస్మిన్ ప్రేష్యమాణే తు పురస్తాద్యః సముత్పతేత్
అహం కిం కరవాణీతి స రాజవసతిం వ్రజేత్ 70.

తా.ప్రభువు ఎవరినైనా పనిమీద పంపుతున్నప్పుడు "ఏమి చెయ్యవలెను" అని అంటూ వానికంటె ముందు ఎవడు ఎగిరి లేస్తాడో ఆతడే రాజగృహానికి వెళ్లాలి. 70.

శ్లో.అసారే ఖలు సంసారే సారం శ్వశురమన్దిరమ్
క్షీరాబ్ధౌ చ హరిః శేతే శివః శేతే హిమాలయే. 71.

తా.సారవిహీనమైన ఈ సంసారంలో సారమైనది మామగారి ఇల్లే. అందుచేతనే విష్ణువు క్షీరసముద్రంలో (లక్ష్మి పుట్టిల్లు) శయనిస్తున్నాడు, శివుడు హిమాలయంమీద (హిమాలయంలో భాగమైన కైలాసంమీద) శయనిస్తునాడు. 71.

శ్లో.అప్రియముక్తాః పురుషాః ప్రయతన్తే ద్విగుణమప్రియం వక్తుమ్
తస్మాదవాచ్యమప్రియమన్యప్రియవాక్యకామేన. 72.

తా.ఎవరి విషయంలో నైనా అప్రియవాక్యం పలికితే వాళ్లు రెట్టింపు

ఉండే పరుషవాక్యం పలుకుతారు. అందుచేత ఇతరులు
లో ప్రియవాక్యాలు పలకాలని కోరుకొనేవాడు తానెప్పుడూ
కకూడదు. 72.

రమణీయం యః కథయతి నిశ్చితం స వై వాగ్మీ.

మల్పసారం యః కథయతి విప్రలాపీ సః 73.

గా ఉండే తక్కువ మాటలు మాట్లాడే వాడే నిశ్చితంగా
ఉన్నవాడు. సారం లేని ఎక్కువ మాటలు మాటలాడేవాడు

—

రణిమథితం దుర్వాగిన్ధనవివర్ధితజ్వాలమ్

ః కోపాగ్నిం జ్ఞానామ్బుఘటైః ప్రశమయన్తి. 74.

ఱ అగ్ని, అవమాన మనే అరణినుండి పుడుతుంది. దుర్భాష
చేర్చడంతో దాని జ్వాలలు వ్యాపిస్తాయి. అయితే సత్పురుషులు
నీరు నింపిన కుండలతో ఈ కోపాగ్నిని చల్లార్చి వేస్తారు.

గుణాః స్ఫీతా భవన్తి గుణసముదితేషు పురుషేషు

ఖరేష్వి నిశాసు చన్ద్రాంశవః పతితాః. 75.

ఁలలో కైలాసశిఖరాలమీద ప్రసరించిన చంద్రకిరణాలు అత్య
ాశిస్తాయి. అదే విధంగా అధికగుణవంతులైన సత్పురుషులు
మైన గుణాలను కూడా అత్యధికంగా చూస్తారు. 75.

ధురతరేభ్యః పరాఙ్ముఖాక్రోశనాత్కుశీలేభ్యః

లుషేభ్యో భేతవ్యం మిత్రశత్రుభ్యః. 76.

రు ఎదుట తియ్యగా మాటలాడుతూ వెనకకి తిరగగానే
ోపల అంతా కాలుష్యమే. వాళ్ల శీలం కూడా చాలా చెడ్డగా
ిత్రులుగా కనబడే అలాంటి శత్రువులనుండి భయపడాలి. 76.

స్తే సద్భిర్వ్యపగతమానాపమానదోషాశ్చ.

హముపగతానాం శ్రమముపచారైర్వ్యపనయన్తి. 77.

మానావమానచింత గాని ఇతరదోషాలు కాని లేనివారై
వచ్చినవాళ్ల శ్రమను ఉపచారాలచేత తొలగిస్తారో వాళ్లవద్దకే
ఁలి. 77.

శ్లో. అభిగమ్యాస్తే సద్భిర్వ్యపగతమానావమానదోషా య్యైః
విప్రోషితైర్మృతైర్వా భవన్తి గతభూషణా దేశాః. 78.

తా.ఎవరు దేశాంతరం వెళ్లిపోయినా, లేదా మరణించినా, వారు అంత వరకు ఉన్న దేశం అలంకారాన్ని కోల్పోయినది అవుతుందో, మానావమాన చింత గాని ఇతరదోషాలు గాని లేని అట్టివారిదగ్గరికే సత్పురుషులు చేరాలి.

శ్లో. అతికోపితా అపి సుజనా యోగేన మృదూభవన్తి న తు నీచాః
హేమ్నః కఠినస్యాపి ద్రవణోపాయోస్తి న తు తృణానామ్. 79.

తా.సుజనులకు ఎప్పుడైనా చాలా కోపం రావచ్చును, ఐతే ప్రయత్నం చేసి వారి కోపం చల్లార్చడానికి అవకాశం ఉన్నది. కాని దుర్జనుల కోపం మాత్రం చల్లార్చజాలం. బంగారం గట్టిగా ఉన్నా ఉపాయంచేత దాన్ని కరిగించవచ్చు గాని గడ్డి కరిగించజాలం కదా? 79.

శ్లో. అణ్వపి గుణాయ గుణినాం మహదపి దోషాయ దోషిణాం సుకృతమ్
తృణమపి దుగ్ధాయ గవాం దుగ్ధమపి విషాయ సర్పాణామ్. 80.

తా.గుణవంతులకు చేసిన ఉపకారం అత్యల్పమే అయినా అది గుణానికి హేతువు అవుతుంది. దురాత్ములకు చేసిన ఉపకారం ఎంత గొప్పదైనా అది దోషానికే హేతువు అవుతుంది. ఆవుకు ఇచ్చినది తృణమే అయినా అది పాలుగా మారుతుంది. సర్పాలకి పోసిన పాలు కూడా విషంగా మారుతాయి. 80.

శ్లో. అతిసత్కృతా అపి శఠాః సహజభువముజ్ఝన్తి జాతు న ప్రకృతిమ్
శిరసా మహేశ్వరేణాపి నను ధృతో వక్ర ఏవ శశీ. 81.

తా.ఎంత సత్కరించినా శఠులు తమ సహజ స్వభావాన్ని ఎన్నటికీ విడిచిపెట్టరు. మహేశ్వరుడంతటివాడు తలపైన ధరించినా చంద్రుడు వక్రంగానే ఉంటాడు కదా! 81.

శ్లో. అఫలం శ్రాద్ధమపాత్రే ధనమఫలం యన్న దత్తమర్థిభ్యః
యౌవనమఫలం యమినః శ్రుతమఫలం దుర్వినీతస్య. 82.

తా. అయోగ్యులైన భోక్తలు మొదలైనవాళ్లను పెట్టుకొని చేసిన శ్రాద్ధమూ, యాచకులకు ఇవ్వని ధనమూ, సన్యాసి యౌవనమూ, వినయం లేనివాని చదువూ ఇవన్నీ వ్యర్థం. 82.

శ్లో. అశఠహృదయః కృతజ్ఞః సానుక్రోశః స్థితః సతాం మార్గే
అపరాపవాదకర్మా శుచికర్మరతః స ఖల్వార్యః. 83.

తా. ఆర్యుడు, అనగా పూజ్యుడు, అని చెప్పదగినవాని హృదయంలో వంచనాబుద్ధి ఉండదు. అతడు ఇతరుల ఉపకారాన్ని మరవడు. అతనిది జాలిగుండె. సత్పురుషులు నడచిన మార్గంలోనే నడుస్తాడు. పరులను దూషించడం అనేది ఆతనికి తెలియనే తెలియదు. ఏ పని చేసినా వేలు ఎత్తి చూపడానికి వీలు లేని పని చేస్తాడు. 83.

శ్లో. అలముదకేన తృణైర్వా మనస్వినా ప్రాణధారణా కార్యా
నాసంస్కృతశ్చ పురుషః ప్రాకృతసత్త్వః ప్రణయితవ్యః. 84.

తా. ఆత్మాభిమానం ఉన్నవాడు నీళ్లు త్రాగి గాని, ఆకులు అలములు తిని కాని బ్రతకవచ్చు, అంతేకాని సంస్కారరహితుడూ, నీచబుద్ధి అయినవాణ్ణి సంతోషపెట్టడం కోసం ప్రయత్నించగూడదు. 84.

శ్లో. అప్రియవచనాగ్నైర్దగ్ధోపి న విప్రియం వదత్యార్యః
కిం దహ్యమానమగరు స్వభావసురభిం పరిత్యజతి. 85.

తా. అప్రియములైన మాట లనే కొరవులతో కాల్చినా కూడ సజ్జనుడు ఎన్నడూ అప్రియవాక్యం పలకడు. అగరును కాల్చివేస్తూన్నా అది దాని సహజమైన సుగంధాన్ని విడిచిపెట్టదు కదా? 85.

శ్లో. అపకారిణి కోపశ్చేత్ కోపే కోపః కథం న జాయేత
ధర్మార్థకామమోక్షప్రాణయశోహారిణి క్రూరే. 86.

తా. మనిషికి ఎవరిమీదనైనా కోపం వస్తుం దంటే అతనివల్ల తనకు అపకారం జరుగుతూన్నది కాబట్టే కదా? అలాంటప్పుడు ముందుగా కోపంమీదనే కోపం రావాలి. ఎందుచేత నంటే అది చాల క్రూరమైనది. ధర్మార్థకామమోక్షాలను నశింపచేస్తుంది. ప్రాణాలు కూడా

తీస్తుంది. కీర్తిని హరిస్తుంది. 86.

శ్లో. అతిపరిచయాదవజ్ఞా భవతి విశిష్టేపి వస్తుని ప్రాయః
లోకః ప్రయాగవాసీ కూపస్నానం సమాచరతి. 87.

తా. వస్తువు ఎంతశ్రేష్ఠ మైనదైనా అతిపరిచయం ఉండడంతో సాధారణంగా దాని విషయంలో అనాదరం ఏర్పడుతుంది. ప్రయాగలో నివసించేవాళ్లు కూపస్నానం చేస్తూ ఉంటారు. పవిత్రమైన త్రివేణీసంగమంలో స్నానం చేయడంలో వాళ్లకి ఆసక్తి ఉండదు. 87.

శ్లో. అవిధేయో భృత్యజనః శఠాని మిత్రాణి నిర్దయః స్వామీ
వినయరహితా చ భార్యా మస్తకశూలాని చత్వారి. 88.

తా. చెప్పిన మాట వినని పోష్యవర్గం, వెనక్కాల గోతులు తవ్వే మిత్రులు, దయ లేని స్వామి (పై అధికారి), వినయం లేని భార్య ఈ నాలుగూ తలనొప్పులు. 88.

శ్లో. అప్రతిబుద్ధే శ్రోతరి వక్తృత్వమనర్థకం పుంసామ్
నేత్రవిహీనే స్వామిని లావణ్యమనర్థకం స్త్రీణామ్. 89.

తా. వినే వాళ్లు అర్థం చేసికొనలేనప్పుడు మనిషి తన వక్తృత్వశక్తి నంతా చూపించి మాటలాడడం వ్యర్థం. భర్తకు కళ్లు లేనప్పుడు స్త్రీకి సౌందర్యం ఉండి ఏమి ప్రయోజనం? 89.

శ్లో. అనుకురుతః ఖలసుజనావగ్రిమపాశ్చాత్యభాగయోః సూచ్యాః
విదధాతి రన్ధ్రమేకో గుణవానన్యస్తు పిదధాతి. 90.

తా. దుర్జనుడు సూది కొనవంటివాడు. సుజనుడు సూది మొదలు వంటివాడు. సూది కొన రంధ్రం చేసినట్లు దుర్జనుడు రంధ్రాలు చేస్తూ (చూపుతూ) ఉంటే, దారాన్ని తీసికొనిపోతూన్న సూది మొదటి భాగం ఆ రంధ్రాన్ని పూడ్చి వేసి నట్లు గుణవంతుడైన సజ్జనుడు ఆ రంధ్రాలను కప్పివేస్తూ ఉంటాడు. ("గుణవాన్" అనే పదానికి గుణములు కలవాడు-"దారం ఉన్నది". అని రెండు అర్థాలు) 90.

శ్లో. అజాతమృతమూర్ఖేభ్యో మృతాజాతౌ సుతౌ వరమ్
యతస్తౌ స్వల్పదుఃఖాయ యావజ్జీవం జడో దహేత్. 91.

తా. పుట్టనివాడు, పుట్టి మరణించినవాడు, మూర్ఖుడు ఈ మూడు విధాల పుత్రులలో మరణించినవాడు, పుట్టనివాడూ మేలు. ఎందుచేత నంటే వాళ్లిద్దరివల్లా కలిగే దుఃఖం తాత్కాలికం అవడం చేత స్వల్పమే. మూర్ఖుడు బ్రతికి ఉన్నంతకాలమూ కాల్చుకొని తింటాడు.

శ్లో. అనన్తపారం కిల వేదితవ్యం స్వల్పం తథాయుర్బహవశ్చ విఘ్నాః
సారం తతో గ్రాహ్యమపాస్య ఫల్గు హంసైర్యథా క్షీరమివామ్బుమధ్యాత్

తా. తెలిసుకోవలసినది అనంతం, అపారమూను. ఆయుర్దాయమా చాలా తక్కువ. అడుగడుగునా ఏవో విఘ్నాలు ఉంటూనే ఉంటాయి. అందుచేత హంసలు నీటినుంచి వేరు చేసి పాలు తీసికొన్నట్లు అసారమైనదానినంతా విడిచి సారం గ్రహించాలి. 92.

శ్లో. అర్థేభ్యోపి హి వృద్ధేభ్యః సంవృత్తేభ్యస్తతస్తతః
ప్రవర్తన్తే క్రియాః సర్వాః పర్వతేభ్య ఇవాపగాః. 93.

తా. పలు మార్గాల నుంచి వచ్చి ధనం పెరుగుతూంటే పర్వతాలనుండి వాగులు చేరి నదులు ఏర్పడినట్లు అన్ని పనులు సిద్ధిస్తాయి. 93.

శ్లో. అశనాదిన్ద్రియాణీవ స్యుః కర్మాణ్యఖిలాన్యపి
ఏతస్మాత్కారణాద్విత్తం సర్వసాధనముచ్యతే. 94.

తా. భోజనం చేస్తే ఇంద్రియాలు పని చేసినట్లుగా ధనం ఉంటేనే అన్ని పనులూ అవుతాయి. అందుచేత ధనం అన్నింటికీ ఉపయోగించే సాధనం అని చెప్తుతారు. 94.

శ్లో. అర్థార్థీ జీవలోకోయం శ్మశానమపి సేవతే
త్యక్త్వా జనయితారం స్వం నిఃస్వం గచ్ఛతి దూరతః. 95.

తా. మానవుడు ధనం కోసం శ్మశానంలో కూడా (ఈ మంత్రసాధన ఆ మంత్రసాధనా అంటూ) నివసిస్తాడు. ధనం లేని కన్న తండ్రిని కూడా వదలి వెళ్లిపోతాడు. 95.

శ్లో. అరక్షితం తిష్ఠతి దైవరక్షితం సురక్షితం దైవహతం వినశ్యతి.
జీవత్యనాథోऽపి వనే విసర్జితః కృతప్రయత్నోऽపి గృహే న జీవతి. 96.

తా. ఏ రక్షణా లేకపోయినా దైవరక్షణ ఉంటే అది జాగర్తగా ఉంటుంది. ఎతో బాగా రక్షించుకొన్నది కూడా దైవం కొట్టేస్తే నశిస్తుంది. వనంలో విడిచిపెట్టిన అనాథుడు కూడా జీవిస్తాడు. ఇంట్లో ఉన్నవాడు కూడా ఎంత ప్రయత్నం చేసినా బ్రతకడు. 96.

శ్లో. అవ్యాపారేషు వ్యాపారం యో నరః కర్తు మిచ్ఛతి
స ఏవ నిధనం యాతి కీలోత్పాటీవ వానరః 97.

తా. [రంపంపనివాళ్లు ఒక కర్ర సగం చీర్చి గాడిలో ఒక కొయ్యముక్క కొట్టి ఎక్కడికో వెళ్లారు. ఒక కోతి ఆ కొయ్యముక్క లాగగానే దాని కాలు గాడిలో పడి నలిగి చచ్చిపోయింది] కాని పనికి వెళ్లే వాళ్లు అల్లాగే నశిస్తారు. 97.

శ్లో. అపృష్టోऽత్రాప్రధానో యో బ్రూతే రాజ్ఞః పురః కుధీః
న కేవలమసంమానం లభతే చ తిరస్క్రియామ్. 98.

తా. అంతగా ప్రాధాన్యం లేని తెలివితక్కువవాడు అడగకుండా రాజు (అధికారి) ముందు ఏమైనా మాటలాడితే గౌరవం పొందకపోవడమే కాకుండా అవమానం కూడా పొందుతాడు. 98.

శ్లో. అప్రధానః ప్రధానః స్యాత్సేవతే యది పార్థివమ్
ప్రధానోప్యప్రధానః స్యాద్యది సేవావివర్జితః. 99.

తా. రాజును సేవిస్తే (ఏదైనా అధికారంలో ఉంటే) సామాన్యవ్యక్తి కూడా ప్రధానుడు అవుతాడు. ఆ సేవ పోతే ప్రధానుడు అప్రధాను డైపోతాడు.

శ్లో. అప్రాప్తకాలం వచనం బృహస్పతిరపి బ్రువన్
లభతే బుద్ధ్యవజ్ఞానమపమానం చ పుష్కలమ్. 100.

తా. సమయోచితంగా లేని మాటలు మాట్లాడేవాడు బృహస్పతి అయినా ఆతని బుద్ధిని అదరించరు, ఆతడు అధికమైన అవమానం పొందు తాడు 100.

శ్లో. అసమైః సమీయమానః సమైశ్చ పరిహీయమాణసత్కారః
ధురి యో న యుజ్యమానస్త్రిభిరర్థపతిం త్యజతి భృత్యః. 101.

తా. ఒక భృత్యుణ్ణి ఆతని కంటె తక్కువ వాళ్లతో సమంగా చూచినా,

సమమైనవాళ్లకంటె తక్కువగా చూచినా, ఆతనికి తగిన పని అప్ప
గించకపోయినా అతడు ప్రభువును విడిచి వెళ్లిపోతాడు. 101.

శ్లో. అరైః సంధార్యతే నాభిర్నాభౌ చారాః ప్రతిష్ఠితాః
స్వామిసేవకయోరేవం వృత్తిచక్రం ప్రవర్తతే. 102.

తా. ఆకులు (చక్రంలో అడ్డంగా ఉండే పొడవైన కఱ్ఱలు) నాభిని (చక్ర
మధ్యంలో ఉన్న గుండ్రని కుంచమువలె ఉండే కఱ్ఱ) నిలుపును, నాభి
ఆకులను నిలుపును. ప్రభువుకూ సేవకునికీ ఉన్న సంబంధం ఇలాం
టిదే. ప్రభువుకు ఆధారం సేవకులు సేవకులకు ఆధారం ప్రభువు.
వాళ్ల జీవనం అనే చక్రం ఇలాగే తిరుగుతుంది. 102.

శ్లో. అమ్భసా భిద్యతే సేతుస్తథా మన్త్రోఽప్యరక్షితః
పైశున్యాద్భిద్యతే స్నేహో వాచా భిద్యేత కాతరః. 103.

తా. ఆనకట్ట నీటికి కొట్టుకొనిపోతుంది. రక్షించకపోతే ఆలోచన బైటపడి
పోతుంది. చాడీలవల్ల స్నేహం చెడిపోతుంది. పిరికివాడు మాటలకే
బెదిరిపోతాడు. 103.

శ్లో. అశ్వః శస్త్రం శాస్త్రం వీణా వాణీ నరశ్చ నారీ చ
పురుషవిశేషం ప్రాప్తా భవన్త్యయోగ్యాశ్చ యోగ్యాశ్చ. 104.

తా. గుఱ్ఱమూ, ఆయుధమూ, శాస్త్రమూ, వీణా, వాక్కు, నరుడు, స్త్రీ
ఇవన్నీ చేరిన పురుషుణ్ణి పట్టి యోగ్యములు అయోగ్యములూ అవుతూ
ఉంటాయి. 104

శ్లో. అన్తఃసారైరకుటిలైరచ్ఛిద్రైః సుపరీక్షితైః
మన్త్రిభిర్ధార్యతే రాజ్యం సుస్తమ్భైరివ మన్దిరమ్. 105

తా. ఒక ఇల్లు నిలబడాలంటే దాని స్తంభాలు లోపల సారం కలవై వంకర
లేకుండా ఛిద్రాలు (కన్నాలు) లేకుండా ఉండాలి. వాటిని బాగా
పరీక్షించి స్తంభాలుగా చెయ్యాలి. అల్లాగే రాజ్యం నిలబడాలంటే
మంత్రులు బాగా పరీక్షించి ఎన్నుకో బడ్డవాళ్లు కావాలి. వాళ్లు సారం
కలవాళ్లై ఉండాలి. వక్రబుద్ధి లోపల ఎన్నో లొసుగులు ఉన్నవాళ్లు
కాకూడదు.

శ్లో. అకులీనోఽపి మూర్ఖోఽపి భూపాలం యోఽత్ర సేవతే
అపి సంమానహీనోఽపి స సర్వత్రాభిపూజ్యతే. 106.

తా. రాజసేవ (ఏదైనా అధికారం) ఉంటే చాలు, అకులీనుడైనా, మూర్ఖుడైనా, సంమానానికి తగనివాడైనా అంతటా సంమానం పొందుతూ ఉంటాడు. 106.

శ్లో. అపి కాపురుషో భీరుః స్యాచ్చేన్నృపతిసేవకః
తథాపి న పరాభూతిం జనాదాప్నోతి మానవః. 107.

తా. మానవుడు ఎంత నీచుడైనా పిరికిపందయైనా రాజసేవకు డైనాడా - అతనిని ఎవరూ అవమానించలేరు. 107.

శ్లో. అర్థానామర్జనే దుఃఖమర్జితానాం చ రక్షణే
నాశే దుఃఖం వ్యయే దుఃఖం ధిగర్థం దుఃఖభాజనమ్. 108.

తా. ధనం సంపాదించడంలో దుఃఖం; సంపాదించిన దానిని రక్షించడంలో దుఃఖం, అది పోతే దుఃఖం, ఖర్చైపోతే దుఃఖం, ఛీ ధనంతో అంతా దుఃఖమే. 108.

శ్లో. అసతాం సఙ్గదోషేణ సాధవో యాన్తి విక్రియామ్
దుర్యోధన ప్రసఙ్గేన భీష్మో గోహరణే గతః. 109.

తా. చెడ్డవాళ్లతో సంబంధం పెట్టుకోవడం వల్ల మంచివాళ్లు కూడా చెడ్డపనులు చేయవలసి వస్తుంది. దుర్యోధనునితో సంబంధం ఉండడంచేత భీష్ముడు కూడా విరాటుని గోవులను అపహరించడానికి వెళ్లవలసి వచ్చింది. 109.

శ్లో. అహం హి సంమతో రాజ్ఞో య ఏవం మన్యతే కుధీః
బలీవర్దః స విజ్ఞేయో విషాణపరివర్జితః. 110.

తా. నేనంటే రాజుగారికి (పై అధికారికి) చాలా ఇష్టం అని అనుకొనే మందబుద్ధి కొమ్ములు లేని ఎద్దు. 110.

శ్లో. అహో ఖలభుజఙ్గస్య విపరీతో వధక్రమః
కర్ణే లగతి చైకస్య ప్రాణైరన్యో వియుజ్యతే. 111.

తా. దుర్మార్గుడనే సర్పం చంపే పద్ధతి లోకవిరుద్ధంగా ఉంటుంది. ఈ

సర్వం ఒకరి చెవి కొరికితే మరొకడు చస్తాడు. 111

శ్లో. అశోచ్యానీహ భూతాని యో మూఢస్తాని శోచతి
స దుఃఖే లభతే దుఃఖం ద్వావనర్థౌ నిషేవతే. 112.

తా. ఈ లోకంలో ఎవరిని గూర్చి దుఃఖించనవసరం లేదు. అలా దుఃఖించే మూఢుడు ఒక దుఃఖం చాలక మరొక దుఃఖం పొందు తాడు. రెండు అనర్థాలు. 112.

శ్లో. అవిరుద్ధం సుఖస్థం యో దుఃఖమార్గే నియోజయేత్
జన్మజన్మాన్తరే దుఃఖీ స నరః స్యాదసంశయః. 113.

తా. తనతో ఏ విరోధమూ లేకుండా సుఖంగా ఉన్నవాడికి దుఃఖం కలి గించినవాడు జన్మజన్మాంతరాల్లో దుఃఖవంతు డవుతాడు; సందేహం లేదు.

శ్లో. అర్థేన చ విహీనస్య పురుషస్యాల్పమేధసః
ఉచ్ఛిద్యన్తే క్రియాః సర్వాః గ్రీష్మే కుసరితో యథా. 114.

తా. ధనం లేని అల్ప బుద్ధి తలపెట్టిన పను లన్నీ గ్రీష్మఋతువులో చిన్న నదులు ఎండిపోయినట్లు నశిస్తాయి. 114.

శ్లో. అభ్రచ్ఛాయా ఖలప్రీతిః సిద్ధమన్నం చ యోషితః
కించిత్కాలోపభోగ్యాని యౌవనాని ధనాని చ. 115.

తా. మేఘం నీడ, దుష్టుల స్నేహం, సిద్ధమైన అన్నం, స్త్రీలు, యౌవనం, ధనం, వీటి భోగం చాలా స్వల్ప కాలమే. 115.

శ్లో. అర్థార్థీ యాని కష్టాని మూఢోఽయం సహతే జనః
శతాంశేనాపి మోక్షార్థీ తాని చేన్మోక్షమాప్నుయాత్. 116.

తా. మూఢుడైన మానవుడు ధనం కోసం ఎన్ని కష్టాలు సహిస్తాడో వాటిలో వందో వంతైనా మోక్షం కోసం సహిస్తే మోక్షం పొందు తాడు.

శ్లో. అనిన్ద్యమపి నిన్దన్తి స్తువన్త్యస్తుత్యముచ్చకైః
స్వాపతేయకృతే మర్త్యాః కిం కిం నామ న కుర్వతే. 117.

తా. మానవులు ధనం కోసం చెయ్యని పని లేదు; నిందించకూడని వాణ్ణి

నిందిస్తారు; స్తుతింపతగని వాణ్ణి గట్టిగా స్తుతిస్తారు. 117.

శ్లో. అప్రియాణ్యపి పథ్యాని యే వదన్తి నృణామిహ
త ఏవ సుహృదః ప్రోక్తా అన్యే స్యుర్నామధారకాః. 118.

తా. ప్రియం కాకపోయినా హితం అయినదాన్ని చెప్పేవాడే నిజమైన స్నేహితుడు. మిగిలిన వాళ్ళు పేరుకు మాత్రమే స్నేహితులు. 118.

శ్లో. అసహాయః సమర్థోఽపి తేజస్వీ కిం కరిష్యతి
నిర్వాతే జ్వలితో వహ్నిః స్వయమేవ ప్రశామ్యతి. 119.

తా. ఎంత సమర్థుడైన తేజఃశాలియైనా సహాయం లేకపోతే ఏం చేయగలడు? గాలి లేని చోట మండినా అగ్ని దానంతట అదే శాంతిస్తుంది.

శ్లో. అపూజ్యా యత్ర పూజ్యన్తే పూజ్యానాం తు విమాననా
త్రీణి తత్ర ప్రవర్తన్తే దుర్భిక్షం మరణం భయమ్. 120.

తా. ఏ దేశంలో అర్హతలేని వాళ్ళను గౌరవిస్తారో, గౌరవించ తగినవాళ్ళను అవమానిస్తారో ఆ దేశంలో దుర్భిక్షం, అకాలమరణం, ఉపద్రవం ఈ మూడూ వస్తాయి. 120.

శ్లో. అమిత్రం కురుతే మిత్రం మిత్రం ద్వేష్టి హినస్తి చ
శుభం వేత్త్యశుభం పాపం భద్రం దైవహతో జనః. 121.

తా. దైవం ప్రతికూలంగా ఉన్నవాడు శత్రువుతో మైత్రి చేస్తాడు; మిత్రుణ్ణే ద్వేషించి హింసిస్తాడు; శుభాన్ని అశుభం అనుకుంటాడు; పాపాన్ని క్షేమకరం అనుకుంటాడు. 121.

శ్లో. అవమానం పురస్కృత్య మానం కృత్వా చ పృష్ఠతః
స్వార్థమభ్యుద్ధరేత్ప్రాజ్ఞః స్వార్థభ్రంశో హి మూర్ఖతా. 122.

తా. తన కార్యం సాధించుకోవా లనుకున్న బుద్ధిమంతుడు ఏవైనా అవమానాలు జరుగుతే వాటికి స్వాగతం పలకాలి; గౌరవం కోసం ఎదురు చూడకూడదు. ఎందు చేతనంటే తన కార్యం చెడగొట్టుకోవడం మూర్ఖత్వం.

శ్లో. అపూజితోఽతిథిర్యస్య గృహాద్యాతి వినిఃశ్వసన్
గచ్ఛన్తి విముఖాస్తస్య పితృభిః సహ దేవతాః. 123.

తా. అతిథి అతిథిమర్యాదలు పొందకుండా ఎవరి ఇంటినుండి నిట్టూరుస్తూ వెళ్ళిపోతాడో వాని ఇంటికి దేవతలు పితృదేవతలూ కూడా రారు.

శ్లో. అకృత్యం నైవ కర్తవ్యం ప్రాణత్యాగేऽపి సంస్థితే
న చ కృత్యం పరిత్యాజ్యమేష ధర్మః సనాతనః. 124.

తా. ప్రాణాలు పోయే పరిస్థితి ఏర్పడినా, చేయకూడని పని చెయ్యకూడదు; చేయవలసిన పని మానకూడదు. ఇదే సనాతనమైన(అతి ప్రాచీనము నిత్యము అయిన) ధర్మం. 124.

శ్లో. అభిమతసిద్ధిరశేషా భవతి హి పురుషస్య పురుషకారేణ
దైవమితి యదపి కథయసి పురుషగుణః సోऽప్యదృష్టాఖ్యః. 125.

తా. పురుషుడు పురుషప్రయత్నం చేత అన్ని కోరికలనూ సాధించ వచ్చును. నీవు "దైవం దైవం" అనేది కూడా పూర్వజన్మలో చేసిన పురుషకారమే. మనకు కనబడకపోవడంచేత దాన్ని అదృష్టం అంటున్నాం.

శ్లో. అనేకసంశయోచ్ఛేది పరోక్షార్థస్య దర్శకమ్
సర్వస్య లోచనం శాస్త్రం యస్య నాస్త్యన్ధ ఏవ సః. 126.

తా. శాస్త్రం అనేది అందరికీ నేత్రమే. అనేకసంశయాలను తొల గిస్తుంది. ఇంద్రియాలకు అందని విషయాలు చూపిస్తుంది. అలాంటి శాస్త్రనేత్రం లేనివాడు అంధుడే. 126.

శ్లో. అర్థాగమో నిత్యమరోగితా చ ప్రియా చ భార్యా ప్రియవాదినీ చ
వశ్యశ్చ పుత్రోऽర్థకరీ చ విద్యా షడ్ జీవలోకస్య సుఖాని రాజన్. 127.

తా. రాజా! నిత్యమూ చేతికి డబ్బు అందుతూ ఉండడము, ఆరో గ్యము, ప్రియంగా మాటలాడే ప్రియురాలైన భార్యా, చెప్పిన మాట వినే కొడుకూ, ధనసంపాదనకు ఉపయోగించే విద్యా, ఈ ఆరూ మానవులకు సుఖాలు. 127

శ్లో. అవశ్యంభావినో భావా భవన్తి మహతామపి
నగ్నత్వం నీలకణ్ఠస్య మహాహిశయనం హరేః. 128.

తా. ఎంత గొప్పవాళ్ళకైనా జరగవలసినవి జరిగితీరుతాయి. నీలకంఠుడు దిగంబరు డయ్యాడు, విష్ణువు సర్పంమీద శయనించ వలసి వచ్చింది.

శ్లో. అస్మింస్తు నిర్గుణం గోత్రే నాపత్యముపజాయతే
ఆకరే పద్మరాగాణాం జన్మ కాచమణేః కుతః. 129.

తా.. ఈ! గోత్రంలో గుణాలులేని సంతానం పుట్టదు, పద్మరాగాల గనిలో గాజుముక్క ఎలా పుడుతుంది? 129

శ్లో. అనిష్టాదిష్టలాభేఽపి న గతిర్జాయతే శుభా
యత్రాస్తే విషసంసర్గోఽమృతం తదపి మృత్యవే. 130.

తా. అనిష్టమైన దానివల్ల కొంచెం ఇష్టం కలిగినా చివరికి మంచి జరగదు. విషం కలిస్తే అమృతం కూడా మృత్యువుకు హేతువు అవుతుంది.

శ్లో. అవశేన్ద్రియచిత్తానాం హస్తిస్నానమివ క్రియా
దుర్భగాభరణప్రాయో జ్ఞానం భారః క్రియాం వినా. 131.

తా. ఇంద్రియాలు, మనస్సూ వశంలో లేనివాళ్లు చేసే మంచి పనికూడా ఏనుగస్నానం వంటిది; భర్తృవిహీనురాలికి అలంకారం వంటిది. ఆచరణ లేని జ్ఞానం కేవలం బరువుచేటు. (ఏనుగు గంటలకొలది నదిలో మునిగి స్నానం చేసి బైటకు వచ్చి తొండంతో మార్గంలో ఉన్న పరాగం తీసికొని ఒళ్లంతా చల్లుకొంటుందట). 131.

శ్లో. అసంభవం హేమమృగస్య జన్మ తథాపి రామో లులుభే మృగాయ
ప్రాయః సమాపన్నవిపత్తికాలే ధియోఽపి పుంసాం మలినీభవన్తి. 132.

తా. బంగారు లేడి పుట్టడం అసంభవం. అయినా రాముడు బంగారు లేడి కోసం ఆశపడ్డాడు. సాధారణంగా ఆపదలు రావలసి ఉన్నప్పుడు పురుషుల బుద్ధులు చెడిపోతాయి. 132.

శ్లో. అల్పానామపి వస్తూనాం సంహతిః కార్యసాధికా
తృణైర్గుణత్వమాపన్నైర్బధ్యన్తే మత్తదన్తినః. 133.

తా. ఎంత అల్పమైన వస్తువులైనా అన్నీ కలిస్తే కార్యాన్ని సాధిస్తాయి. తాడుగా పేనిన గడ్డి పరకలతో మదగజాలను కూడా బంధించవచ్చు.

శ్లో. అరావప్యుచితం కార్యమాతిథ్యం గృహమాగతే
ఛేత్తుః పార్శ్వగతాం ఛాయాం నోపసంహరతే ద్రుమః. 134.

తా. శత్రువులైనా ఇంటికి వచ్చినపుడు అతనికి తగు విధంగా ఆతిథ్యం

ఇవ్వాలి. తనను నరకడానికి వచ్చినవానినుంచి కూడా చెట్టు తన నీడను ఉపసంహరించదు. 134.

శ్లో. అతిథిర్యస్య భగ్నాశో గృహాత్ప్రతినివర్తతే
స తస్మై దుష్కృతం దత్వా పుణ్యమాదాయ గచ్ఛతి. 135.

తా. అతిథి ఆశాభంగంతో ఎవని ఇంటినుంచి మరలి వెళ్లి పోతాడో వానికి తన పాపాన్ని ఇచ్చి వాని పుణ్యాన్ని తీసుకొనిపోతాడు. 135.

శ్లో. అపరాధో న మేస్తీతి నైతద్విశ్వాసకారణమ్
విద్యతే హి నృశంసేభ్యో భయం గుణవతామపి. 136.

తా. నే నేమీ తప్పు చేయలేదు కదా? నాకు ఇతడు ఎందుకు అపకారం చేస్తాడు అని దుర్మార్గుని విషయంలో అనుకోకూడదు. ఎంతటి మంచివారికైనా దుర్మార్గులనుండి అపకారం జరిగే భయం ఉంటుంది.

శ్లో. అర్థనాశం మనస్తాపం గృహే దుశ్చరితాని చ
వఞ్చనం చావమానం చ మతిమాన్న ప్రకాశయేత్. 137.

తా. బుద్ధిమంతుడు తనకు కలిగిన ధననాశాన్ని మనస్తాపాన్ని ఇంట్లో జరుగుచున్న చెడ్డ వ్యవహారాలను, తనకు జరిగిన మోసాన్ని, అవమానాన్ని బైట చెప్పకొనకూడదు. 137.

శ్లో. అసేవితేశ్వరద్వారమదృష్టవిరహవ్యథమ్
అనుక్తక్లీబవచనం ధన్యం కస్యాపి జీవనమ్. 138.

తా. ప్రభువుల ద్వారాల వద్ద పడగాపులు కాయకుండా, విరహబాధ అనుభవించకుండా, దీనంగా మాటలాడకుండా గడచిన జీవితం ధన్య మైనది ఇలాంటిది ఎవరికో కాని ఉండదు. 138

శ్లో. అర్థాః పాదరజోపమా గిరినదీవేగోపమం యౌవనమ్
ఆయుష్యం జలలోలబిన్దుచపలం ఫేనోపమం జీవితమ్.
ధర్మం యో న కరోతి నిన్దితమతిః స్వర్గార్గలోద్ఘాటనం
పశ్చాత్తాపయుతో జరాపరిగతః శోకాగ్నినా దహ్యతే. 139.

తా. ధనం పాదధూళి వంటిది. పర్వతంమీదనుండి క్రిందికి పడుచున్న జలధార వేగం వంటిది యౌవనం. ఆయుర్దాయం నీటిబిందువు వలె చపలమైనది. జీవితం నురుగు వంటిది. ఇట్టి స్థితిలో స్వర్గం వాకిళ్ల

గడియలు తెరచే ధర్మాన్ని ఆచరించని మందబుద్ధి ముసలితనం వచ్చిన తరువాత పశ్చాత్తాపంతో శోకాగ్నిచేత దహింపబడతాడు. 139.

శ్లో. అసంభోగేన సామాన్యం కృపణస్య ధనం పరైః
అస్యేదమితి సంబన్ధో హానే దుఃఖేన గమ్యతే. 140.

తా. అనుభవించకుండా దాచుకొన్న ధనం పిసినికొట్టువానికి ఎంతో ఇతరులకూ అంతే. ఇది వీని ధనము అనే సంబంధం అది పోయినప్పుడు కలిగే దుఃఖంవల్ల తెలుస్తుంది. 140.

శ్లో. అచిన్తితాని దుఃఖాని యథైవాయాన్తి దేహినామ్
సుఖాన్యపి తథా మన్యే దైవమత్రాతిరిచ్యతే. 141.

తా. మానవులకు అనుకోకుండా దుఃఖాలు వచ్చినట్లే సుఖాలు కూడా అనుకోకుండానే వస్తూ ఉంటాయి. ఈ విషయంలో పై చెయ్యి దైవానిదే. 141.

శ్లో. అవ్యవసాయిన మలసం దైవపరం సాహసాచ్చ పంహీనమ్
ప్రమదేవ హి వృద్ధపతిం నేచ్ఛత్యుపగూహితుం లక్ష్మీః. 142.

తా. యువతి వృద్ధుడైన పతిని కౌగిలించుకొనడానికి ఇష్టపడ నట్లు లక్ష్మి ప్రయత్నం చేయనివాడు, సోమరి, దైవంమీదనే ఆధారపడినవాడు, సాహసం చెయ్యనివాడు అయిన పురుషుణ్ణి చేరడానికి ఇష్టపడదు.

శ్లో. అలబ్ధం చైవ లిప్సేత లబ్ధం రక్షేదవేక్షయా
రక్షితం వర్ధయేత్సమ్యగ్వృద్ధం తీర్థేషు నిక్షిపేత్. 143.

తా. సంపాదించనిదానిని సంపాదించడం కోసం ప్రయత్నించాలి. లభించిన దానిని జాగ్రత్తగా రక్షించుకోవాలి. రక్షించుకొన్నదానిని వృద్ధి చేసుకోవాలి. వృద్ధి చేసుకొన్నదానిని సత్పాత్రులకు (ఎవరికి ఇవ్వడం యుక్తమో వారికి) ఇవ్వాలి. 143.

శ్లో. అఞ్జనస్య క్షయం దృష్ట్వా వల్మీకస్య చ సంచయమ్
అవన్ధ్యం దివసం కుర్యాద్దానాధ్యయనకర్మసు. 144.

తా. బరిణె నిండా పోసిన కాటుక వేలుతో ముట్టుకొని కొంచెం కొంచెం తీసినా కొన్నాళ్ళకు అయిపోతుంది. చీమలు పెట్టే పుట్ట కొంచెం కొంచెం పెరుగుతూ పెద్దది అవుతుంది. ఈ విషయాన్ని గుర్తించి

మానవుడు దానం చేయడం, చదువుకోవడం, స్వకర్తవ్యాలను చెయ్యడం, వీటిలో జాగర్త పడాలి. 144.

శ్లో. అబుధైరర్థలాభాయ పణ్యస్త్రీభిరివ స్వయమ్
ఆత్మా సంస్కృత్య సంస్కృత్య పరోపకరణీకృతః. 145.

తా. ఈ తెలివి తక్కువ వాళ్ళు ఎంతో శ్రమపడి విద్యాసముపార్జనాదుల ద్వారా తమని తాము సంస్కరించుకొని, అలంకరించుకొన్న వేశ్యా స్త్రీల వలె, ధనం కోసం ఇతరులకు అమ్ముడు పోతున్నారు.

శ్లో. అహితహితవిచారశూన్యబుద్ధేః శ్రుతిసమయైర్బహుభిస్తిరస్కృతస్య
ఉదరభరణమాత్రకేవలేచ్ఛోః పురుషపశోశ్చ పశోశ్చ కో విశేషః.

తా. ఏది హితము, ఏది అహితము అనే విచారణ లేక, వేదోక్తాచారానికి దూరుడై పొట్ట నింపుకోవడం పరమార్థం అనుకునే పశుతుల్యుడైన పురుషునికీ, పశువుకీ భేదం ఏముంది? 146.

శ్లో. అనాహూతో విశేద్యస్తు అపృష్టో బహు భాషతే
ఆత్మానం మన్యతే ప్రీతం భూపాలస్య స దుర్మతిః. 147.

తా. పిలవకుండా ప్రవేశించేవాడు,. అడగకపోయినా ఎక్కువ మాటలాడే వాడు, తాను రాజుకు ఇష్టు డనుకొనేవాడు తెలివి తక్కువవాడు.

శ్లో. అల్పేచ్ఛుర్ధృతిమాన్ ప్రాజ్ఞశ్ఛాయేవానుగతః సదా
ఆదిష్టో న వికల్పేత స రాజవసతౌ వసేత్. 148.

తా. ఎవడు అల్పమైన కోరికలు కలవాడో, ధైర్యవంతుడో, బుద్ధిమంతుడో, ఎల్లప్పుడు నీడ వలె అనుసరించి ఉంటాడో, ఏదైనా పని చెప్పినప్పుడు వెనుక ముందు ఆలోచించడో అట్టివాడే రాజగృహంలో (సేవకుడిగా) ఉండాలి. 148.

శ్లో. అతథ్యాన్యపి తథ్యాని దర్శయన్తి హి పేశలాః
సమం నిమ్నోన్నతానీవ చిత్రకర్మవిదో జనాః. 149.

తా. చిత్రనిర్మాణంలో నైపుణ్యం ఉన్నవాళ్ళు సమప్రదేశంలో ఎత్తుపల్లాలు ఉన్నట్లుగా చూపించినట్లు నేర్పరులు అసత్యాలను కూడా సత్యాలుగా చూపుతారు. 149.

శ్లో. అపృష్టోऽపి హితం బ్రూయాద్యస్య నేచ్ఛేత్పరాభవమ్
ఏష ఏవ సతాం ధర్మో విపరీతమతోऽన్యథా. 150.

తా. ఎవనికి పరాభవం కలగకూడదు అని అనుకుంటామో వానికి అడగక పోయినా హితం ఉపదేశించాలి. ఇది సత్పురుషులు పాటించే ధర్మం. అట్లు చేయకపోతే అధర్మం. 150.

శ్లో. అనుచితకార్యారమ్భః స్వజనవిరోధో బలీయసా స్పర్ధా
ప్రమదాజనవిశ్వాసో మృత్యోర్ద్వారాణి చత్వారి. 151.

తా. తగని పని ప్రారంభించడం, స్వజనంతో విరోధం, బలవంతునితో పోటీ, వేశ్యాస్త్రీలయందు విశ్వాసము ఈ నాలుగు మృత్యువుకు ద్వారాలు.

శ్లో. అవిద్వానపి భూపాలో విద్యావృద్ధోపసేవయా
పరాం శ్రియమవాప్నోతి జలాసన్నతరుర్యథా. 152.

తా. రాజు విద్వాంసుడు కాకపోయినా విద్యావంతుల సహవాసం చేత, నీటికి దగ్గర ఉన్న చెట్టు వలె గొప్ప ఐశ్వర్యం పొందుతాడు. 152.

శ్లో. అత ఏవ హి నేచ్ఛన్తి సాధవః సత్సమాగమమ్
యద్వియోగాసిలూనస్య మనసో నాస్తి భేషజమ్. 153.

తా. సత్పురుషులు సత్పురుషులతో సమాగమానికి ఇష్టపడరు; ఎందుచేత ననగా వాళ్ల వియోగం అనే కత్తిచేత ఖండించబడిన మనస్సుకు మందు లేదు. 153.

శ్లో. అకాణ్డపాతజాతానామార్ద్రాణాం మర్మభేదినామ్
గాఢశోకప్రహారాణామచిన్తైవ మహౌషధిః. 154.

తా. హటాత్తుగా వచ్చి పడిన ఉపద్రవాలవలన పుట్టినవి, పచ్చిగా (క్రొత్తగా) ఉన్నవి, మర్మాలను భేదించేవి అయిన గాఢమైన శోకము దెబ్బలకు గొప్ప ఔషధం వాటిని గూర్చి ఆలోచించకపోవడమే. 154.

శ్లో. అజ్ఞః సుఖమారాధ్యః సుఖతరమారాధ్యతే విశేషజ్ఞః
జ్ఞానలవదుర్విదగ్ధం బ్రహ్మాపి నరం న రఞ్జయతి (భ.హ.) 155.

తా. తెలియనివానికి సుఖంగా నచ్చచెప్పవచ్చును. బాగా తెలిసినవానికి ఇంకా తేలికగా నచ్చచెప్పవచ్చును. అరకొర జ్ఞానంతో మిడిసిపడే వాణ్ణి బ్రహ్మ

కూడా సంతోషపెట్టలేదు. 155.

శ్లో. అశ్వమేధసహస్రాణి సత్యం చ తులయా ధృతమ్
అశ్వమేధసహస్రాద్ధి సత్యమేవాతిరిచ్యతే. 156.

తా. వెయ్యి అశ్వమేధయాగాలూ, సత్యమూ వీటిని తక్కెడలో పెట్టి తూచగా వెయ్యి అశ్వమేధాలకంటె సత్యమే బరువుగా తూగింది.

శ్లో. అఖేటకం వృథాక్లేశం మూర్ఖం వ్యసన సంస్థితమ్
ఆలాపయతి యో మూఢః స గచ్ఛతి పరాభవమ్. 157.

తా. వేటాడేవాడినీ, వ్యర్థంగా ఆయాసపడుతున్నవానినీ, వ్యసనాలలో (చెడ్డ అలవాట్లలో) ఉన్నవానినీ పలకరించిన మూఢుడు పరాభవం చెందుతాడు. 157.

శ్లో. ఆయుః కర్మ చ విత్తం చ విద్యా నిధనమేవ చ
ప శ్చైతాని హి సృజ్యన్తే(విలిఖ్యన్తే)గర్భస్థస్యైవ దేహినః 158.

తా. జీవుడు గర్భంలో ఉండగానే వాని ఆయుస్సు, చేయబోయే పనులు, ధనము, విద్య, మరణము, ఈ ఐదూ బ్రహ్మచేత నిర్ణయించబడి ఉంటాయి. 158.

శ్లో. అహన్యహని భూతాని ప్రవిశన్తి యమాలయమ్
శేషాః స్థావరమిచ్ఛన్తి కిమాశ్చర్యమతః పరమ్. (మ.భా) 159.

తా. ప్రతిరోజూ ప్రాణులు యమలోకానికి వెడుతూనే ఉన్నాయి; మిగిలిన వాళ్లు ఇంకా స్థిరంగా ఉండాలని కోరుకుంటూ ఉంటారు; ఉంటామనుకొంటారు. ఇంతకంటే ఆశ్చర్యం ఏముంది? 159.

శ్లో. అస్మిన్ మహామోహమయే కటాహే సూర్యాగ్నినా రాత్రిదినేన్ధనేన
మాసర్తుదర్వీపరిఘట్టితేన భూతాని కాలః పచతీతి వార్తా. (మ.భా)

తా. కాలుడు మహామోహం అనే ఈ పెద్ద బాణలిలో ప్రాణులను అన్నింటినీ పడవేసి సూర్యుడు అనే అగ్ని, రాత్రి పగలు అనే కట్టెలు ఉపయోగించి, మాసాలు ఋతువులు అనే గరిటెతో దంచి ఎగ పుతూ వంటచేస్తున్నాడు. ఇదే వార్త. 160

శ్లో.అఙ్గణవేదీ వసుధా కుల్యా జలధిః స్థలీ చ పాతాలమ్
వల్మీకశ్చ సుమేరుః కృతప్రతిజ్ఞస్య ధీరస్య (హ.చ.) 161.

తా.స్థిరమైన చిత్తం గల ధీరునికి ఈ భూమి అంతా వాకిట్లోని అరుగు. సముద్రం ఒక బోదికాలవ. పాతాలం చిన్న భూభాగం. సుమేరుపర్వతం పుట్ట. 161.

శ్లో.అణువత్తణం కుణన్తో వేసేవి జణే అహిణ్ణముహరాఓ
అపస్వవసో లిహు సుఅణో పరవ్వసో ఆహి అ ఈఏ. (ప్రాకృత గాథ)
(అనువర్తనం కుర్వన్ ద్వేష్యేఽపి జనేఽభిన్నముఖరాగః
ఆత్మవశోఽపి ఖలు సుజనః పరవశః ఆభిజాత్యస్య) 162.

తా.సుజనుడు ద్వేషపాత్రుడైనవానివిషయంలో కూడా ముఖరాగం ఏమీ మారకుండా చాలా మర్యాదగానే ప్రవర్తిస్తాడు. అతడు స్వతంత్రుడే అయినా ఉత్తమకులమర్యాదకు వశుడై ఉంటాడు. 162.

శ్లో.అద్దంసణేణ పేమ్మం అవేఇ అఇదంసణేణవి అవేఇ
పిసుణజణ జమ్పిఏణ వి అవే ఇ ఏమే అవి అవేఇ. (ప్రాకృత గాథ)
(అదర్శనేన ప్రేమాపైత్యతిదర్శనేనాప్యపైతి
పిశునజనజల్పితేనాప్యపైత్యేవమేవాప్యపైతి) 163.

తా.చాలాకాలం చూడకుండా ఉంటే ప్రేమ తగ్గిపోతుంది. అతిగా చూస్తున్నా తగ్గిపోతుంది. చాడీలు చెప్పేవాళ్ల మాటలు వినడంవల్ల కూడా తగ్గిపోతుంది. ఒక్కొకప్పుడు అల్లా అల్లాగే తగ్గిపోతుంది. 163.

శ్లో.అన్యముఖే దుర్వాదో యః ప్రియవదనే స ఏవ పరిహాసః
ఇతరేన్ధనజన్మా యో ధూమః సోఽగురుభవో ధూపః. 164.

తా.ఇతరు లెవరైనా అంటే చెడ్డగా కనబడిన మాటే కావలసినవాళ్ల నోటి నుంచి వస్తే పరిహాసం అవుతుంది. ఏ కట్టెనుంచైనా వస్తే "ధూమం" అంటారు. అదే అగురువునుంచి వస్తే "ధూపం" అంటారు. 164.

శ్లో.అప్రకటీకృతశక్తిః శక్తోఽపి జనస్తిరస్క్రియాం లభతే
నివసన్నన్తర్దారుణి లఙ్ఘ్యో వహ్నిర్న తు జ్వలితః. 165.

తా.తన శక్తిని ప్రకటించేవరకు సమర్థుణ్ణి కూడా తిరస్కరిస్తారు. కట్టె

లోపల అగ్ని ఉన్నా దానిని దాటి వెళ్ళిపోతారు; అదే మందుతూంటే దాటరు. 165.

శ్లో. అప్రియవచనదరిద్రైః ప్రియవచనాఢ్యైః స్వదారపరితుష్టైః
పరపరివాదనివృత్తైః క్వచిత్ క్వచిత్ మణ్డితా వసుధా. 166.

తా. అప్రియమైన మాటల విషయంలో దరిద్రులు, ప్రియవచనాల విషయంలో ధనికులు, తమ భార్యలతో సంతోషించేవారు, ఇతరదూషణ నుండి దూరంగా ఉండేవారు ఇలాంటి మహాత్ములు ఈ భూమిని అక్కడక్కడ అలంకరిస్తూ ఉంటారు. 166.

శ్లో. అలిరనుసరతి పరిమలం లక్ష్మీరనుసరతి నయగుణసమృద్ధిమ్
నిమ్నమనుసరతి సలిలం విధిలిఖితం బుద్ధిరనుసరతి. 167.

తా. తుమ్మెద పరిమళాన్ని అనుసరిస్తుంది. లక్ష్మి నీతిని, గుణ సంపదను అనుసరిస్తుంది. నీరు పల్లాన్ని అనుసరిస్తుంది. బుద్ధి బ్రహ్మదేవుడు నుదుటమీద రాసినదాన్ని అనుసరిస్తుంది. 167.

శ్లో. అరణ్యరుదితం కృతం శవశరీరముద్వర్తితం
స్థలేऽబ్జమవరోపితం సుచిరమూషరే వర్షితమ్.
శ్వపుచ్ఛమవనామితం బధిరకర్ణజాపః కృతః
ధృతోऽన్ధముఖదర్పణో యదబుధో జనః సేవితః 168.

తా. ఎందుకూ ఉపకరించని మూర్ఖుణ్ణి సేవించడం జరిగింది- అరణ్యంలో రోదనం చేయబడింది. శవం శరీరానికి నలుగు పెట్టబడింది. పద్మలత తీసికొనివచ్చి మెట్టమీద పాతడం జరిగింది. చవటభూమిలో చాలాసేపు వర్షం కురిసింది. కుక్కతోక సాపుచేయబడింది. చెవిటివాడి చెవిలో రహస్యం చెప్పబడింది. గ్రుడ్డివాని ముఖానికి అద్దం చూపబడింది. 168.

శ్లో. అసంభ్రమో విలజ్జత్వమవజ్ఞా ప్రతివాదిని
హాసః రాజ్ఞః స్తవశ్చేతి పఞ్చైతే జయహేతవః (నీలకంఠదీక్షితులు) 169.

తా. వాదంలో జయం రావాలంటే- కంగారుపడకపోవడం, సిగ్గు విడిచిపెట్టివేయడం, ప్రతివాదియందు అనాదరం, మధ్య మధ్య బిగ్గరగా నవ్వుతూ ఉండడం (రాజు సభైతే) రాజును స్తోత్రం చేస్తూండడం, (కోర్టుఅయితే జడ్జిగారిని) శాస్త్రార్థం అయితే మధ్యస్థుణ్ణి పొగుడు తూండడం

ఈ ఐదూ చేస్తూ ఉండాలి. 169

శ్లో. అభ్యాస్యం లజ్జమానేన తత్త్వం జిజ్ఞాసునా చిరమ్
జిగీషుణా హ్రియం త్యక్త్వా కార్యః కోలాహలో మహాన్. (సి.దీ) 170.

తా. విషయం తెలుసుకోవా లనుకొనేవాడు సిగ్గుపడుతూ (సంకోచ - విన యాలు పదర్శిస్తూ) చిరకాలం అభ్యసించాలి. ఎదుటివాణ్ణి జయించాలని అనుకొన్నప్పుడు సిగ్గు విడచి పెద్ద కోలాహలం చెయ్యాలి. 170.

శ్లో. అగతిత్వమతిశ్రద్ధా జ్ఞానాభావేన తృప్తతా
త్రయః శిష్యగుణా హ్యేతే మూర్ఖాచార్యస్య భాగ్యజాః (సి.దీ) 171.

తా. విషయం తెలియని ఆచార్యుని అదృష్టం బాగుంటే, మరొక గతి లేక పోవడం, మితిమీరిన శ్రద్ధ, ఏ కొంచెం విషయం తెలిసినా తృప్తిపడడం అనే మూడు గుణాలు ఉన్న శిష్యుడు(లు) లభిస్తాడు (రు). 171.

శ్లో. అవిలమ్బేన సంసిద్ధౌ మాన్త్రికై రాప్యతే యశః
విలమ్బే కర్మబాహుల్యం విఖ్యాప్యావాప్యతే ధనమ్ (సి.దీ.) 172.

తా. ఆలస్యం లేకుండా పని జరిగిపోతే మాంత్రికుడికి బ్రహ్మాండమైన కీర్తి లభిస్తుంది. ఆలస్యం అవుతే ఇంకా ఈ ప్రక్రియ చెయ్యాలి ఆ ప్రక్రియ చెయ్యాలి అంటూ ధనం గుంజుకోవచ్చు. 172.

శ్లో. అపి సాగరపర్యన్తా విచేతవ్యా వసున్ధరా
దేశో హ్యరత్నిమాత్రోపి నాస్తి దైవజ్ఞవర్జితః (సి.దీ.) 173.

తా. సముద్రం వరకూ ఉన్న భూమండలాన్ని వెదకండి. జోతిష్కుడు లేని ప్రదేశం జానెడు కూడా దొరకదు. 173.

శ్లో. అనృతం చాటువాదశ్చ ధనయోగో మహానయమ్
సత్యం వైదుష్యమిత్యేష యోగో దారిద్ర్యకారకః (సి.దీ.) 174.

తా. అబద్ధాలాడడం, తియ్యగా మాటలాడే నేర్పు ఇది గొప్ప ధనయోగం. నిజమే చెప్పడం, శాస్త్రపాండిత్యం ఇది దారిద్ర్యయోగం. 174.

శ్లో. అన్తకోపి హి జన్తూనామన్తకాలమపేక్షతే
న కాలనియమః కశ్చిదుత్తమర్ణస్య విద్యతే. (సి.దీ.) 175.

యముడు కూడా ప్రాణుల ఆయుర్దాయం మూడేవరకు ఆగుతాడు కాని అప్పులవాడికి ఏ కాలనియమమూ లేదు. 175.

అధ్యాపయన్తి శాస్త్రాణి తృణీకుర్వన్తి పణ్డితాన్

విస్మారయన్తి జాతిం స్వాం వరాటాః పఞ్చషాః కరే. (సీ.దీ.) 176.

చేతిలో నాలుగు గవ్వలు (డబ్బులు) చేరేసరికి అవి అన్ని శాస్త్రాలూ చదివించేస్తాయి. పండితులను గడ్డిపరకలల్లా చూపిస్తాయి. తన జాతిని మరిపిస్తాయి. 176.

అదానమీషద్దానం చ కించిత్కోపాయ దుర్ధియామ్

సంపూర్ణదానం ప్రకృతిర్విరామో వైరకారణమ్ (సీ.దీ.) 177.

దుర్మార్గులకు ఇతరులనుండి తీసికోవడమే పని. ఇవ్వకపోయినా, కొంచెమే ఇచ్చినా వాళ్ళకి కొంచెం కోపం రాకుండా ఉండదు. ఉన్న దంతా ఇచ్చేస్తే మామూలుగా ఉంటారు. ఇవ్వడం మానేశారా వైరం పెట్టుకొన్నా రన్నమాటే. 177.

అపి మానుష్యకం లబ్ధ్వా భవన్తి జ్ఞానినో న యే,

పశుతైవ వరం తేషాం ప్రత్యవాయాప్రవర్తనాత్. (సీ.దీ) 178.

మనుష్యజన్మ పొంది కూడా జ్ఞానం సంపాదించని వారికి పశుత్వమే మంచిది. ఎందుచేత నంటే పశువులకు ప్రత్యవాయం అనేది (చేయ వలసిన కర్తవ్యం చేయకపోతే వచ్చే పాపం ప్రత్యవాయం) ఉండదు.

అమలీమసమచ్ఛిద్రమక్రేయమతిసున్దరమ్

అదేయమప్రతిగ్రాహ్యమహో జ్ఞానం మహాధనమ్. (సీ.దీ.) 179.

ఆహా! జ్ఞానం ఎంతటి గొప్ప ధనం! ఇది మలినం కాదు. దీనికి ఛిద్రాలు ఉండవు. కొనడానికి వీలు కాదు. చాల సుందరమైనది. ఎవనికీ ఇచ్చేది కాదు, పుచ్చుకొనేది కాదు. 179.

అశిక్షితానాం కావ్యేషు శాస్త్రాభ్యాసో నిరర్థకః

కిమస్త్యనుపనీతస్య వాజపేయాదిభిర్మఖైః (సీ.దీ.) 180.

కావ్యాలలో సరియైన జ్ఞానం సంపాదించని వాళ్లకి శాస్త్రాభ్యాసం వ్యర్థం. ఉపనయనం లేనివానికి వాజపేయాదియాగాలచేత ఏమి ప్రయోజనం?

శ్లో. అన్ధా విద్వజ్జనైర్హీనా మూకా కవిభిరుజ్ఝితా
బధిరా గాయకైర్హీనా సభా భవతి భూభృతామ్. (సీ.దీ.) 181.

తా. విద్వాంసులు లేని రాజసభ గ్రుడ్డిది. కవులు లేనిది మూగది. గాయకులు లేనిది చెవిటిది. 181.

శ్లో. అగ్నిష్టోమే కిముక్థ్యే వా కిమాజ్యే కిం రథన్తరే
స్తుతిరిత్యేవ హృష్యన్తి సర్వజ్ఞా అపి దేవతాః. (సీ.దీ.) 182.

తా. దేవతలు సర్వజ్ఞులే అయినా - అగ్నిష్టోమయాగంలో ఏమిటి, ఉక్థ్యంలో ఏమిటి, ఆజ్యంలో ఏమిటి, రథన్తరంలో ఏమిటి, వాళ్లు ఆనందిస్తున్నారంటే అందుకు కారణం వాటిలో వాళ్ల స్తుతి చేయడమే. 182.

శ్లో. అర్థహీనోపి మధురః శబ్దో లోకప్రియంకరః
వీణావేణుమృదఙ్గాదీన్యత్రోదాహరణాని నః. (సీ.దీ.) 183.

తా.. అర్థం ఉన్నా లేకపోయినా శబ్దం మధురంగా ఉంటే అది లోకులకు ప్రీతిని కలిగిస్తుంది. ఈ విషయంలో మనం వీణ, వేణువు, మృదంగం మొదలైనవాటిని ఉదాహరణంగా తీసికొనవచ్చు. 183.

శ్లో. అమర్త్యాః సన్తు మర్త్యా వా చేతనాః సన్త్వచేతనాః
దానమేవ పురస్కృత్య స్తూయన్తే భువనైస్త్రిభిః. (సీ.దీ.) 184.

తా. మానవులు కానీ, దేవతలు కానీ, చేతనులు కానీ, అచేతన వస్తువులు కానీ మూడులోకాలచేత దానాన్నే పురస్కరించుకొని స్తుతించబడుచున్నారు. 184.

శ్లో. అర్థాః సాధారణా ఏవ వియుజ్యన్తే స్వభావతః
మమతాం త్యజతాం తేషు మహదుత్పద్యతే యశః. (సీ.దీ.) 185.

తా. ధనం అందరికీ సాధారణమే. ఇది ఒకరిదే అని చెప్పడానికి వీలు లేదు. కొన్నాళ్లు ఉండి దూరం అయిపోవడం దాని స్వభావం. దాని మీద మమకారం విడిచిపెట్టినవారికి గొప్ప కీర్తి కలుగుతుంది.

శ్లో. అధీయతే విజానన్తి విరజ్యన్తి ముహుర్ముహుః
నాత్యన్తాయ నివర్తన్తే నరా వైషమ్యతో విధేః. (సీ.దీ.) 186.

తా. చదువుతూ ఉంటారు. తెలుసుకొంటారు; మాటి మాటికి వైరాగ్యం

చెందుతూనే ఉంటారు. అయితేనేమి ఈ నరులు పూర్తిగా సంసారంనుండి దూరంగా వెళ్లరు. ఇదే విధివిలాసం అంటే. 186.

శ్లో.అపి కాలస్య యః కాలః సోపి కాలముపేక్షతే
కర్తుం జగన్తి హన్తుం వా కాలస్తేన జగత్ప్రభుః. (నీ.దీ.) 187.

తా.యమునికి కూడా అంతకుడైన శివుడు కూడా జగత్తులను సృష్టించడానికీ, సంహరించడానికి కాలంకోసం ఎదురుచూస్తాడు. అందుచేత కాలమే సకలజగత్ప్రభువు. 187.

శ్లో.అపకారపరాణామప్యుపకుర్వన్తి సాధవః
ఛిన్దన్తమపి వృక్షః స్వచ్ఛాయయా కిం న రక్షతి. (నీ.దీ.) 188.

తా.అపకారం చేస్తున్నవాళ్లకి కూడా సాధువులు ఉపకారం చేస్తారు. తనను నరకడానికి వచ్చినవానికి కూడా నీడ నిచ్చి వృక్షం రక్షించడం లేదా?

శ్లో.అపి మృద్వ్యా గిరా లభ్యః సదా జాగర్త్యతన్ద్రితః
నాస్తి ధర్మసమో భృత్యః కించిదుక్తస్తు ధావతి. (నీ.దీ.) 189.

తా.ధర్మం వంటి భృత్యుడు లేడు. మృదువుగా మాటలాడితే కూడా లభిస్తాడు. ఏమరిపాటు లేకుండా ఎల్లప్పుడు మెలకువగా ఉంటాడు. ఏమైనా అంటే మాత్రం పారిపోతాడు (అందరితోను మృదువుగా మాటలాడడం కూడా ధర్మమే. ధర్మాన్ని సేవిస్తే అది మలల్ని సర్వదా రక్షిస్తుంది. నేను ధర్మాత్ముణ్ణి అని అన్నామా ధర్మం అంతా పోయినట్లే- అని భావం). 189.

శ్లో.అర్థేనోపార్జ్యతే ధర్మో ధర్మేణార్థ ఉపార్జ్యతే
అన్యోన్యాశ్రయణం హ్యేతదుభయోత్పత్తిసాధనమ్. (నీ.దీ.) 190.

తా.అర్థం (ధనం) ఉంటే ధర్మం సంపాదించవచ్చు. ధర్మం చేస్తే అర్థం లభిస్తుంది. ఈ విధంగా ఈ రెండూ ఒకదానిమీద ఒకటి ఆధారపడి ఉన్నాయి. దీని ఉత్పత్తికి అది దాని ఉత్పత్తికి ఇదీ సాధనం.

శ్లో.అర్థవన్తః ప్రశస్యన్తే నిన్ద్యన్తే తద్వినాకృతాః
ఆగమేష్వపి చేదేవమద్భుతం కిం శరీరిషు. (నీ.దీ.) 191.

తా.అర్థం ఉన్నవి ప్రశంసింపబడతాయి, అర్థం లేనివి నిందించబడతాయి. ఆగమాలలో (వేదాలలో) కూడా ఇలాంటి పరిస్థితి ఉన్నప్పుడు మాన

వులలో చెప్పవలసిన దేమున్నది! (అర్థం అనే శబ్దానికి అర్థము అని ధనము అని రెండు అర్థాలు. వేదవాక్యాలలో కూడా ఏదైనా కర్మాచరణాకానికి ఉపయోగించే అర్థం చెప్పే వాక్యాలు ఉంటే అవి ప్రమాణము అని స్వీకరిస్తారు. అలాంటి అర్థాన్ని చెప్పనివాటిని అర్థ వాదవాక్యాలు అని కొట్టేస్తారు. వేదంలోనే అర్థానికి అంత విలువ ఉన్నప్పుడు మానవుడు అర్థానికి (ధనానికి) విలువ ఇస్తున్నాడంటే ఆశ్చర్యం ఏముంది?) 191.

శ్లో. అర్థోప్యర్థేన చేత్సాధ్యః కా వార్తా ధర్మకామయోః
అర్థః సర్వజగన్మూలమనర్థోऽర్థవిపర్యయః. (సీ. దీ.) 192.

తా. అసలు చేతిలో కొంత ధనం ఉంటే దాని సహాయంతో ఇంకా ధనం సంపాదించవచ్చు. ఈ విధంగా అర్థం సంపాదించడానికే అర్థం అవసరమైనపుడు ధర్మకామాలను సంపాదించడానికి అర్థం కావాలని వేరే చెప్పాలా? సర్వజగత్తుకే అర్థమే మూలం. అర్థం లేక పోతే అనర్థమే.

శ్లో. అపి యత్పరమం తత్త్వమర్ధేన్దుకృతశేఖరమ్
తస్యాపి తావానానన్దః కిమస్మజ్జననీం వినా. (సీ.దీ.) 193.

తా. భార్య లేకపోతే ఏమీ లేదు. అర్ధచంద్రుణ్ణి శిరస్సుపై ధరించిన అపర తత్త్వం (పరమేశ్వరుడు) ఆనందస్వరూపు డన్నమాట నిజమే. కాని మన తల్లి యైన పార్వతి లేకపోతే ఆయన అలా ఉండగలిగేవాడా?

శ్లో. అస్థానేభినివిష్టాన్ మూర్ఖానస్థాన ఏవ సంతుష్టాన్
అనువర్తన్తే ధీరాః పితర ఇవ క్రీడతో బాలాన్. (సీ.దీ.) 194.

తా. మూర్ఖులు ఏ కారణమూ లేకుండానే బిగుసుకొనిపోతారు. ఏకారణము లేకుండానే సంతోషిస్తూంటారు. అలాంటి మూర్ఖుల్ని బుద్ధిమంతులు, ఆడుకొనే బాలుల్ని తండ్రులు అనుసరించి నడచుకొన్నట్లు, అనుసరించి మసలు కొంటారు. 194.

శ్లో. అనధిగతే కామసుఖే కాలేన యథా ప్రవర్తతే తరుణః
ఏవం బ్రహ్మసుఖేऽపి ప్రవర్తతే కోऽపి భాగ్యవశాత్. (సీ.దీ.) 195.

తా. యువకుడు తగిన వయస్సు రాగానే పూర్వం అనుభవించని కామసు

ఖంలో ఆసక్తు డైనట్లు ఎవడో అదృష్టవంతుడు బ్రహ్మసాక్షాత్కారసుఖం కోసం తగు కాలంలో ప్రవర్తిస్తాడు. 195.

శ్లో. అజ్ఞానమిహ నిదానం ప్రాగ్రూపం జననమేవ భవరోగే
పరిపాకః సంసరణం భైషజ్యం నైష్ఠికీ శాన్తిః (నీ.దీ.) 196.

తా. సంసార మనే రోగానికి నిదానం (మూలకారణం) అజ్ఞానం. జన్మ ఎత్తడమే ప్రాగ్రూపం (ప్రారంభదశ). సంసారంలో పడి కొట్టుకుంటూ ఉండడం పరిపాకం. బ్రహ్మనిష్ఠవల్ల కలిగే శాంతి దానికి వైద్యం. 196.

శ్లో. అర్థానామధికానాం రాజ్ఞా చోరేణ వా ధ్రువో నాశః
అన్నే ఖల్వతిభుక్తే వమనం వా స్యాద్విరేకో వా. (నీ.దీ.) 197.

తా. ధనం అధికం అయితే దానికి రాజు ద్వారా గాని, చోరుల ద్వారా గాని నాశం తప్పదు. అన్నం మితి మీరి తింటే వాంతులు లేదా విరేచనాలు తప్పవు. 197.

శ్లో. అననుగతే దారిద్ర్యే కిమనుగతం లక్షణం దృష్టమ్,
కామస్యాపరిపూర్త్యా కృపణం జగదాచతుర్వదనాత్. (నీ.దీ.) 198.

తా. దారిద్ర్యం అనేది అనేకవిధాలుగా ఉంటుంది. ఒకళ్లకి ధనదారిద్ర్యం ఉంటే మరొకళ్లకి వస్తుదారిద్ర్యమో మరొకటో ఉంటుంది. అందుచేత దారిద్ర్యం అంటే ఏమిటి అని అడిగితే సమాధానం చెప్పడం కష్టం. కోరిక తీరకపోతే బ్రహ్మదేవునితో సహా ఈ జగత్తంతా దారిద్ర్య భరితమే. అంటే తీరని కోరికలు ఉండడం దారిద్ర్యం అన్నమాట.

శ్లో. అశ్నీత పిబత ఖాదత జాగృత సంవిశత చలత తిష్ఠత వా
సకృదపి చిన్తయతాన్తః సావధికో దేహబన్ధ ఇతి. (నీ.దీ.) 199.

తా. తినండి, తాగండి, నమలండి, మెలుకువగా ఉండండి; పండుకొండి; తిరగండి; కూర్చొండి; ఏమి చేసినా - ఈ దేహబంధానికి ఒక అవధి ఉన్న దనే విషయం (ఎప్పటికైనా చావు తప్పదనే విషయం) గుర్తుంచుకొంటూ ఉండండి. 199.

శ్లో. అన్నాభావే మృత్యుః శాలిభిరన్నాని శాలయో వృష్ట్యా
వృష్టిస్తపసేతి వదన్నమృత్యవే తత్తపశ్చరతు. (నీ.దీ.) 200.

తా. అన్నం లేకపోతే చావు తప్పదు. అన్నం కావాలంటే వరిపంట కావాలి.

వరిపంట కావాలంటే వర్షాలు సకాలంలో పడాలి. అలాంటి వర్షాలు కురియాలంటే తపస్సు కావాలి. అందుచేత చావకుండా ఉండాలంటే తపస్సు చెయ్యి. 200.

శ్లో. అజ్ఞానేనాపిహితే విజ్ఞానే కర్మ కిం కురుతే
వికలే చక్షుషి తమసా వ్యాదాయ ముఖం కిమీక్షేత. (సి.దీ). 201.

తా. అజ్ఞానం విజ్ఞానాన్ని కప్పేసినప్పుడు మానవుడు కర్మ ఏమిచేస్తాడు? చీకట్లో కళ్లు కనబడని స్థితిలో ఎవడైనా (కళ్లు తెరిచి చూచినట్లు) నోరు తెరచి చూడకలడా! 201.

శ్లో. అతికలుషమాశునశ్వరమాపాతస్ఫురణమనఖిలాపకరమ్
అపి ప్రాప్యన్తి జనాః కథమవలమ్బ్య జ్ఞానఖద్యోతమ్. (సి.దీ) 202.

తా. మామూలుగా మనుష్యులు సంపాదించ గలిగిన జ్ఞానం అంతా మిణుగురుపురుగల వంటిది. దోషాలతో కూడినది. తొందరగా నశించేది. మెరుస్తూన్నట్లు కనబడుతుంది. దేనినీ వ్యక్తం చేయ జాలదు. ఈ మాత్రం జ్ఞానలేశానికే ఏమిటో వీళ్లందరూ పొంగిపోతూ ఉంటారు.

శ్లో. అతిగమ్భీరమనావిలమక్షోభ్యమదృష్టపారమవిలఙ్ఘ్యమ్
అవిరలతరఙ్గసంకులమైక్షిషి విజ్ఞానసాగరం మహతామ్. (సి.దీ) 203.

తా. మహాత్ముల విజ్ఞానం మహాసముద్రం వంటిది. అది చాలా గంభీరమైనది; కలిగి పోనిది; క్షోభింప శక్యం కానిది; అపారమైనది; ఎవరూ లంఘింపరానిది; అనేకమైన తరంగాలు (వివిధ రూపాలు) కలది; అలాంటి విజ్ఞానం ఎలా ఉంటుందో చవిచూచాను. 203.

శ్లో. అలమలమనుభూతాభిర్మాతృభిరలమస్తు పితృభిశ్చ
భవితవ్యం యది నిత్యపదర్థం మాతుః పితుశ్చాస్తు. (సి.దీ) 204.

తా. ఎన్నో జన్మ లెత్తి ఎందరో తల్లుల్నీ, తండ్రుల్నీ చూచాను; ఇంక చాలు. తప్పదు అంటే సగం తల్లీ సగం తండ్రీ లభిస్తే చాలు. అంటే ఈ మాతృ-పితృనుభవం సగం తల్లి సగం తండ్రి అయిన, అర్ధనారీశ్వరరూపుడైన ఆ శివుని ద్వారా కలగాలని కోరుకుంటున్నాను. నిత్యకైలాసనివాసంచేత ఆ తలిదండ్రుల నిత్యానుభవం కలగాలి: 204.

శ్లో. అల్పా ఏవ భవన్త్వాశాః శాన్తిస్తే మహతీ భవేత్
మా భుఙ్క్ష్వాధికమాహారం గాఢాం నిద్రాం సుఖం భజ.
(పారసీకలోకోక్తయః) 205.

తా. నీకు ఆశలు (కోరికలు) ఎంత తక్కువగా ఉంటే అంత మనఃశాంతి ఉంటుంది. గాఢనిద్ర కావాలంటే ఆహారం స్వల్పంగా తీసికోవాలి.

శ్లో. అయోఽయః కురుతే స్నిగ్ధం భినత్తి చ శిలాం శిలా
ఉపకారోఽపకారో వా స్వజనైరేవ తన్యతే (పా. లో) 206.

తా. ఇనుప ముక్కని నున్నగా చెయ్యాలంటే ఇనుపముక్కే కావాలి. ఒక రాయి బద్దలుకొట్టడానికి మరొక రాయి కావాలి. ఉపకారంచేసినా అపకారం చేసినా తనవాళ్లే చెయ్యాలి. 206.

శ్లో. అఖిలం వర్తులం వస్తు నైవాక్షోటఫలం భవేత్
శ్మశ్రులోఽత్ర జనః సర్వో న భవేద్ భవతః పితా (పా. లో) 207.

తా. గుండ్రంగా ఉన్న వన్నీ అక్షోటఫలాలు కాదు. గడ్డం మీసం ఉన్నవాళ్ళందరూ నీ తండ్రులు కారు. 207.

శ్లో. అధికారే భవేర్యావత్తావదర్థాన్ సమార్జయ
పచ్యతాం రోటికా శీఘ్రం యావదుష్ణా హసన్తికా (పా. లో) 208.

తా. అధికారంలో ఉన్న రోజుల్లోనే బాగా డబ్బు సంపాదించు. కుంపటి చల్లారే లోగా రొట్టె కాల్చుకోవాలి. 208.

శ్లో. అర్జయాదౌ ప్రభూతం స్వం పశ్చాన్మాం పరిణేష్యసి
ప్రథమం ఖన్యతాం కూపః కదలీ హ్రియతాం తతః (పా. లో) 209.

తా. నన్ను వివాహం చేసుకోవా లనుకుంటే ముందు బాగా ధనం సంపాదించు. ముందు నుయ్యి తవ్వుకొని తర్వాత అరటిచెట్టు అపహరించు.

శ్లో. అన్యారోపితవృక్షాణామశ్నీమోఽద్య ఫలాన్యతః
వృక్షనారోపయామోఽత్ర భుఞ్జీరన్నితరే ఫలమ్ (పా.లో) 210.

తా. ఎవరో నాటిన చెట్ల ఫలాలు మనం ఇప్పుడు తింటున్నాం. అందుచేత ఇప్పుడు మనం చెట్లు నాటుదాం; ఇతరులు ఫలం అనుభవిస్తారు. 210.

శ్లో. అద్యైవాధ్యయనం కార్యం పరీక్షాముత్తితీర్షుణా
ప్రస్థాతవ్యం హి నిశ్యేవ స్థానం తత్ ప్రేప్సునోషసి (పా.లో) **211.**

తా. పరీక్షలో ఉత్తీర్ణులు కావాలంటే ఇప్పటినుంచీ చదువు కోవాలి. తెల్లవారేటప్పటికె గ్రామం చేరుకోవా లనుకొనేవాడు రాత్రే బయలుదేరాలి.

శ్లో. అనుకూలయితుం భాగ్యం శీఘ్రముత్థాయ గమ్యతామ్
దేవో దాతాఖిలార్థానాం ప్రేరణాం కిం త్వపేక్షతే (పా. లో) **212.**

తా. అదృష్టాన్ని అనుకూలం చేసికోవా లంటే వెంటనే లేచి వెళ్లు (ప్రయత్నం చెయ్యి). అన్నీ ఇచ్చేవాడు దేవుడే అయినా ప్రేరేపిస్తేనే కాని ఏమీ ఇవ్వడు. 212.

శ్లో. అశక్తస్తత్పదం ప్రాప్తుమేతమభ్రంశయత్ పదాత్.
అశక్తో గర్దభం హర్తుం తత్పల్యయన మాహరత్ (పా.లో) **213.**

తా. తాను ఆ స్థానం పొందలేకపోయాడు కాని అక్కడ ఉన్నవానికి స్థానభ్రంశం చేయించాడు. గాడిదను అపహరించలేక దాని జీను అపహరించాడు. 213.

శ్లో. అపథ్యం కుర్వతే పుత్రా భేషజ్యాయ వ్యయః పితుః
భగ్నే హి హస్తే భవతి కన్థరాయాః శ్రమో మహాన్. (పా. లో) **214.**

తా. పిల్లలు అపథ్యం చేసినందుకు మందులకోసం తండ్రికి ఖర్చు. చెయ్యి విరుగుతే కట్టు మోసే శ్రమ కంఠానికి. 214.

శ్లో. అవిద్యావేష సద్గ్రన్థనామజ్ఞానేన కత్థతే
పైసావిహీనః పుటకే కో వా స్యాన్నిర్ధనో భువి. (పా లో) **215.**

తా. ఈ పాండిత్యవిహీనుడు నాలుగు ఉత్తమగ్రథాల పేర్లు తెలిసికొని బడాయి చెప్పుకుంటున్నాడు. ఎంత బీదవా డైనా జేబులో పైసా యైనా లేనివాడుంటాడా? 215.

శ్లో. అపి ప్రోపసరోऽల్పజ్ఞః స్వస్థానే గీష్పతిర్భవేత్
వృకాయతే హి గేహే స్వే పీనోऽసౌ గ్రామకుక్కురః (పా.లో.) **216.**

తా. ఏమీ తెలియని ప్రొఫెసర్ కూడా తన స్థానంలో ఉన్నంతవరకు బృహ

స్వతిలాగా ప్రవర్తిస్తాడు. బలిసిన శునకం తన స్థానంలో ఉన్నంతవరకు తోడేలు లాగా ప్రవర్తిస్తుంది. 216.

శ్లో. అనర్హేఽధికృతిః శోచ్యా యథార్హస్య పదచ్యుతిః
దుష్టేషు కరుణా దూష్యా సాధుష్వపకృతిర్యథా (పా.లో.) **217.**

తా. అర్హత ఉన్నవానికి అధికారం పోతే మనం ఎంత విచారించాలో అర్హత లేనివానికి అధికారం వచ్చినా అంతగా విచారించవలసిన విషయం. సత్పురుషులకి అపకారం జరుగుతే ఎంత బాధ పడాలో దుష్టుల విషయంలో జాలి చూపినాఅంత బాధ పడాలి. 217.

శ్లో. అయమేవాపకర్తేతి నిర్ణేతుం శక్యతే కథమ్
ఉపర్యేకైకహస్తస్య నైకే హస్తా భవన్తి హి. (పా.లో.) **218.**

తా. అపకారం చేసినవాడు ఇతడే అని ఎలా నిర్ణయిస్తాం? ఒక్కొక్క చేతికి పైన ఇంకా ఎన్నో చేతులు ఉండవచ్చును కదా? 218.

శ్లో. అస్య గ్రన్థాలయే గ్రన్థాః శుద్ధాః న మలినాః క్వచిత్
హరితం వర్ధతే నిత్యం వల్మీకస్యాన్తికే తృణమ్ (పా.లో) **219.**

తా. ఈతని గ్రంథాలయంలో పుస్తకాలన్నీ ఏ మాత్రమూ నలగకుండ ఉన్నాయి. పాము పుట్ట దగ్గర ఉన్న గడ్డి ఎప్పుడూ పచ్చగానే పెరుగుతుంది. 219.

శ్లో. అగ్రేఽస్య కవిసమ్రాజః కవయః కవిశావకాః
పార్శ్వేఽలణ్డక భూధ్రస్య ప్రాసాదస్యోన్నతిర్హి కా. (పా.లో.) **220.**

తా. ఈ కవిసమ్రాట్టు ముందు మిగిలిన కవు లందరూ బాలకవులే. అలండకపర్వతం ముందు ప్రాసాదం ఎత్తు అనగా ఎంత? 220.

శ్లో. అహో కదా వా క్రీతోఽయం రాసభో నూతనః సఖే
రాసభో మే స ఏవాయం నూత్నం పల్యయనం త్విదమ్ (పా.లో) **221.**

తా. "ఓహో! మిత్రమా! ఈ గాడిద ఎప్పుడు కొన్నావు"? "ఈ గాడిద పాతదే; ఈ జీను మాత్రమే క్రొత్తది". 221.

శ్లో. అవశ్యమేవ భోక్తవ్యం తత్తత్కర్మఫలం నృణామ్.
గోధూమబీజాద్గోధూమా యవాః స్యుర్యవబీజతః (పా. లో) 222.

తా. మానవుడు ఎలాంటి కర్మ చేస్తే అలాంటి ఫలం అనుభవించవలసిందే. గోధుమ విత్తనాలనుండి గోధుమలు యవల విత్తనాలనుండి యవలు పుడతాయి. 222.

శ్లో. అధికారిద్వయాధీనో గ్రామోఽవశ్యం వినశ్యతి
మాంసం సూదద్వయేన స్యాల్లవణం వాథ నీరసమ్ (పా.లో) 223.

తా. ఇద్దరు అదికారుల చేతుల్లో ఉన్న గ్రామం తప్పకుండా నశిస్తుంది. ఇద్దరు వంట వాళ్లు వండిన మాంసం ఉప్పగా నైనా ఉంటుంది, రుచి లేకుండా నైనా ఉంటుంది. 223.

శ్లో. అన్యాన్పరిహసస్యన్యైః పరిహాసం సహస్వ తే
ఆత్మోపహాసిభిః సార్ధం హసేద్యః స సుఖీ నరః (పా.లో.) 224.

తా. అందరినీ పరిహసిస్తావు కదా! వాళ్లు పరిహాసం చేస్తే కూడా సహించాలి. తనను పరిహసించేవారితో కలిసి నవ్వగలిగినవాడే సుఖవంతుడు.

శ్లో. అహో సక్తమభూత్తస్య మార్జాలీనేత్రయోర్మనః
మానసం సక్తమప్యస్య మణ్డూకీనేత్రయోర్భృశమ్. (పా.లో) 225.

తా. అహా! వాడి మనస్సు పిల్లికళ్లమీద లగ్నం అయింది. వీడి మనస్సు కప్పకళ్లమీద ఆసక్తం అయింది. 225.

శ్లో. అధ్యాత్మవిద్యాం దత్వాయం కించిద్విత్తం సమార్జయత్
అమూల్యం వస్తు విక్రీయ క్షుద్రం క్రీణాతి ఖల్వయమ్, (పా.లో)

తా. ఇతడు అధ్యాత్మవిద్య నేర్పి కొంచెం ధనం సంపాదించాడు. ఇతడు అమూల్య మైన వస్తువు అమ్మి నీచవస్తువును కొంటున్నాడు కదా!

శ్లో. అరఞ్జయిత్వా కేశాన్ స్వాన్ నాసౌ జాతు బహిర్వ్రజేత్
న శక్నుయాద్బహిర్గన్తుం నిచోలీం హి వినా వధూః (పా.లో) 227.

తా. ఈయన జుట్టుకి రంగు వేసికొనకుండా ఎప్పుడూ బైటకు వెళ్లడు. వనిత బుర్ఖా లేకుండా బైటకు వెళ్లజాలదు కదా! 227.

శ్లో. అధ్యాపయత్యుపాధ్యాయే చిత్రపత్రం పఠత్యసౌ
తస్యోపదేశం దదతః గణయత్యేష మక్షికాః (పా. లో.) 228.

తా. ఉపాధ్యాయుడు పాఠం చెపుతూంటే వీడు సచిత్రవారపత్రిక చదువుకొంటున్నాడు. ఆయన మతోపదేశం చేస్తూంటే వీడు ఈగలు లెక్కపెడుతున్నాడు. 228.

శ్లో. అల్పాయాప్యపరాధాయ వినా దణ్డం న సంత్యజేత్
కుక్కుటాణ్డస్య హర్తా స్యాత్ కాలేనోష్ట్రస్య చోరకః(పా.లో.) 229.

తా. చేసిన తప్పు చిన్నదైనా శిక్షించకుండా విడిచిపెట్టకూడదు. కోడిగ్రుడ్లు దొంగిలించినవాడే కొంతకాలానికి ఒంటెలు దొంగిలిస్తాడు. 229.

శ్లో. అస్తి ధీర్యోగ్యతా చాస్తి కులాద్ధేతోః పదాచ్చ్యుతః
సర్వం కృతం హి కర్తవ్యం పాతితః పూర్వపూరుషైః (పా.లో.) 230.

తా. తెలివితేటలు ఉన్నాయి; యోగ్యత ఉంది; ఐతేనేం, కులం మూలాన పదవి పోగొట్టుకున్నాడు. చేయవలసిన దంతా చేశాడు. పూర్వపురుషుల మూలాన పడిపోయాడు. 230.

శ్లో. అలిఖామ వయం సర్వం మషీలిప్తస్తు తే కరః
త్రయోఽకార్ష్మ వయం కార్యం త్వం ధూనయసి కూర్చికామ్ (పా.లో.)

తా. వ్రాత వ్రాసిన దంతా మేము ; నీ చేతికి మాత్రం సిరా పూసుకున్నావు! పని చేసినది మేము ముగ్గురము ; నువ్వేదో గడ్డం దులుపుతున్నావు!

శ్లో. అధిక్షిప్తః పరీహాసే నాయమాభాషతేఽద్య సః
శరీరం పీడ్యతే దన్తైరన్తరఙ్గం తు జిహ్వయా (పా.లో.) 232.

తా. వాడు ఇతనిని పరిహాసం చేస్తూనే ఆక్షేపించాడు; అందుచేత ఇతడు అతన్ని పలకరించడం లేదు. దంతాలు శరీరాన్ని మాత్రమే పీడిస్తాయి. నాలుక మనస్సును పీడిస్తుంది. 232.

శ్లో. అన్యేభ్యో నియమాః సర్వే న స్వస్మై స్వజనాయ వా
రుధిరం జాతు న స్వీయ ముద్ధరత్యసిధేనుకా. (పా.లో) 233

తా. నియమా లన్నీ ఇతరుల కోసమే; తనకు కాని తనవారికి కాని వర్తించవు. కైజారు ఎప్పుడూ తన రక్తం చిందించదు కదా ? 233

శ్లో. అపేక్షన్తే న చ స్నేహం న పాత్రం న దశాన్తరమ్
నరా లోకహితే యుక్తా రత్నదీపా ఇవోత్తమాః 234

తా. ఉత్తములు రత్నదీపాల వలె ఎల్లప్పుడూ అందరి హితంకోసమే ఆసక్తులై ఉంటారు. స్నేహమును కాని, పాత్రను కాని, దశాభేదమును కాని అపేక్షించరు.

వివరణము.

నూనెతో వెలిగించే దీపాలకి స్నేహం (నూనె) కావాలి. పాత్ర (ప్రమిద) కావాలి. దశాంతరం (వత్తి) మార్చి వేస్తూ ఉండాలి. నిత్యమూ ప్రకాశించే రత్నదీపాలకి వాటి అవసరం లేదు. సామాన్య మానవులు తమ స్నేహితులకు, సత్పాత్ర అనుకొన్నవారికీ, వాళ్లు మంచి అవస్థలో ఉన్నప్పుడూ హితం చేకూరుస్తూ ఉంటారు. ఉత్తములకు అలాంటివాటితో పనిలేదు, వారు అందరికీ సమంగానే హితం కూరుస్తారు. 234

శ్లో. అనాగతవిధాతా చ ప్రత్యుత్పన్నమతిశ్చ యః
ద్వావేవ సుఖమేధేతే దీర్ఘసూత్రో వినశ్యతి 235

తా. రాబోయేదానికి ఇప్పుడే ప్రతిక్రియ చేసుకోనేవాడు, సమయస్ఫూర్తి కలవాడు సుఖంగా వృద్ధి పొందుతాడు. దీర్ఘాలోచన చేస్తూ నిర్ణయం తీసికోలేనివాడు నశిస్తాడు. 235

శ్లో. అఫలాని దురన్తాని సమవ్యయఫలాని చ
అశక్యాని చ కార్యాణి నారభేత విచక్షణః 236

తా. తెలివైనవాడు ఫలం లేని పనులూ, చివరికి నష్టం కలిగించే పనులూ, లాభనష్టాలు రెండూ సమంగా ఉండే పనులూ, శక్యం కాని పనులూ ప్రారంభించకూడదు. 236

శ్లో. అపూజ్యాన్ పూజితాన్ దృష్ట్వా పూజనీయానపూజితాన్
పురాభూన్మనసః ఖేదస్త్వ ద్యౌదాసీన్యమత్ర నః (పు.శ్రీ. రా) 237

తా. గౌరవించతగని వాళ్లని గౌరవించడం, గౌరవించవలసిన వాళ్లని గౌరవించకపోవడం చూచి పూర్వం మనస్సుకు బాధ అనిపించేది. ఇప్పుడు పూర్తిగా ఔదాసీన్యం అలవరచుకొన్నాం. 237

శ్లో. అదృష్ట్వోత్కోచలేశం వా గేహం నా యాతి మే పతిః
అక్రీత్వా తేన మదిరాం జాతు నాయాతి మే పతిః (పు.శ్రీ.రా.)238

తా. "కొంచెమైనా లంచం చూస్తేనే కాని నా భర్త ఇంటికి రాడు."
"దానితో మద్యం కొంటేనే కాని నా భర్త ఇంటికి రాడు." 238

శ్లో. అధ్యక్షస్య కురు స్తోత్రం తత్పశ్చాత్కార్య దర్శినః
ప్రశస్య చ సభాం పశ్చాద్ యత్కించిజ్జల్ప సాధు తత్ (పు.శ్రీ.రా)

తా. ముందు అధ్యక్షుణ్ణి పొగుడు. తరవాత కార్యదర్శిని, తరవాత సభను బాగా స్తుతించు. ఆ పైన నువ్వు ఏమి మాటలాడినా అద్భుతంగానే ఉంటుంది.

శ్లో. అఞ్జలిస్థాని పుష్పాణి వాసయన్తి కరద్వయమ్
అహో సుమనసాం ప్రీతిర్వామదక్షిణయోః సమా. (పండితరాయలు)

తా. దోసిట్లో ఉన్న పువ్వులు రెండు చేతులకీ సువాసన కలిగిస్తాయి. సుమనస్సులకు (మంచి మనస్సు కలవారు; పుష్పములు అని రెండర్థాలు) కుడి ఎడమలు రెండింటి విషయంలో (చెడ్డవారి విషయంలోను; మంచివారి విషయంలోను) ఒకే విధమైన ప్రేమ ఉంటుంది. ఏమి ఆశ్చర్యము! 240.

శ్లో. అపసర మధుకర దూరం పరిమలబహులేऽపి కేతకీకుసుమే
ఇహ న హి మధులవలాభో భవతి పరం ధూలిధూసరం వదనమ్. 241.

తా. ఓ తుమ్మెదా! ఈ మొగలిపువ్వు సువాసనతో నిండి ఉన్నదే కాని నీవు దూరంగా వెళ్లడం మంచిది. దీనినుంచి లేశమాత్రంకూడా నీకు తేనె లభించక పోగా నీ ముఖం అంతా బూడిద కప్పుకుపోతుంది. 241.

శ్లో. అయి డమ్బరమారకూట ధత్సే కనకస్యాపి యదన్యతో నికామమ్
నికషా నికషం హి తత్తథా చేదనుమన్యే సుదృశామలంక్రియాత్వమ్
(పం.రా) 242.

తా. ఓ ఇత్తడీ! బంగారాన్ని మించిన ఆడంబరం చూపిస్తున్నావు! గీటురాయి దగ్గర కూడా ఈ ఆడంబరం చూపించకలిగితే స్త్రీలకు అలంకారం అవడానికి అంగీకరిస్తాను. 242.

శ్లో. అయి త్యక్తాసి కస్తూరి పామరైః పఙ్కశఙ్కయా
అలం ఖేదేన భూపాలాః కిం న సన్తి మహీతలే (పం.రా) 243.

తా. ఓ కస్తూరీ! నిన్ను చూచి పంకం అనుకొని పామరులు విడిచివేసి నందుకు దుఃఖించకు. ఈ భూమండలంలో రాజులే లేకపోయారా? (వాళ్లు నిన్ను స్వీకరిస్తారులే) 243.

శ్లో. అస్తి యద్యపి సర్వత్ర నీరం నీరజమణ్డితమ్
తథాపి న మరాలస్య మానసం మానసం వినా (పం.రా.) 244.

తా. పద్మాలచేత అలంకరించబడిన జలం అంతటా లభిస్తే లభించవచ్చు. అయినా హంస మనస్సు మానససరోవరాన్ని విడచి సుఖంగా ఉండ జాలదు. 244.

శ్లో. అయి దలదరవిన్ద స్యన్దమానం మరన్దం
తవ కమపి వహన్తో మఞ్జు గుఞ్జన్తు భృఙ్గాః.
దిశి దిశి నిరపేక్షస్తావకీనం వివృణ్వన్
పరిమళమయమన్యో బాన్ధవో గన్ధవాహః. (పం.రా.) 245.

తా. ఓ వికసిస్తూన్న పద్మమా! నీనుండి స్రవిస్తూన్న మకరందాన్ని నాకుతూ తుమ్మెదలు మధురంగా ధ్వని చేస్తే చేయుగాక. కాని నీనుండి ఏమీ అపేక్షించకుండా నీ పరిమళాన్ని అన్ని దిక్కులయందూ ప్రసరింపచేస్తున్న ఈ వాయువు నీకు సాటిలేని బంధువు. 245.

శ్లో. అపనీతపరిమళాన్తరకథే పదంన్యస్య దేవతరుకుసుమే
పుష్పాన్తరేపి గన్తుం వాఞ్ఛసి చేద్ భ్రమర ధన్యోసి. (పం.రా.)

తా. ఓ తుమ్మెదా! ఇతరపరిమళాల మాట కూడా వినబడ నివ్వని కల్పవృక్షపుష్పం మీద పాదన్యాసం చేసిన తరవాత కూడా నీ కింకా మరొక పుష్పం దగ్గరికి వెళ్లా లనే కోరిక ఉంటే ఇంకే మనాలి? చాలా ధన్యుడవు! 246.

శ్లో. అమరతరుకుసుమసౌరభసేవనసంపూర్ణసకలకామస్య
పుష్పాన్తరసేవేయం భ్రమరస్య విడమ్బనా మహతీ. (పం.రా) 247.

తా. కల్పవృక్షపుష్పం సౌరభాన్ని సేవించి పూర్తిగా కోరిక తీర్చుకొన్న తుమ్మెద మరొక పుష్పాన్ని సేవిస్తూన్న దంటే ఇదొక గొప్ప హాస్యా

స్పద మైన విషయం. 247.

శ్లో. అయి రోషమురీకరోషి నో చేత్
కిమపి త్వాం ప్రతి వారిధే వదామః.
జలదేన తవార్థినా విముక్తా
న్యపి తోయాని మహాన్ న హా జహాసి. (పం.రా) 248.

తా. ఓ! సముద్రమా! నీకు కోపం రాదంటే ఒక్క విషయం చెప్పాలని అనుకుంటున్నాం. నీ యాచకుడైన మేఘుడు విడచిన నీళ్లు కూడా ఇంత గొప్పవాడ వైన నీవు కాదనకుండా మళ్లీ తీసుకొంటున్నావు.

శ్లో. అన్యా జగద్ధితమయీ మనసః ప్రవృత్తి
రన్యైవ కాపి రచనా వచనావలీనామ్.
లోకోత్తరా చ కృతిరాకృతిరార్తహృద్యా
విద్యావతాం సకలమేవ గిరాం దవీయః. (పం.రా) 249.

తా. జగత్తుకు హితం చేసే వాళ్ల మనః ప్రవృత్తియే వేరు. వాళ్ల మాట తీరే వేరు. వాళ్ళ పని లోకంలో శ్రేష్ఠంగా ఉంటుంది. వాళ్ల ఆకారం ఆర్తులకి మనోహరంగా ఉంటుంది. ఈ విధంగా విద్యావంతులకు సంబంధించిన అన్ని విషయాలూ మాటలకి దూరంగా (వర్ణనాతీతంగా) ఉంటాయి. 249.

శ్లో. అవిరతపరోపకారవ్యగ్రీభవదమలచేతసాం మహతామ్
ఆపాతకాటవాని స్ఫురన్తి వచనాని భేషజానీవ (పం.రా) 251.

తా. పరోపకారం చెయ్యాలనే ఎల్లప్పుడూ బాధపడుతున్న మనస్సు గల మహాపురుషుల మాటల్లో పైకి కటుత్వం ఉన్నా అవి ఔషధం వలె ఉపకరిస్తాయి. 251.

శ్లో. అయాచితః సుఖం దత్తే యాచితశ్చ న యచ్ఛతి
సర్వస్వం చాపి హరతే విధిరుచ్ఛృఙ్ఖలో నృణామ్. (పం.రా) 252.

తా. కోరకపోయినా సుఖం ఇస్తుంది; కోరినా ఇవ్వదు. సర్వస్వాన్ని హరిం చేస్తూ ఉంటుంది. ఈ విధంగా దైవం మానవుల విషయంలో అడ్డు లేకుండా ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తుంది. 252.

శ్లో. అయి కురఙ్గి తపోవనవిభ్రమాత్
కిము గతాసి కిరాతపురీమిమామ్.
ఇహ న పశ్యసి దారయ మారయ
గ్రస పిబేతి శుకానపి జల్పతః (పం.రా) 253.

తా. ఓ! ఆడ కురంగమా! తపోవనం అనే భ్రాంతిచేత ఈ కిరాతుల పురంలోనికి వచ్చినావా? ఇక్కడ ఉన్న చిలకలు కూడా "చీల్చు, చంపు, మింగు, తాగు" అని మాటలాడుతూంటే చూడలేదా. 253.

శ్లో. అన్తర్వసతి మార్జారీ శునీ వా రాజవేశ్మని
బహిర్బద్ధోऽపి మాతఙ్గస్తతః కిం లఘుతాం గతః. (పం.రా) 254.

తా. పిల్లి, కుక్కా రాజుగారి అంతఃపురంలోనే ఉండవచ్చు, ఏనుగ బైటనే కట్టబడి ఉండవచ్చు. అంతమాత్రం చేత ఏనుగ గౌరవానికి ఏమైనా లోటు వచ్చిందా? 254.

శ్లో. అహిరహిరితి సంభ్రమపరమితరజనః కిమపి కాతరో భవతు
విహగపతేరాహారే స తు సరసమృణాలదలరుచిరః. (పం.రా) 255.

తా. "పాము, పాము" అని అంటూ ఇతరులు కంగారుతో భయపడవచ్చును. కాని గరుత్మంతుని ఆహారంలో అది సరసమైన తామరతూడు ముక్క వంటి మధురమైన పదార్థం. 255.

శ్లో. అధిశ్రీరుద్యానే త్వమసి భవతః పల్లవచయో
ధురీణః కల్యాణే తవ జగతి శాఖా శ్రమహరా.
ముదే పుష్పోల్లేఖః ఫలమపి చ తుష్ట్యై తనుభృతాం
రసాల త్వాం తస్మాచ్ఛ్రయతి శతశః కోకిలకులమ్ (పం.రా) 256.

తా. ఓ! రసాలమా! (తియ్యమామిడిచెట్టా!) ఉద్యానవనం మధ్య నీవు గొప్ప శోభతో ప్రకాశిస్తూ ఉంటావు. నీ చిగుళ్లు మంగళప్రదమైనవి. నీ కొమ్మ అలసట పోగొడుతుంది. నీ పుష్పం చూడగానే ఆనందం కలుగుతుంది. నీ ఫలం ప్రాణులకు ఆనందప్రదంగా ఉంటుంది. అందుచేతనే నిన్ను వందలకొలది కోకిలలు ఆశ్రయిస్తాయి. 256.

శ్లో. అసన్నిధానే హే తారాః ప్రకాశధ్వేऽర్కసోమయోః
తత్ప్రకాశసమీపే తు న దృశ్యధ్వే కదాచన (పం.రా) 257.

తా. ఓ! నక్షత్రాలలారా! మీరు సూర్యచంద్రులు లేనప్పుడు ప్రకాశిస్తూ ఉంటారు. సూర్యచంద్రుల ప్రకాశం దగ్గర ఎన్నడూ కనబడరు!

శ్లో. అహమస్మి నీలకణ్ఠః తవ ఖలు తుష్యామి శబ్దమాత్రేణ
నాహం జలధర భవతశ్చాతక ఇవ జీవనం యాచే (పం.రా) 258.

తా. ఓ! మేఘుడా! నేను నెమలిని; నీశబ్దం వింటేనే సంతోషిస్తాను. అయితే చాతకపక్షివలె జీవనం (నీరు, జీవిక అని రెండర్థాలు) నిన్ను యాచించను. 258.

శ్లో. అధ్వన్యధ్వని తరవః పథి పథి పథికైరుపాస్యతే ఛాయా.
విరలః స కోऽపి విటపీ యమధ్వగో గృహగతః స్మరతి. (ప.రా.) 259

తా. ప్రతీ మార్గంలోనూ వృక్షాలు ఉంటాయి. ప్రతీ మార్గంలోనూ బాటసారులు వాటి నీడను సేవిస్తూనే ఉంటారు. అయితే ఇల్లు చేరుకొన్న తరువాత ఆ బాటసారి జ్ఞాపకం ఉంచుకొనే చెట్టు చాలా అరుదుగా ఉంటుంది. 259

శ్లో. అన్తర్బలాన్యహమముష్య మృగాధిపస్య
వాచా నివేద్య కథమద్య లఘూకరోమి.
జానన్తి కిన్తు కరజక్షతకుమ్భి కుమ్భ
నిర్ముక్తమౌక్తికమయాని వనాన్తరాణి. (ప.రా.) 260

తా. ఈ సింహానికి ఉన్న బలాన్ని మాటలతో వర్ణించి దాన్ని తగ్గించడం నా కిష్టం లేదు. దాని బలం ఎంతో గోళ్ళ చేత చీల్చబడిన ఏనుగుల కుంభస్థలాల నుండి రాలిన ముత్యాలతో నిండిన వనమధ్య భాగాలకే తెలుసు. 260

శ్లో. అప్యకుర్వన్ సటాటోపమగర్జన్నపి కేసరీ
భూభృతః కురుతే శోభాం గర్జన్నపి న కుఞ్జరః (ప.రా) 261

తా. జూలు ఆటోపాన్ని చూపకపోయినా, గర్జించకపోయినా సింహం ఉంటేనే పర్వతానికి ఒక శోభ. అలాంటి శోభ గర్జిస్తున్నా ఏనుగునుండి

లభించదు.

261

శ్లో. అజస్రం లసత్పద్మినీవృన్దసఙ్గం
మధూని ప్రకామం పిబన్తం మిలిన్దమ్.
రవిర్మోచయత్యబ్జకారాగృహేభ్యో
దయాలుర్హి నో దుష్టవద్ దోషదర్శీ. (పం.రా.) 262

తా. ఎల్లప్పుడూ మధువు త్రాగుతూ పద్మినీసంగం చేస్తూండే తుమ్మెదను కూడా సూర్యుడు పద్మకారాగారం నుంచి విడిపిస్తాడు. దయాస్వభావం కలవాడు, దుష్టుడు వలె దోషాలను చూడడు. 262

శ్లో. అయం పటో మే పితురాద్యభూషణః
పితామహాద్యైరపి భుక్తయౌవనః.
మత్పుత్రపౌత్రాన్ సమలంకరిష్య
త్యతో మయా కక్షపుటేన ధార్యతే 263

తా. ఈ వస్త్రం మా తండ్రి గారు మొట్టమొదట ధరించిన అలంకారం. మా పితామహాదులు కూడా దీని యౌవనాన్ని అనుభవించారు. నా పుత్రుల్నీ పౌత్రుల్నీ కూడా అలంకరించగలదు. అందుచేతనే దీనిని మడచి చంకలో పెట్టుకొన్నాను. 263

శ్లో. అయం పటః సూత్రదరిద్రతాం గతో
హ్యయం పటశ్ఛిద్రశతైరలంకృతః.
అయం పటః ప్రావరితుం న శక్యతే
హ్యయం పటః సంవృత ఏవ శోభతే. (మృచ్ఛకటికం) 264

తా. ఈ వస్త్రానికి దారాల దారిద్ర్యం ఏర్పడింది. ఈ వస్త్రం నిండా వందలకొలది రంధ్రాలు అలంకారాలుగా ఉన్నాయి. ఈ వస్త్రాన్ని కప్పుకోవడానికి రాదు. ఈ వస్త్రం మడతమీదనే బాగుంటుంది. 264

శ్లో. అన్ధస్యేవ దృష్టిరివ పుష్టిరివాతురస్య
మూర్ఖస్య బుద్ధిరివ సిద్ధిరివాలసస్య.

స్వల్పస్మృతేర్వ్యసనినః పరమేవ విద్యా
త్వాం ప్రాప్య సా రతిరివారిజనే వినష్టా. (మృచ్ఛ.) 265

తా. గ్రుడ్డివాని చూపు వలె, రోగి శరీరపుష్టి వలె,మూర్ఖుని బుద్ధి వలె, సోమరిపోతు కార్యసిద్ధి వలె, దుర్వ్యసనాలకు లోనైన సామాన్యబుద్ధి మంతుని ఉత్తమవిద్య వలె, శత్రువుల ప్రేమ వలె, ఆమె నీకు దక్కకుండా మాయ మైపోయింది. 265

శ్లో. అరే మత్తాశబ్దో నిర్నాణకస్య హరతి హృదయం మనుష్యస్య
ఢక్కాశబ్ద ఇవ నరాధిపస్య ప్రభ్రష్టరాజ్యస్య. (మృచ్ఛ). 266.

తా. రాజ్య భ్రష్టుడైన రాజుకి ఢక్కాధ్వని వినగానే మనస్సు కలత చెంది నట్లు పైసలు లేని జూదరికి పాచికల చప్పుడు వినగానే హృదయం కలతచెందుతుంది. 266.

శ్లో. అధిగతపరమార్థాన్ పణ్డితాన్మావమంస్థాః
స్తృణమివ లఘు లక్ష్మీ ర్నైవ తాన్ సంరుణద్ధి.
అభినవమదరేఖా శ్యామగణ్డస్థలానాం
న భవతి బిసతన్తుర్వారణం వారణానామ్. (భర్తృహరి) 267.

తా. ఓ! ధనికుడా! తత్త్వం తెలిసిన పండితుల్ని అవమానించకు, ఐశ్వర్యం వాళ్ళ దృష్టిలో తృణం వంటిది. అది వాళ్లను బంధించజాలదు. మదోదకం రేఖలచేత నల్లనైన గండస్థలం గల ఏనుగులను తామరతూడు దారం బంధించ జాలదు. 267.

శ్లో. అమ్భోజినీవనవిలాసవిహారమేవ
హంసస్య హన్తి నితరాం కుపితో విధాతా.
న త్వస్య దుగ్ధజలభేదవిధౌ ప్రసిద్ధాం
వైదగ్ధ్యకీర్తిమపహర్తుమసౌ సమర్థః. (భర్తృ.) 268.

తా. బ్రహ్మదేవునికి హంసమీద కోపం వస్తే మంచు కురిపించి పద్మాలు లేకుండా చేసి పద్మసరస్సులో నడిచే అవకాశాన్ని పోగొడితే పోగొట్టవచ్చు. అయితే నీళ్లను పాలను ఇది వేరు చేయగలదు అని దానికున్న కీర్తిని తొలగించజాలదు. 268.

శ్లో. అకరుణత్వమకారణవిగ్రహః
పరధనే పరయోషితి చ స్పృహా.
సుజనబన్ధుజనేష్వసహిష్ణుతా
ప్రకృతిసిద్ధమిదం హి దురాత్మనామ్ (భర్తృ.) 269.

తా. జాలి లేకపోవడం, నిష్కారణంగా వైరం పెట్టుకోవడం, పరధనంమీదా, పరస్త్రీల మీదా వ్యామోహం, మంచి వాళ్లనీ బంధువుల్నీ చూచి సహించలేకపోవడం ఇవన్నీ దురాత్ములకె సహజంగా ఉన్న లక్షణాలు.

శ్లో. అయమమృతనిధానం నాయకోఽప్యోషధీనాం
శతభిషగనుయాతః శమ్భు మూర్ధ్నోఽవతంసః.
విరహయతి న చైనం రాజయక్ష్మా శశాఙ్కం
హతవిధిపరిపాకః కేన వా లఙ్ఘనీయః. (భర్తృ.) 270.

తా. ఈ చంద్రుడు అమృతానికి నిధి. ఓషధుల నాయకుడు. శతభిషగనుయాతడు. ('శతభిషక్' అనే నక్షత్రంచేత అనుసరింపబడినాడు; నూరుగురు వైద్యులచేత అనుసరించబడినాడు అని రెండర్థాలు). ఈశ్వరుని శిరస్సుకు అలంకారం. అయినా ఇతన్ని క్షయరోగం విడవడం లేదు. చెడ్డదైన దైవం పరిపాకాన్ని ఎవరు దాటగలరు? (చంద్రునికి దక్షుని శాపంచేత క్షయరోగం వచ్చిన దని పురాణగాథ) 270.

శ్లో. అమీషాం ప్రాణానాం తులితనలినీపత్రపయసాం
కృతే కిం నాస్మాభిర్విగలితవివేకైర్వ్యవసితమ్.
యదాఢ్యానామగ్రే ద్రవిణమదనిఃసంజ్ఞమనసాం
కృతం మ్లానవ్రీడైర్నిజగుణకథాపాతకమపి. (భర్తృ.) 271.

తా. తామరాకుమీద నీటివంటి ఈ ప్రాణాలకోసం కూడా వివేకం లేకుండా మేము ఎంత పని చేసినాము! ఎందుచేత నంటే ధనమదం చేత పని చేయని మనస్సు గల ధనవంతుల ముందు తమ గుణాలను వర్ణించి చెప్పకోవడ మనే పాపం కూడా చేశాము. (ఆత్మస్తుతి పరనింద చేయగూడదు అని ధర్మశాస్త్రం). 271.

రముషిత్వాపి విషయా
న జనో యత్స్వయమమూన్.
లపరితాపాయ మనసః
శమసుఖమనన్తం విదధతి. (భ.) 272.

లం మనతో ఉన్నా ఏనాటికైనా మనలను విడిచి
మనమే స్వయంగా విడిచిపెట్టవచ్చుకదా? అవి
కో భేదం ఏమున్నది? వాటంతట అవి మనల్ని
న్సుకు చాలా తాపం కలిగిస్తాయి. వాటిని
ంతో మనఃశాంతీ, సుఖమూ లభిస్తాయి. 272.

తతు శలభస్తీవ్రదహనే
డీశయుతమశ్నాతు పిశితమ్.
ుహ విపజ్జాలజటిలాన్
నహహా! గహనో మోహమహిమా. (భ.) 273.

యక మిడత నిప్పులో పడిం దంటే బాగానే
కూడా తెలియకపోవడం చేత గాలంతో కలిసి
మ్రింగవచ్చు. మనం ఎన్నో ఆపదలతో కలిసి
కూడా ఈ కామాలను విడిచిపెట్టలేకుండా
మోహం మహిమ ఎంత గొప్పది? 273.

వయమపి చ గిరామీశ్మహే యావదర్థం
్యపశమనవిధావక్షయం పాటవం నః.
మతిమలహతయే మామపి శ్రోతుకామా
కేత్త్వయి మమ నితరామేవ రాజన్ననాస్థా (భ.)

టున్నాడు) నీవు ధనానికి అధిగారివి, మేము
కు)వాటి అర్థాలకే అధికారులం. నీవు శూరుడ
్వాన్ని శాంతింపచేయడంలో మా నేర్పు చాలా
నిన్ను సేవిస్తూ ఉంటారు. బుద్ధిలోని మాలి
వడం కోసం మా మాటలు వినదలచుకొన్న
ు. నీకు ఈ నా విషయంలో అనాదరం అయితే,

ఓ! రాజా! మాకు కూడా నీ విషయంలో పూర్తిగా అనాదరమే. 274.

శ్లో. అశీమహి వయం భిక్షామాశావాసో వసీమహి
శయీమహి మహీపృష్ఠే కుర్వీమహి కిమీశ్వరైః. (భ) 275.

తా. మేం భిక్షాన్నం తింటాం. ఆకాశవస్త్రాన్ని ధరిస్తాం. నేలమీద పండు కుంటాం. మాకు ప్రభువులతో (ధనికులతో) ఏం పని? 275.

శ్లో. అగ్రే గీతం సరసకవయః పార్శ్వయోర్దాక్షిణాత్యాః
పశ్చాల్లీలావలయరణితం చామరగ్రాహిణీనామ్.
యద్యస్త్యేవం కురు భవరసాస్వాదనే లమ్పటత్వం
నో చేచ్చేతః ప్రవిశ సహసా నిర్వికల్పే సమాధౌ. (భ) 276

తా. ముందు గాయకులు; రెండు ప్రక్కల దాక్షిణాత్యులైన సరసకవులు; వెనక్కాల చామరాలు వీచే స్త్రీల విలాసపూర్వకమైన వలయధ్వని - ఇవన్నీ ఉంటేనే, ఓ! మనస్సా! సంసారసౌఖ్యం ఆస్వాదించడా నికి ఆసక్తి చూపు. ఇవి లేకపోతే వెంటనే నిర్వికల్పసమాధిలోనికి (ఆత్మధ్యానంలోనికి) వెళ్లిపో. 276.

శ్లో. అనిత్యాః శత్రవో బాహ్యా విప్రకృష్టాశ్చ తే యతః
అతః సోఽభ్యన్తరాన్నిత్యాన్ షట్ పూర్వమజయద్రిపూన్. (రఘు)

తా. బైట ఉండే శత్రువులు అనిత్యులు, అనగా ఈ వేళ శత్రువైన వాడు రేపు మిత్రుడు కావచ్చు. అంతే కాకుండా వాళ్లు దూరంగా ఉంటారు. అందుచేత అతిథిమహరాజు ముందు తనలో ఉన్న కామ-క్రోధ-లోభ-మోహ-మద- మాత్సర్యము లనే శత్రువులను జయించాడు. 277.

శ్లో. అహమేవ మతో మహీపతేరితి సర్వః ప్రకృతిష్వచిన్తయత్
ఉదధేరివ నిమ్నగాశతేష్వభవన్నాస్య విమాననా క్వచిత్.(రఘు). 278.

తా. అజమహరాజు పాలనలో ప్రజలందరూ ఎవరిమట్టుకు వాళ్లు నేనం టేనే రాజుకు ఇష్టం అనుకొనేవాళ్లట. ఎన్ని నదులు వచ్చి కలిసినా సముద్రానికి వాటిమీద అనాదరం ఉండనట్లు అజమహరాజుకు కూడా ఎవరివిషయంలోనూ అనాదరం ఉండేది కాదు. 278.

శ్లో. అకించనః సన్ ప్రభవః స సమ్పదాం
త్రిలోకనాథః పితృసద్మగోచరః.
స భీమరూపః శివ ఇత్యుదీర్యతే
న సన్తి యాథార్థ్యవిదః పినాకినః. (కుమా) 279.

తా. శివుడు అకించనుడు, ఏమీ లేనివాడు; అయితే అందరికీ ఐశ్వర్యం ఆయనే ఇవ్వాలి. శ్మశానాలలో ఉంటాడు; కాని మూడు లోకాలకీ ప్రభువు. ఆయన రూపం భయంకరంగా ఉంటుంది, కాని ఆయన్ని శివుడు (మంగళప్రదుడు) అంటారు. మహేశ్వరుని యథార్థస్వరూపం తెలిసినవాళ్లెవరూ లేరు. 279.

శ్లో. అపమేఘోదయం వర్షమదృష్టకుసుమం ఫలమ్
అతర్కితోపపన్నం వో దర్శనం ప్రతిభాతి మే. (కుమా) 280.

తా. నాకు అనుకోకుండా లభించిన ఈః మీ దర్శనం మేఘం లేని వర్షం లాగా,పువ్వు లేని పండులాగా కనబడుతూన్నది. 280.

శ్లో. అర్థం సప్రతిబన్ధం ప్రభురధిగన్తుం సహాయవానేవ
దృశ్యం తమసి న పశ్యతి దీపేన వినా సచక్షురపి. (మాళవికా) 281

తా. సహాయవంతుడే ప్రతిబంధకాలున్న కార్యాన్ని సాధించ కలుగుతాడ కళ్లు ఉన్నవాడుకూడా చీకట్లో ఉన్న వస్తువుని దీపం లేకుండా చూః లేడుకదా? 281.

శ్లో. అప్యాకరసముత్పన్నో రత్నజాతిపురస్కృతః
జాతరూపేణ కల్యాణి మణిః సంయోగమర్హతి. (మాలవికా) 282.

తా. ఓ! కల్యాణీ! రత్నాల గనిలోనే పుట్టినా, రత్నాలజాతిలో శ్రేష్ఠమే అయినా మాణిక్యం బంగారంతో కలిస్తేనే గాని దానికి శోభ ఉండదు.

శ్లో. అహన్యహన్యాత్మన ఏవ తావద్ జ్ఞాతుం ప్రమాదస్ఖలితం న శక్యమ్
ప్రజాసు కః కేన పథా ప్రయాతీత్యశేషతో వేదితుమస్తి శక్తిః.
(శాంకుంతలం) 283

తా. ప్రతిరోజూ తనలో ఏ లోపాలు ఉన్నయో తెలుసుకోవడమే చాలా

కష్టం. అలాంటప్పుడు ప్రజలలో ఎవరు ఏ విధంగా ప్రవర్తిస్తున్నారో తెలిసికోవడానికి ఎవరికి సామర్థ్యం ఉంది? 283.

శ్లో. అర్థమనర్థం భావయ నిత్యం నాస్తి తతః సుఖలేశః సత్యమ్
పుత్రాదపి ధనభాజాం భీతిః సర్వత్రైషా విహితా రీతిః.
(భజగోవిందస్తోత్రం) 284.

తా. అర్థం (ధనం) సర్వానర్థాలకీ మూలం. దానినుంచి ఏమాత్రమూ సుఖంలేదు. ఇది నిజం. ఈ విషయం ఎల్లప్పుడూ జ్ఞాపకం ఉంచుకో. ధనవంతులకి పుత్రుణ్ణించి కూడా భయమే. ఈ పద్ధతి అంతటా ఉంది.

శ్లో. అధనస్యేవ దాతృత్వం క్లీబస్యేవాస్త్రకౌశలమ్
అజ్ఞస్యేవ ప్రగల్భత్వమకవేః శాస్త్రకౌశలమ్. (భామహుడు) 285.

తా. కవి కానివాని శాస్త్రజ్ఞానం దరిద్రుని దాతృత్వం వంటిది; నపుంసకుని ఆయుధనైపుణ్యం వంటిది. తెలివితక్కువ వాని వాక్చాతుర్యం వంటిది. 285.

శ్లో. అభియుక్తం బలవతా దుర్బలం హీనసాధనమ్
హృతస్వం కామినం చోరమావిశన్తి ప్రజాగరాః. (మహాభారతము) 286.

తా. బలవంతునిచేత ఆక్రమింపబడిన సాధనములు లేని దుర్బలునికీ, ధనం పోగొట్టుకొన్నవానికీ, కాముకునికీ, దొంగకూ నిద్ర రాదు. 286.

శ్లో. అశ్రుతశ్చ సమున్నద్ధో దరిద్రశ్చ మహామనాః
అర్థాంశ్చాకర్మణా ప్రేప్సుర్మూఢ ఇత్యుచ్యతే బుధైః. (మ.భా.) 287.

తా. చదువు లేకపోయినా గర్వపడేవాడు, పెద్ద ఎత్తులు వేసే దరిద్రుడూ, కాని పద్ధతిలో కార్యాలు సాధించాలని కోరుకొనేవాడూ మూఢు డని పండితు లంటారు. 287.

శ్లో. అకామాన్ కామయతి యః కామయానాన్ పరిత్యజేత్
బలవన్తం చ యో ద్వేష్టి తమాహుర్మూఢచేతసమ్ .(మ.భా.) 289.

తా. తనమీద స్నేహం ఉన్న వాళ్ళతో స్నేహంగా ఉండనివాడూ, స్నేహం లేనివాళ్లతో స్నేహంగా ఉండేవాడూ, బలవంతునితో విరోధం పెట్టుకొన్నవాడూ మూఢబుద్ధి అని అంటారు. 289.

శ్లో. అమిత్రం కురుతే మిత్రం మిత్రం ద్వేష్టి హినస్తి చ
కర్మ చారభతే దుష్టం తమాహుర్మూఢచేతసమ్. (మ.భా.) 290.

తా. శత్రువుతో మైత్రి చేసేవాడూ, మిత్రుణ్ణి ద్వేషించి హింసించేవాడూ, చెడ్డపనులుప్రారంభించేవాడూ మూఢు డని అంటారు. 290.

శ్లో. అనాహూతః ప్రవిశతి అపృష్టో బహు భాషతే
అవిశ్వస్తే విశ్వసితి మూఢచేతా నరాధమః (మ.భా.) 291.

తా. మూఢబుద్ధియైన నరాధముడు పిలువకుండా లోపలికి వెడతాడు. అడక్కపోయినా ఎక్కువ మాటలాడతాడు. తనను విశ్వసించనివాణ్ణి విశ్వసిస్తాడు. 291.

శ్లో. అశిష్యం శాస్తి యో రాజన్ యశ్చ శూన్యముపాసతే
కదర్యం భజతే యశ్చ తమాహుర్మూఢచేతసమ్. (మ.భా.) 292.

తా. ఎవడు ఉపదేశించతగనివానికి ఉపదేశిస్తాడో, శూన్యాన్ని ఉపాసిస్తాడో లోభిని సేవిస్తాడో వాడు మూఢుడు అని అంటారు. 292.

శ్లో. అష్టౌ గుణాః పురుషం దీపయన్తి
ప్రజ్ఞా చ కౌల్యం చ దమః శ్రుతం చ.
పరాక్రమశ్చాబహుభాషితా చ
దానం యథాశక్తి కృతజ్ఞతా చ (మ.భా.) 293.

తా. బుద్ధి, ఉత్తమవంశం, ఇంద్రియనిగ్రహం, శాస్త్రజ్ఞానం, పరాక్రమం, ఎక్కువగా మాటలాడకుండా ఉండడం, యథాశక్తిగా దానం చెయ్యడం, కృతజ్ఞత - ఈ ఎనిమిది గుణాలూ పురుషుణ్ణి ప్రకాశింపచేస్తాయి.

శ్లో. అనర్థకం విప్రవాసం గృహేభ్యః
పాపైః సన్ధిం పరదారాభిమర్శమ్.
దమ్భం స్తైన్యం పైశునం మద్యపానం
న సేవతే యశ్చ సుఖీ సదైవ. (మ.భా.) 294.

తా. పని లేకుండా ఇల్లు విడచి ప్రవాసానికి వెళ్లడం, పాపాత్ములతో స్నేహం పరభార్యాసంబంధం, డాంబికం, దొంగతనం, చాడీలు చెప్పడం, మద పానం వీటిని చేయని వాడు ఎల్లప్పుడూ సుఖంగా ఉంటాడు.

శ్లో. అనుబన్ధానవేక్షేత సానుబన్ధేషు కర్మసు
సంప్రధార్య చ కుర్వీత న వేగేన సమాచరేత్ (మ.భా.) 295.

తా. ఇతరములైన పనులతో సంబంధం ఉన్న పనుల విషయంలో ఆ సంబంధించిన పనులను కూడా చక్కపెట్టుకొని బాగా నిర్ణయించుకొని పనులు చెయ్యాలి. తొందరగా చెయ్యకూడదు. 295.

శ్లో. అథ సంత్యజతో ధర్మమధర్మం చానుతిష్ఠతః
ప్రతిసంవేష్టతే భూమిరగ్నౌ చర్మాహితం యథా. (మ.భా.) 296.

తా. ధర్మాన్ని విడచి అధర్మం ఆచరించేవాని విషయంలో భూమి, నిప్పు మీద వేసిన చర్మ వలె, ఎదురు చుట్టుకొని వస్తుంది. 296.

శ్లో. అప్యున్మత్తాత్ ప్రలపతో బాలాచ్చ పరిజల్పతః
సర్వతః సారమాదద్యాదశ్మభ్య ఇవ కాఞ్చనమ్. (మ.భా.) 297.

తా. పిచ్చివాడినుండి అయినా పేలుచున్నవానినుండి అయినా, ఏదో మాట లాడుతున్న బాలునినుండి అయినా, అందరినుండీ కూడా రాళ్లనుండి బంగారం తీసికొన్నట్లు, సారం గ్రహించాలి. 297.

శ్లో. అసన్తోభ్యర్థితాః సద్భిః క్వచిత్కార్యే కదాచన
మన్యన్తే సన్తమాత్మానమసన్తమపి విశ్రుతమ్ (మ.భా.) 298.

తా. ఎప్పుడైనా సత్పురుషులు అసత్పురుషుల్ని ఏదైనా పని చేసిపెట్టమని అడిగితే వాళ్ళు తాము అసత్పురుషుల మనే విషయం ప్రసిద్ధంగా తెలిసినా, సత్పురుషులం అనుకొంటారు. 298.

శ్లో. అవృత్తిర్భయమన్త్యానాం మధ్యానాం మరణాద్భయమ్
ఉత్తమానాం తు మర్త్యానామవమానాత్ పరం భయమ్. (మ.భా.)

తా. తమకు వృత్తి ఎక్కడ లేకుండా పోతుందో అని భయపడతారు సామాన్యులు. మధ్యములు మరణానికి భయపడతారు. ఉత్తములు అవమానానికి చాలా భయపడతారు. 299.

శ్లో. అనర్థమర్థతః పశ్యన్నర్థం చైవాప్యనర్థతః
ఇంద్రియైరజితైర్బాలః సుదుఃఖం మన్యతే సుఖమ్. (మ.భా.) 300.

తా. ఇంద్రియాలు వశంలో ఉంచుకోలేని మూఢుడు అనర్థకరమైన దానిని

మంచిదానిని గాను, మంచిదాన్ని అనర్థకరంగాను, దుఃఖాన్ని సుఖం గాను భావిస్తాడు. 300.

శ్లో. అనసూయార్జవం శౌచం సంతోషః ప్రియకారితా
దమః సత్యమనాయాసో న భవన్తి దురాత్మనామ్. (మ.భా.) 301.

తా. అసూయ లేకపోవడం, ఋజుత్వం, శుచిత్వం (integrity) సంతృప్తి, ప్రియంగా మాటలాడడం, ఇంద్రియనిగ్రహం, సత్యం, వృథాగా శ్రమ పడకపోవడం అనే గుణాలు దుష్టులలో ఉండవు. 301.

శ్లో. అభ్యావహతి కల్యాణం వివిధం వాక్సుభాషితా
సైవ దుర్భాషితా రాజన్ననర్థాయోపపద్యతే. (మ.భా.) 302.

తా. రాజా! మాటలను సరిగా ఉపయోగించుకొంటే అది అనేకవిధాలైన కల్యాణాలు ఇస్తుంది. దానినే సరిగా వాడుకోకపోతే అనర్థాన్ని కలిగిస్తుంది. 302.

శ్లో. అతివాదం న ప్రవదేన్నవాదయేద్
యోనాహతః ప్రతి హన్యాన్న ఘాతయేత్.
హన్తుం చ యో నేచ్ఛతి పాపకం వై
తస్మై దేవాః స్పృహయన్త్యాగతాయ. (మ.భా.) 303.

తా. ఎవడు ఇతరులను ఎవరినీ చెడ్డమాటలు అనడో, మరొకరిచేత అనిపించడో, ఇతరులు తనను పీడించినా వాళ్లను పీడించడో, మరొకరిచేత పీడింపచేయడో, పాపాత్ముణ్ణి కూడా చంపాలని అనుకోడో అలాంటి వాని రాకకోసం దేవతలు నిరీక్షిస్తూ ఉంటారు. 303.

శ్లో. అవ్యాహృతం వ్యాహృతాచ్ఛ్రేయ ఆహుః
సత్యం వదేద్ వ్యాహృతం తద్ ద్వితీయమ్.
ప్రియం వదేత్ వ్యాహృతం తత్తృతీయం
ధర్మం వదేద్ వ్యాహృతం తచ్చతుర్థమ్. (మ.భా.) 304.

తా. ఏదో ఒకటి మాటలాడడం కంటే మౌనంగా ఉండడం మంచి దని అంటారు. సత్యం మాత్రమే పలుకుతే అది రెండవది, (మౌనంకంటే మంచిది). ప్రియమైన సత్యం పలకడం మూడవది. (కేవలసత్యం కంటే మంచిది.) ధర్మంకూడ అయితే అది నాల్గవది. అన్నింటి

కన్నా మంచిది. 304.

శ్లో. అనిజ్యయా కువివాహైర్వేదస్యోత్సాదనేన చ
కులాన్యకులతాం యాన్తి ధర్మస్యాతిక్రమేణ చ. (మ.భా.) 305.

తా. యజ్ఞాలు చేయకపోయినా, చెడ్డ వివాహాలు చేసుకొన్నా, వేదాన్ని పరిత్యజించినా, ధర్మాన్ని అతిక్రమించినా కులాలు చెడిపోతాయి. 305.

శ్లో. అకస్మాదేవ కుప్యన్తి ప్రసీదన్త్యనిమిత్తతః
శీలమేత దసాధూనామభ్రం పారిప్లవం యథా (మ.భా.) 306.

తా. నిష్కారణంగా కోపిస్తారు. ఏకారణం లేకుండానే ప్రసన్ను లవుతారు. ఇది అసాధువుల శీలం; మేఘం వలె చంచలమైనది. 306.

శ్లో. అనవాప్యం చ శోకేన శరీరం చోపతప్యతే
అమిత్రాశ్చ ప్రహృష్యన్తి మా స్మ శోకే మతిం కృథాః. (మ.భా.) 307.

తా. శోకిస్తే ఏదీ లభించదు. శరీరం అనవసరంగా బాధ చెందుతుంది. నీ శత్రువులకు సంతోషం కలిగించినవాడవు అవుతావు. అందుచేత శోకించవద్దు. 307.

శ్లో. అథ యే సహితా వృక్షాః సంఘశః సుప్రతిష్ఠితాః
తే హి శీఘ్రతమాన్ వాతాన్ సహన్తేఽన్యోన్యసంశ్రయాత్. (మ.భా.)

తా. ఒంటరిగా ఉన్న చెట్టు వలె కాకుండా గుంపులుగా కలిసి స్థిరంగా ఉన్న చెట్లు పరస్పరమూ ఆశ్రయించి ఉండడం చేత చాలా వేగంగా గల వాయువులకు కూడా తట్టుకొంటాయి. 308.

శ్లో. అన్యోన్యసముపష్టమ్భాదన్యోన్యాపాశ్రయేణ చ
జ్ఞాతయః సంప్రవర్ధన్తే సరసీవోత్పలాన్యుత. (మ.భా.) 309.

తా. ఒకరి కొకరు దాపుగా ఉండడం చేత, ఒకరినొకరు ఆశ్రయించడం చేత జ్ఞాతులు, సరస్సులో ఉన్న కలవల వలె, వృద్ధి పొందుతారు.

శ్లో. అతిమానోఽతివాద శ్చ తథాఽత్యాగో నరాధిప
క్రోధశ్చాత్మవిధిత్సా చ మిత్రద్రోహశ్చ తాని షట్.

ఏత ఏవాసయ స్తీక్ష్ణాః కృన్తన్త్యాయూంషి దేహినామ్
ఏతాని మానవాన్ ఘ్నన్తి న మృత్యుర్భద్రమస్తు తే (మ.భా.) 310,

తా. రాజా! ఎక్కువ గర్వం, ఎక్కువగా మాటలాడడం, త్యాగం లేకపోవడం, కోపం, తన పొట్టపోషించుకోవడంలో మాత్రమే ఆసక్తి, మిత్రదోహం - ఈ ఆరే వాడియైన కత్తులు; ఇవి మానవుల ఆయుర్దాయాలను ఛేదించివేస్తాయి. మనుష్యుల్ని చంపేవి ఇవే; మృత్యువు కాదు. 310.

శ్లో. అకర్మణ్యశీలం చ మహాశనం చ
లోకద్విష్టం బహుమాయం నృశంసమ్.
అదేశకాలజ్ఞమనిష్టవేష
మేతాన్ గృహే న ప్రతివాసయేత. (మ.భా.) 312.

తా. సోమరిపోతు, తిండిపోతు, అందరికీ ద్వేషపాత్రుడు, చాల మాయలు చేసేవాడు (మోసగాడు) , క్రూరుడు, దేశకాలజ్ఞానం లేనివాడు, చెడ్డ వేషం ధరించేవాడు ఇలాంటి వాణ్ణి ఇంట్లో ఉండనీయకూడదు.312.

శ్లో. అర్థసిద్ధిం పరామిచ్ఛన్ ధర్మమేవాదితశ్చరేత్
న హి ధర్మాదపైత్యర్థః స్వర్గలోకాదివామృతమ్. (మ.భా.) 313.

తా. పూర్తిగా అర్థసిద్ధి పొందాలనుకొన్నవాడు మొదటనుంచీ ధర్మానే ఆచరించాలి. స్వర్గంలోకం నుంచి అమృతం ఎట్లు దూరం కా అట్లే అర్థం ధర్మంనుంచి దూరం కాదు.

శ్లో. అవిక్రయం లవణం పక్వమన్నం
దధి క్షీరం మధు తైలం ఘృతం చ.
తిలా మాంసం ఫలమూలాని శాకం
రక్తం వాసః సర్వగన్ధా గుడాశ్చ. (మ.భా.)

తా. ఉప్పు, సిద్ధమైన పక్వాన్నం, పెరుగు, పాలు, తేనె, తైలము, నె తిలలు, మాంసం, ఫలములు, దుంపలు, కూరలు, ఎఱ్ఱని వస్త్ర సుగంధద్రవ్యాలు, బెల్లం - వీటిని అమ్మకూడదు.

శ్లో. అరోషణో యః సమలోష్టాశ్మకాఞ్చనః
ప్రహీణశోకో గతసన్ధివిగ్రహః.
నిన్దాప్రశంసోపరతః ప్రియాప్రియే
త్యజన్నుదాసీనవదేష భిక్షుకః (మ.భా.) 315.

తా. కోపం లేనివాడు, మట్టిబెడ్డనీ బంగారాన్నీ సమంగా చూచేవాడు, శోకం లేనివాడు, సంధివిగ్రహాదులు లేనివాడు, నిందించడం కాని స్తుతి కాని చెయ్యని వాడు, ప్రియాప్రియములను విడచినవాడు, ఉదాసీనుడుగా ఉండేవాడు - ఇతడే సన్యాసి 315.

శ్లో. అపకృత్య బుద్ధిమతో దూరస్థోఽస్మీతి నాశ్వసేత్
దీర్ఘౌ బుద్ధిమతో బాహూ యాభ్యాం హింసతి హింసితః (మ.భా.) 316.

తా. బుద్ధిమంతునికి అపకారం చేసి, "అతనికి దూరంగానే ఉన్నాను కదా; భయం లేదు" అని అనుకోకూడదు. బుద్ధిమంతుని బాహువులు చాలా దీర్ఘమైనవి. అతన్ని హింసిస్తే ఎక్కడున్నా పట్టుకొని హింసించగలడు.

శ్లో. అప్రశస్తాని కార్యాణి యో మోహాదనుతిష్ఠతి
స తేషాం విపరిభ్రంశాత్ భ్రశ్యతే జీవితాదపి. (మ.భా) 317.

తా. అజ్ఞానంవల్ల అప్రశస్తమైన పనులు చేసేవాడు ఆ పనులు చెడిపోగా తన ప్రాణాలు కూడా కోల్పోతాడు. 317.

శ్లో. అనధీత్య యథా వేదాన్న విప్రః శ్రాద్ధమర్హతి
ఏవమశ్రుతషాడ్గుణ్యో న మన్త్రం శ్రోతుమర్హతి. (మ.భా) 318.

తా. వేదాధ్యయనం చేయని వానికి శ్రాద్ధానికి అధికారం లేనట్లే సంధి, విగ్రహము, యానము, ఆసనము, ద్వైధీభావము, సమాశ్రయము అనే ఆరు గుణాలు తెలియనివానికి (రాజనీతి తెలియనివానికి) రాజ్యానికి సంబంధించిన ఆలోచనలు వినే అర్హత లేదు. 318.

శ్లో. అమోఘక్రోధహర్షస్య స్వయం కృత్యాన్యవేక్షిణః
ఆత్మప్రత్యయకోశస్య వసుధైవ వసున్ధరా (మ.భా.) 319.

తా. ఎవని కోపము సంతోషము వ్యర్థం కావో, ఎవడు స్వయంగా తన పను

లన్నీ పర్యవేక్షిస్తాడో. ఎవనివద్ద ఆత్మవిశ్వాసం అనే నిధి ఉంటుందో ఆతనికి భూమి ధనాన్ని ఇస్తుంది. 319.

శ్లో. అనార్యవృత్తమప్రాజ్ఞమసూయకమధార్మికమ్
అనర్థాః క్షిప్రమాయాన్తి వాగ్దుష్టం క్రోధనం తథా (మ.భా) 320.

తా. చెడ్డ నడవడిక కలవాడు, బుద్ధిహీనుడు, అసూయాపరుడు, ధర్మ విహీనుడు, పరుషంగా మాటలాడేవాడు, కోపస్వభావుడు, శీఘ్రంగా అనర్థాల పాలవుతారు. 320.

శ్లో. అవిసంవాదనం దానం సమయస్యావ్యతిక్రమః
ఆవర్తయన్తి భూతాని సమ్యక్ ప్రణిహితా చ వాక్ (మ.భా) 321.

తా. చెప్పడంలోను చేతల్లోను తేడా లేకపోవడం, దానం, మాట తప్ప కపోవడం, జాగర్తగాపలికిన మాట ఇవి అందరూ దగ్గరకు వచ్చేటట్లు చేస్తాయి. 321.

శ్లో. అవిసంవాదకో దక్షః కృతజ్ఞో మతిమాన్ ఋజుః
అపి సఙ్క్షీణకోశోऽపి లభతే పరివారణమ్. (మ.భా.) 322.

తా. చెప్పడంలోను చేతల్లోను తేడా లేనివాడు, నేర్పరి, కృతజ్ఞుడు, బుద్ధి మంతుడు, ఋజుస్వభావం కలవాడు ఇలాంటి వానికి ధనం పోయినా సహాయం చేసేవాళ్లు లభిస్తారు. 322.

శ్లో. అసంవిభాగీ దుష్టాత్మా కృతఘ్నో నిరపత్రపః
తాదృఙ్నరాధిపో లోకే వర్జనీయో నరాధిప (మ.భా) 323.

తా. రాజా! ఇవ్వవలసినవాళ్లకి ఇవ్వనివాడు, దుష్టబుద్ధి, కృతఘ్నుడు, సిగ లేనివాడు అయిన రాజును పరిత్యజించాలి . 323.

శ్లో. అకీర్తిం వినయో హన్తి హన్త్యనర్థం పరాక్రమః
హన్తి నిత్యం క్షమా క్రోధమాచారో హన్త్యలక్షణమ్ (మ.భా) 324.

తా. వినయం అపకీర్తిని నశింపచేస్తుంది. పరాక్రమం అనర్థాలను నశింపచే స్తుంది. ఓరిమి క్రోధాన్ని నశింపచేస్తుంది. సదాచారం (మంచిప్రవర్తన) చెడులక్షణాలను నశింపచేస్తుంది. 324.

శ్లో. అవలిప్తేషు మూర్ఖేషు రౌద్రసాహసికేషు చ
తథైవాపేతధర్మేషు న మైత్రీమాచరేద్బుధః (మ.భా) 325.

తా. తెలివైనవాడు గర్వం ఉన్నవాళ్లతోను, మూర్ఖులతోను, భయంకరమైన పనులు సాహసకృత్యాలు చేసే వాళ్లతోను, ధర్మాన్ని పాటించనివాళ్లతోను స్నేహం చేయకూడదు. 325.

శ్లో. అపనీతం సునీతేన యోఽర్థం ప్రత్యానినీషతే
మతిమాస్థాయ సుదృఢాం తదకాపురుషవ్రతమ్. (మ.భా) 326.

తా. నష్టమైన ధనాన్ని దృఢమైన బుద్ధిబలం ఉపయోగించి తిరిగి సంపాదించడానికి ప్రయత్నించడం అనేది ఉత్తమపురుషుల వ్రతం. 326.

శ్లో. అనిర్వేదః శ్రియో మూలం లాభస్య చ శుభస్య చ
మహాన్ భవత్యనిర్విణ్ణః సుఖం చానన్త్యమశ్నుతే (మ.భా) 327.

తా. నిరుత్సాహం చెందకుండా ఉండడం ఐశ్వర్యానికి మూలం. లాభానికీ, శుభానికి కూడ మూలం. నిరుత్సాహం చెందనివాడు గొప్పవాడవుతాడు. అనంతమైన సుఖాన్ని పొందుతాడు. 327.

శ్లో. అత్యార్యమతిదాతారమతిశూరమతివ్రతమ్
ప్రజ్ఞాభిమానినం చైవ శ్రీర్భయాన్నోపసర్పతి. (మ.భా) 328.

తా. అతిగా మంచిగా ఉన్నవాణ్ణో, అతిగా దానాలు చేసేవాణ్ణో, ఎక్కువ శౌర్యం చూపేవాణ్ణో, ఎక్కువగా వ్రతాలు నియమాలు ఆచరించేవాణ్ణో, తెలివైనవాడననే గర్వం కలవాణ్ణో చూచి భయపడి లక్ష్మి దరికి చేరదు.

శ్లో. అగ్నిహోత్రఫలా వేదాః శీలవృత్తఫలం శ్రుతమ్
రతిపుత్రఫలా నారీ దత్తభుక్తఫలం ధనమ్. (మ.భా.) 329.

తా. వేదాలు చదువుకున్నందుకు ప్రయోజనం కర్మకాండ ఆచరించడం. చదువుకున్నందుకు ప్రయోజనం మంచి శీలము, నడవడిక అలవరచుకోవడం. స్త్రీని వివాహమాడినందుకు ప్రయోజనం ఆనందాన్ని, సంతానాన్ని పొందడం. ధనం ఉన్నందుకు ప్రయోజనం దానం చెయ్యడం, తాను అనుభవించడమూను. 329.

శ్లో. అధర్మోపార్జితైర్విత్తైర్యః కరోత్యౌర్ధ్వదేహికమ్
న స తస్య ఫలం ప్రేత్య భుఙ్క్తే ऽర్థస్య దురాగమాత్ (మ.భా) 330.

తా. అధర్మమార్గంలో సంపాదించిన ధనాలతో అంత్యక్రియలు చేసినా ఆ ధనం అన్యాయంగా సంపాదించిన దవడంచేత, చేసినవానికి మరణించినవానికీ కూడ ఆ ఫలం లభించదు. 330.

శ్లో. అష్టౌ తాన్యవ్రతఘ్నాని ఆపో మూలం ఫలం పయః
హవిర్బ్రాహ్మణకామ్యా చ గురోర్వచన మౌషధమ్ (మ.భా.) 331.

తా. ఉదకం, దుంప, ఫలం, పాలు, హవిస్సు, బ్రాహ్మణుని కోరిక, గురువచనం, ఔషధం - ఈ ఎనిమిదీ ఉపవాసాదివ్రతానికి భంగం కలిగించవు.

శ్లో. అక్రోధేన జయేత్ క్రోధమసాధుం సాధునా జయేత్
జయేత్కదర్యం దానేన జయేత్ సత్యేన చానృతమ్ (మ.భా) 332.

తా. ఓర్పుచేత క్రోధాన్ని జయించాలి. మంచి వ్యవహారంచేత అసత్పురుషుణ్ణి జయించాలి. లోభిని దానంచేత జయించాలి. అసత్యాన్ని సత్యంచేత జయించాలి. 332.

శ్లో. అభివాదనశీలస్య నిత్యం వృద్ధోపసేవినః
చత్వారి సంప్రవర్ధన్తే కీర్తిరాయుర్యశో బలమ్. (మ.భా). 333.

తా. పెద్దలకు నమస్కారం చేస్తూ నిత్యమూ పెద్దల సహవాసం చేసేవానికి కీర్తి, ఆయుర్దాయము, యశస్సు, బలము- ఈ నాలుగూ వృద్ధి పొందుతాయి. 333

శ్లో. అతిక్లేశేన యేऽర్థాః స్యుర్ధర్మస్యాతిక్రమేణ వా
అరేర్వా ప్రణిపాతేన మా స్మ తేషు మనః కృథాః (మ.భా.) 334

తా. చాలా శ్రమపడడం చేత గాని, ధర్మమార్గాన్ని ఉల్లంఘించడంచేత గాని, శత్రువుకు నమస్కరించడం (లొంగిపోవడం) చేత గాని లభించే ధనం కోసం ఆశపడకు. 334

శ్లో. అవిద్యః పురుషః శోచ్యః శోచ్యం మైథునమప్రజమ్
నిరాహారాః ప్రజాః శోచ్యాః శోచ్యం రాష్ట్రమరాజకమ్ (మ.భా.) 335

తా. చదువు లేనివాడు, సంతానం లేని దాంపత్యము, ఆహారం లేని ప్రజలు, రాజు లేని రాజ్యమూ శోచనీయములు (చూచి జాలిపడవలసినవి).335

శ్లో. అధ్వా జరా దేహవతాం పర్వతానాం జలం జరా
అసమ్భోగో జరా స్త్రీణాం వాక్శల్యం మనసో జరా. (మ.భా.) 336

తా. ప్రాణులకు మార్గం జర (ముసలితనం). పర్వతాలకి నీరు జర. స్త్రీలకి అసంభోగం జర. మనస్సుకు పరుషవాక్కు జర. 336

శ్లో. అనామ్నాయమలా వేదా బ్రాహ్మణస్యావ్రతం మలమ్
మలం పృథివ్యా బాహ్లీకాః పురుషస్యానృతం మలమ్.
కౌతూహలమలా సాధ్వీ విప్రవాసమలాః స్త్రియః (మ.భా.) 337

తా. వేదాలకు నిత్యాధ్యయనం చేయకపోవడం మలం. విధించిన నియమాలు పాటించకపోవడం బ్రాహ్మణునికి మలం. భూమికి బాహ్లికదేశం మలం. పురుషునికి అసత్యం మలం. పతివ్రతకు హాసపరిహాసాదులయందు ఆసక్తి మలం. స్త్రీలకి భర్తకు దూరంగా ఉండడం మలం.

శ్లో. అనృతే చ సముత్కర్షో రాజగామి చ పైశునమ్,
గురోశ్చాలీకనిర్బన్ధః సమాని బ్రహ్మహత్యయా (మ.భా.) 338

తా. అత్యధికంగా అసత్యం పలకడం, రాజువరకూ వెళ్ళే చాడీలు చెప్పడం, పూజ్యులతో ఎక్కువ పట్టుదల వహించడం ఇవి బ్రహ్మహత్యతో సమానమైన పాపాలు. 338

శ్లో. అసూయైకపదం మృత్యురతివాదః శ్రియో వధః
అశుశ్రూషా త్వరా శ్లాఘా విద్యాయాః శత్రవస్త్రయః. (మ.భా) 339

తా. అసూయ (గుణాలను దోషాలుగా చిత్రించే స్వభావం) సాక్షాత్తు మృత్యువు. ఇతరులను నిందించడం లక్ష్మిని చంపడమే. గురువు నుండి విషయాలు వినాలనే కోరిక లేకపోవడం, తొందర, ఆత్మశ్లాఘ- ఈ మూడూ విద్యకు శత్రువులు. 339

శ్లో. అన్యో ధనం ప్రేతగతస్య భుఙ్క్తే
వయాంసి చాగ్నిశ్చ శరీరధాతూన్.

ద్వాభ్యామయం సహ గచ్ఛత్యముత్ర
పుణ్యేన పాపేన చ వేష్ట్యమానః. (మ.భా.) 340

తా. మరణించిన వాని ధనాన్ని మరొక రెవరో అనుభవిస్తారు. శరీరధాతువుల్ని పక్షులు గాని, అగ్ని కాని తింటుంది. వీడు పుణ్యం, పాపం ఈ రెండింటితో మాత్రమే వెడతాడు. 340

శ్లో. అగ్నిప్రాస్తం తు పురుషం కర్మాన్వేతి స్వయం కృతమ్
తస్మాత్తు పురుషో యత్నాద్ ధర్మం సంచినుయాచ్ఛనైః.(మ.భా.)

తా. అగ్నిలో పడవేసిన పురుషునితో వాడు చేసుకొన్న కర్మమాత్రమే వెడుతుంది. అందుచేత మానవుడు మెల్ల మెల్లగా (కొంచెకొంచెము) ప్రయత్నపూర్వకంగా ధర్మం ప్రోగుచేసుకోవాలి. 341

శ్లో. అసితం చార్తిమన్తం చ సునీథం చాపి యః స్మరేత్
దివా వా యది వా రాత్రౌ నాస్య సర్పభయం భవేత్. (మ.భా.) 342

తా. అసితుణ్ణీ, అర్తిమంతుణ్ణీ. సునీథుణ్ణీ స్మరించిన వానికి రాత్రి కాని, పగలు కాని సర్పభయం ఉండదు. 342

శ్లో. అర్ధం భార్యా మనుష్యస్య భార్యా శ్రేష్ఠతమః సఖా,
భార్యా మూలం త్రివర్గస్య భార్యా మూలం తరిష్యతః. (మ.భా.) 343

తా. భార్య మనుష్యుని సగము భాగము. భార్య అతి శ్రేష్ఠమైన మిత్రుడు. ధర్మార్థకామాలకు మూడింటికీ భార్యయే మూలం. తరించదలచుకొన్నవానికి భార్యయే మూలం. 343

శ్లో. అతీవ రూపసంపన్నో న కంచిదవమన్యతే,
అతీవ జల్పన్ దుర్వాచో భవతీహ విహేఠకః. (మ.భా.) 344

తా. మంచి సౌందర్యం ఉన్నవాడు ఎవ్వరినీ అవమానించడు. ఎక్కువగా చెడ్డ మాటలు మాట్లాడేవాడు ఇతరులను నొప్పిస్తాడు. 344

శ్లో. అతిక్రాన్తసుఖాః కాలాః పర్యుపస్థితదారుణాః
శ్వః శ్వః పాపీయదివసాః పృథివీ గతయౌవనా. (మ.భా.) 345

తా. (ఇవి వ్యాసుడు పాండురాజు మరణించిన తరువాత తల్లితో అన్న

మాటలు). కాలాలలో (కాలంలో) సుఖం దూరం అయిపోయింది. దారుణమైన రోజులు వచ్చాయి. రేపు రేపు వచ్చే రోజులు ఇంకా చాల చెడ్డగా ఉండబోతున్నాయి. ఈ పృథివి యౌవనాన్ని కోల్పోయింది. 345

శ్లో. అఞ్జలిః శపథః సాన్త్వం శిరసా పాదవన్దనమ్
ఆశాకరణమిత్యేవం కర్తవ్యం భూతిమిచ్ఛతా. (మ.భా.) 346.

తా. అభివృద్ధి పొందాలని కోరేవాడు చేతులు జోడించి నమస్కరిస్తూ ఉండాలి. సమయానుసారంగా ఒట్టు పెట్టడం, బ్రతిమాలుకోవడం, తలతో పాదాభివందనం చెయ్యడం, ఆశను చూపిస్తూ ఉండడం చేస్తూ ఉండాలి.

శ్లో. అస్తి నాన్తో పిపాసాయాః సంతోషః పరమం సుఖమ్
తస్మాత్ సంతోషమేవేహ పరం పశ్యన్తి పణ్డితాః (మ.భా.) 347.

తా. ఆశకు అంతం లేదు. సంతోషం పరమసుఖాన్ని ఇస్తుంది. అందుచేత పండితులు సంతోషమే చాలా మంచిదని చెపుతారు. 347.

శ్లో. అనిత్యం యౌవనం రూపం జీవితం రత్నసంచయః
ఐశ్వర్యం ప్రియసంవాసో గృధ్యేత్తత్ర న పణ్డితః (మ.భా.) 348.

తా. యౌవనము, రూపము, జీవితము, మంచివస్తువులను పోగుచేసికోవడము, ఐశ్వర్యము, ప్రియులతో కలిసి ఉండడము ఇవన్నీ అనిత్యాలు. తెలివైనవాడు వీటిమీద ఆసక్తి చూపకూడదు. 348.

శ్లో. అహో బత మహత్కష్టం విపరీతమిదం జగత్
యేనాపత్రపతే సాధురసాధుస్తేన తుష్యతి (మ.భా.) 349.

తా. ఆహా! ఎంత కష్టము! ఈ జగత్తులోని వ్యవహారం అంతా విపరీతంగా ఉంటుంది. సత్పురుషుడు దేనికైతే సిగ్గుపడతాడో దానికే దుర్జనుడు సంతోషిస్తాడు. 349.

శ్లో. అర్థేన తు సమో నార్థో యత్ర లభ్యేత నోదయః
న తత్ర విపణః కార్యః ఖరకణ్డూయనం హి తత్ (మ.భా.) 350.

తా. ఏ ధనం వ్యయం చేయడం చేత అభివృద్ధి లభించదో ఆ ధనం ధనం కాదు. ధనంతో అట్లాంటి వ్యాపారం చేయకూడదు. అది గాడిదను గోకడం వంటిది. 350.

శ్లో. అష్టమే ద్వాదశే వాపి శాకం యః పచతే గృహే
కుమిత్రాణ్యనపాశ్రిత్య కిం వై సుఖతరం తతః(మ.భా.) 351.

తా. చెడ్డవారి సహవాసం చేయకుండగా ఎనిమిది రోజుల కొకసారి. లేదా పన్నెండు రోజుల కొకసారి ఇంట్లో కూరవండుకో గలిగితే అంతకంటే సుఖం ఏమున్నది? 351.

శ్లో. అపి శాకం పచానస్య సుఖం వై మఘవన్ గృహే
అర్జితం స్వేన వీర్యేణ నాప్యపాశ్రిత్య కం చన (మ.భా.) 352.

తా. దేవేంద్రా! ఎవరినీ ఆశ్రయించకుండగా తాను శ్రమపడి సంపాదించుకొన్న ఆకుకూర తన ఇంట్లో వండుకుని తిన్నా అది సుఖమే.

శ్లో. అకీర్తిః కీర్త్యతే లోకే యస్య భూతస్య కస్య చిత్
స పతత్యధమాన్ లోకాన్ యావచ్ఛబ్దః ప్రకీర్త్యతే (మ.భా.) 353.

తా. ఎవరిని గూర్చి నలుగురూ లోకంలో చెడ్డగా చెప్పుకుంటారో అతడు ఆ చెడ్డ పేరు లోకంలో ఉన్నంతవరకు అధమలోకాలలో పడిపోతాడు.

శ్లో. అగ్నిహోత్రం వనే వాసః శరీరపరిశోషణమ్
సర్వాణ్యేతాని మిథ్యా స్యుర్యది భావో న నిర్మలః (మ.భా.) 354.

తా. భావం నిర్మలంగా ఉండకపోతే, అగ్నిహోత్రం చెయ్యడమూ, వనంలో నివాసమూ, శరీరాన్నిశోషింపచేసుకోవడమూ ఇవన్నీ వ్యర్థం అవుతాయి.

శ్లో. అనుకూలం తథా వచ్మి విప్రియం పరివర్జయే
అధర్మేణాపి సంయుక్తం ప్రియమాభ్యాం కరోమ్యహమ్(మ.భా.) 355.

తా. (తాను తలిదండ్రుల సేవ ఎలా చేస్తున్నాడో ధర్మవ్యాధుడు చెప్తున్న మాటలు) ఎల్లప్పుడు నా తల్లిదండ్రులకు అనుకూలమైన మాటలే చెప్తాను. అప్రియాన్ని పరిహరిస్తాను. ధర్మ సంమతం కాకపోయినా వీరికి ప్రియమైనదానినే చేస్తాను. 355.

శ్లో. అప్రకీర్ణేన్ద్రియం దాన్తం శుచిం నిత్యమతన్ద్రితమ్.
అస్తికం శ్రద్దధానం చ వర్జయన్తి సదా గ్రహాః (మ.భా.) 356.

తా. ఇంద్రియాల వ్యాకులత్వం లేకుడా ఉన్నవాడు, ఇంద్రియాలను నిగ్రహించుకొన్నవాడు, పరిశుద్ధుడు, సోమరితనం లేనివాడు, ఆస్తికుడు, శ్రద్ధావంతుడు, ఇలాంటి వాని దగ్గరకి దుష్ట గ్రహాలు ఎన్నడు రావు.

శ్లో. అర్థానాం చ పునర్ద్వైధే పునర్భవతి సంశయః
అన్యథా చిన్తితో హ్యర్థః పునర్భవతి సోऽన్యథా (మ.భా.) 358

తా. ప్రతి కార్యానికి రెండు పక్షాలు ఉండడంచేత సంశయం కలుగుతూనే ఉంటుంది. మనం ఒకవిధంగా ఆలోచిస్తే జరిగేది మరొకవిధంగా జరుగుతూ ఉంటుంది. 358.

శ్లో. అధనాద్ధి నివర్తన్తే జ్ఞాతయః సుహృదో ద్విజాః
అపుష్పాదఫలాద్ వృక్షాద్ యథా కృష్ణ పతత్త్రిణః (మ.భా.) 359.

తా. కృష్ణా! పుష్పాలు ఫలాలు లేని చెట్టును విడిచి పక్షులు దూరంగా వెళ్లిపోయి నట్లు జ్ఞాతులు, మిత్రులు, బ్రాహ్మణులు ధనం లేనివాణ్ణి విడిచి వెళ్లిపోతారు. 359.

శ్లో. అధర్మః క్షత్రియస్యైష యద్ వ్యాధిమరణం గృహే
యదయోనిధనం యాతి సోऽస్య ధర్మః సనాతనః (మ.భా.) 360.

తా. క్షత్రియుడు ఇంట్లో రోగాలతో పీక్కొని మరణించడం అధర్మం. యుద్ధంలో (ఇనుప) ఆయుధాల దెబ్బలకు చావడం అనేది అతనికి విధించిన సనాతనధర్మం. 360.

శ్లో. అయుధ్యమానో మ్రియతే యుధ్యమానశ్చ జీవతి.
కాలం ప్రాప్య మహారాజ న కశ్చిదతివర్తతే . (మ.భా.) 361.

తా. మహారాజా! కాలం సమీపిస్తే యుద్ధం చేయనివాడు కూడా మరణిస్తాడు. కాలం సమీపించనివాడు యుద్ధానికి వెళ్లినా మరణించడు. కాలాన్ని ఎవరూ దాటలేరు. 361.

శ్లో. అధర్మో ధర్మతాం యాతి స్వామీ చేద్ ధార్మికో భవేత్
స్వామినో గుణదోషాభ్యాం భృత్యాః స్యుర్నాత్రసంశయః (మ.భా.)

తా. ప్రభువు ధార్మికుడైతే అధర్మాత్ముడు ధర్మాత్ము డౌతాడు. ప్రభువు మంచి వాడైతే భృత్యులు మంచివా రవుతారు, అతడు చెడ్డవాడైతే వాళ్లూ చెడ్డవా ళ్లవుతారు, సందేహం లేదు. 362.

శ్లో. అభావాదీని భూతాని భావమధ్యాని భారత
అభావనిధనాన్యేవ తత్ర కా పరిదేవనా (మ.భా.) 363.

తా. ఈ ప్రాణులు పుట్టని క్రితం లేవు, మరణానంతరం ఉండవు. మధ్య కొంత కాలం ఉంటాయి. దీనికోసం ఏడవడం ఎందుకు? 363.

శ్లో. అవ్యక్తాదీని భూతాని వ్యక్తమధ్యాని భారత
అవ్యక్తనిధనాన్యేవ తత్ర కా పరిదేవనా. (భగవద్గీత) 364.

తా. ఈ ప్రాణులు పుట్టని క్రితం లేవు, మరణానంతరం ఉండవు. మధ్య కొంత కాలం ఉంటాయి. దీనికోసం ఏడవడం ఎందుకు? 364.

శ్లో. అభిమానకృతం కర్మ నైతత్ఫలవదుచ్యతే
త్యాగయుక్తం మహారాజ సర్వమేవ మహాఫలమ్ (మ.భా.) 365.

తా. మహారాజా! అభిమానంతో (అహంకారంతో) చేసిన కర్మ సత్ఫలాన్ని ఇవ్వదు. త్యాగబుద్ధితో చేసిన ప్రతీ కర్మా గొప్ప ఫలాన్ని ఇస్తుంది.

శ్లో. అన్ధం తమ ఇవేదం స్యాన్న ప్రాజ్ఞాయత కించన
దణ్డ శ్చేన్న భవేల్లోకే విభజన్ సాధ్వసాధునీ. (మ.భా.) 366.

తా. ఈ లోకంలో మంచి చెడ్డల్ని విభజిస్తూ దండం (దండించడం) అనేదే లేకపోయిన ట్లయితే ప్రపంచకం అంతా అంధకారబంధురం అయి ఉండేది. ఏమీ తెలిసేది కాదు. 366.

శ్లో. అనంతం బత మే విత్తం యస్య మే నాస్తి కించన
మిథిలాయాం ప్రదీప్తాయాం న మే దహ్యతి కించన (మ.భా.) 367.

తా. నాది అంటూ ఏమీ లేకపోయినా నాకు అనంతమైన ధనం ఉంది. మిథిలానగరం కాలిపోతూన్నా నా దేమీ కాలడం లేదు. (ఇది మహా జ్ఞాని అయిన జనకుడు అన్న మాటలు). 367.

శ్లో.అనర్హతే యద్దదాతి న దదాతి యదర్హతే
అర్హానర్హాపరిజ్ఞానాద్దానధర్మోఽపి దుష్కరః (మ.భా.) 368.

తా.దానం అనే ధర్మం సరిగా చేయడం కూడా కష్టమే. ఎందుచేతనంటే తగనివానికి ఇస్తూ ఉంటారు, తగినవానికి ఇవ్వరు. 368.

శ్లో.అద్రోహేణైవ భూతానాం యో ధర్మః స సతాం మతః
అద్రోహః సత్యవచనం సంవిభాగో దయా దమః. 369.
ప్రజనం స్వేషు దారేషు మార్దవం హ్రీరచాపలమ్
ఏవం ధర్మం ప్రధానేష్టం మనుః స్వాయంభువోఽబ్రవీత్. 370.

తా.ప్రాణులకు ద్రోహం చెయ్యకుండా చేసిన ధర్మమే ధర్మ మని సత్పురుషుల అభిప్రాయం. ఎవరికీ ద్రోహం చేయకపోవడం, సత్యం పలకడం, దానం, దయ, ఇంద్రియనిగ్రహం, ధర్మపత్నియందు సంతానం కనడం, మృదుత్వం, సిగ్గు (చెడ్డపనులు చేయడానికి సంకోచించడం) చపలత్వం లేకపోవడం ఇవి ప్రధానమైన ధర్మా లని స్వాయంభువమనువు చెప్పినాడు. 369, 370.

శ్లో.అకిఞ్చనాశ్చ దృశ్యన్తే పురుషాశ్చిరజీవినః
సమృద్ధే చ కులే జాతా వినశ్యన్తి పతఙ్గవత్ (మ.భా.) 371.

తా.ఏమీ లేని దరిద్రులు చిరకాలం బ్రతుకుతున్నారు. ఐశ్వర్యసమృద్ధమైన కులంలో పుట్టినవాళ్లు మిడతలల్లా చచ్చిపోతున్నారు. 371.

శ్లో.అసమర్థస్య భృత్యస్య విసర్గః స్యాదదోషవాన్
వనదాహో గవామర్థే క్రియమాణో న దూషకః (మ.భా.) 372.

తా.అసమర్థుడైన భృత్యుణ్ణి విడిచిపెట్టినా దోషం లేదు. గోవులకోసం అరణ్యాన్ని కాల్చినా దోషం లేదు. 372.

శ్లో.అక్రోధః సత్యవచనం సంవిభాగః క్షమా తథా
ప్రజనః స్వేషు దారేషు శౌచమద్రోహ ఏవ చ
ఆర్జవం భృత్యభరణం నవైతే సార్వవర్ణికాః (మ.భా.) 373.

తా.కోపం లేకపోవడం, సత్యం పలకడం, దానం, ఓర్పు, తన భార్యయందు సంతానం కనడం, శుచిత్వం (వ్యవహారంలో మోసం చేయకపోవడం),

ద్రోహం చేయకపోవడం, ఋజుత్వం, పోషించవలసిన వారిని పోషించడం ఈ తొమ్మిదీ అన్ని వర్ణాలవారూ ఆచరించవలసిన ధర్మాలు.

శ్లో. అసభ్యాః సభ్యసంకాశాః సభ్యాశ్చాసభ్యదర్శనాః
దృశ్యన్తే ద్వివిధా భావాస్తేషు యుక్తం పరీక్షణమ్. (మ.భా.) 374.

తా. అసభ్యులు సభ్యులు లాగ కనబడతారు, సభ్యులు అసభ్యులులాగ కనబడతారు. భావాలు అనేకవిధాలుగా ఉంటాయి. అందుచేత పరీక్షించడం మంచిది. 374.

శ్లో. అరుష్యన్ క్రుశ్యమానస్య సుకృతం నామ విన్దతి
దుష్కృతం చాత్మనో మర్షీ రుష్యత్యేవాపమార్ష్టి చ (మ.భా.) 375.

తా. తనను తిట్టుతూన్నవాని విషయంలో కోపం చెందనివాడు వాని పుణ్యాన్ని తీసేసుకుంటాడు. సహనశీలుడు తన పాపాన్నంతనీ ఆ తిట్టేవానికి ఇచ్చేసి తన పాపం తుడిచేసుకుంటాడు. 375.

శ్లో. అపధ్వస్తోహ్యవమతో దుఃఖం జీవతి జీవితమ్
జీవితం యదపక్రుష్టం యథైవ మరణం తథా. (మ.భా.) 376.

తా. ఇతరులచేత నిందింపబడి అవమానింపబడిన వాడు చాల దుఃఖమయమైన జీవితం గడుపుతాడు. నిందితమైన జీవితం మరణం వంటిది.

శ్లో. అర్థార్థీ జీవలోకోఽయం న కశ్చిత్ కస్య చిత్ప్రియః
సఖ్యం సోదర్యయోర్భ్రాత్రోర్దమ్పత్యోర్వా పరస్పరమ్. (మ.భా.) 377.

తా. మానువు లందరూ తమ ప్రయోజనాలను తాము చూచుకుంటారు. ఎవ్వడూ ఎవరికీ ఇష్టుడు కాడు. సమానోదరులైన అన్నదమ్ముల మధ్య, దంపతుల మధ్య ఉన్న పరస్పర ప్రేమ కూడా ఇటువంటిదే. 377.

శ్లో. అకార్పణ్యమసంరమ్భః సంతోషః ప్రియవాదితా
అవిహింసానసూయా చాప్యేషాం సముదయో దమః (మ.భా

తా. లోభం లేకపోవడం, తొందరపడకపోవడం, సంతోషం, ప్రియం లాడడం, అహింస, అసూయ లేకపోవడం ఇవన్నీ కలిస్తే దామ అని పేరు.

శ్లో. అదర్శనాదాపతితః పునశ్చాదర్శనం గతః
న త్వాసౌ వేద న త్వం తం కః సన్ కిమనుశోచసి (మ.భా.) 379.

తా. అదర్శనం నుండి (కనబడనిస్థితినుండి) వచ్చాదు, మళ్లీ కనబడని స్థితి లోనికి వెళ్లిపోయాడు. పూర్వం నువ్వెవరవో అతనికి తెలియదు, అతదెవడో నీకు తెలియదు. నువ్వు ఎవడవు? ఎవర్ని గూర్చి దుఃఖిస్తున్నావు? 379.

శ్లో. అద్యైవ కురు యచ్ఛ్రేయో మా త్వాం కాలోత్యగాదయమ్.
అకృతేష్వేవ కార్యేషు మృత్యుర్వై సంప్రకర్షతి (మ.భా.) 380.

తా. ఏది శ్రేయస్కరం అనుకొంటావో ఆ పని ఇప్పుడే చేసెయ్యి. అలా చేయక పోతే కాలం మించిపోతుంది. పనులు పూర్తి కాకముందే మృత్యువు లాక్కొనిపోతాడు. 380.

శ్లో. అమృతం చైవ మృత్యుశ్చ ద్వయం దేహే ప్రతిష్ఠితమ్.
మృత్యుమాపద్యతే మోహాత్ సత్యేనాపద్యతేఽమృతమ్ (మ.భా.)381.

తా. అమృతమూ (మరణం లేకపోవడం మోక్షం) మృత్యువూ ఈ రెండూ దేహంలోనే ఉన్నాయి. మోహంవల్ల మృత్యువును పొందుతాడు, సత్యం చేత అమృతాన్ని పొందుతాడు. 381.

శ్లో. అకించనః పరిపతన్ సుఖమాస్వాదయిష్యసి
అకించనః సుఖం శేతే సముత్తిష్ఠతి చైవ హి. (మ.భా.) 382.

తా. ఏమీ లేకపోతే నువ్వు సుఖాన్ని నిరంతరము అస్వాదించవచ్చును. ఎందుచేతననగా ఏమీ లేనివాడు సుఖంగా నిద్రపోతాడు. సుఖంగా మేల్కొంటాడు. 382.

శ్లో. అకించనస్య శుద్ధస్య ఉపపన్నస్య సర్వతః
అవేక్షమాణస్త్రీన్‌లోకాన్ న తుల్యమిహ లక్షయే (మ.భా.) 383.

తా. పరిశుద్ధమైన స్వభావం గలవాడు, అన్ని సద్గుణాలు ఉన్నవాడు అయిన ధనవిహీనునితో, సమానుడు ఈ మూడు లోకాలలో ఎంత వెదకినా నాకు కనబడడం లేదు. 383.

శ్లో. అమృతస్యేవ సంతృప్యేదవమానస్య తత్త్వవిత్ 384.
విషస్యేవోద్విజేన్నిత్యం సంమానస్య విచక్షణః (మ.భా.)

తా. పండితుడైన తత్త్వవేత్త తన కెక్కడైనా అవమానం జరుగుతే అమృతం లభించి నట్లు సంతోషించాలి. సంమానం విషయంలో విషం చూచి భయపడి నట్లు భయపడాలి. 384.

శ్లో. అనీర్షవో న చాన్యోన్యం విహింసన్తి కదాచన 385.
న చ జాతూపతప్యన్తే ధీరాః పరసమృద్ధిభిః (మ.భా.)

తా. ధీరులైనవాళ్లు ఇతరుల సమృద్ధి చూచి ఈర్ష్య చెందరు . ఎన్నడూ ఒకరి నొకరు హింసించుకొనరు. ఎన్నడూ మనస్సులో బాధపడరు.

శ్లో. అపూజ్యపూజనాచ్చైవ పూజ్యానాం చాప్యపూజనాత్
నృఘాతకసమం పాపం శశ్వత్ ప్రాప్నోతి మానవః (మ.భా.) 386.

తా. గౌరవించతగని వాళ్లనిగౌరవించడంవల్ల, గౌరవించతగిన వాళ్లని గౌరవించకపోవడంవల్ల మానవుడు మనుష్యహత్య చేసిన పాపం పొందుతాడు.

శ్లో. అభిగమ్య తు తత్తుష్ట్యా దత్తమాహురభిష్టుతమ్ 387.
యాచితేన తు యద్దత్తం తమాహుర్మధ్యమం బుధాః.
అవజ్ఞయా దీయతే యత్తథైవాశ్రద్ధయాపి వా 388.
తమాహురధమం దానం మునయః సత్యవాదినః.

తా. ప్రతిగ్రహీతదగ్గరికి వెళ్లి సంతోషపూర్వకంగా ఇచ్చిన దానం ప్రశంసించదగినది. అతడు యాచించగా ఇచ్చిన దానం మధ్యమం. అనాదరపూర్వకంగా గాని, శ్రద్ధ లేకుండగా కాని చేసిన దానం అధమమైనదని సత్యవాదులైన మునులు చెపుతున్నారు. 387, 388.

శ్లో. అమృతస్యేవ సంతృప్యేదవమానస్య పణ్డితః
సుఖం హ్యవమతః శేతే యోఽవమన్తా స నశ్యతి (మ.భా.) 389.

తా. పండితుడు అవమానాన్ని పొంది అమృతం ఆస్వాదించి తృప్తిచెందినట్లు సంతోషించాలి. అవమానింపబడ్డవాడు సుఖంగా నిద్రపోతాడు. అవమానం చేసినవాడు నశిస్తాడు. 389.

శ్లో. అతిథిః పూజితో యద్ధి ధ్యాయతే మనసా శుభమ్
న తత్ క్రతుశతేనాపి తుల్యమాహుర్మనీషిణః (మ.భా.) 390.

తా. ఆదరించబడిన అతిథి మనస్సుచేత ఏ శుభాన్ని (గృహస్థునకు కలగాలని) కోరతాడో దానితో నూరుయజ్ఞాలు కూడా సమం కావు. 390.

శ్లో. అకృత్వా భరణం పిత్రోరదత్వా గురుదక్షిణామ్
కృతఘ్నతాం చ సంప్రాప్య మరణాన్తా చ నిష్కృతిః (మ.భా.) 391.

తా. తల్లిదండ్రులను పోషించకపోయినా, గురుదక్షిణ ఇవ్వకపోయినా, కృతఘ్నుడుగా ప్రవర్తించినా దానికి ప్రాయశ్చిత్తం మరణమే. 391.

శ్లో. అసత్ప్రలాపం పారుష్యం పైశున్యమనృతం తథా
చత్వారి వాచా రాజేన్ద్ర న జల్పేన్నానుచిన్తయేత్ (మ.భా.) 392.

తా. మహారాజా! చెడ్డ మాటలు, పరుషవచనం, చాడీలు, అసత్యం ఈ నాల్గింటినీ పలకకూడదు; మనస్సులో కూడ అనుకోకూడదు. 392.

శ్లో. అనభిధ్యా పరస్వేషు సర్వసత్త్వేషు సౌహృదమ్
కర్మణాం ఫలమస్తీతి త్రివిధం మనసా చరేత్. 393.

తా. పరధనాన్ని కోరకపోవడం, సమస్తప్రాణులయందు ప్రేమ, కర్మలకు ఫలం ఉన్నదని విశ్వాసం- ఈ మూడింటి మీదా మనస్సు నిలపాలి.

శ్లో. అన్నేన సదృశం దానం న భూతం న భవిష్యతి.
తస్మాదన్నం విశేషేణ దాతుమిచ్ఛన్తి మానవాః (మ.భా.) 394.

తా. అన్నదానంతో సమానమైన దానం పూర్వం లేదు, ముందు ముందు ఉండబోదు. అందుచేతనే మానవులు అన్నదానం చేయాలని ఎక్కువగా కోరుతారు. 394.

శ్లో. అన్తరా సాయమాశం చ ప్రాతరాశం చ యో నరః
సదోపవాసీ భవతి యో న భుజ్క్తేఽన్తరా పునః (మ.భా.) 395.

తా. మధ్యాహ్న భోజనానికీ సాయంకాల భోజనానికీ మధ్య ఏమీ తిననివానికి సదా ఉపవాసం చేసిన ఫలం లభిస్తుంది. 395.

శ్లో. అహోన్యస్తమయాన్తాని ఉదయాన్తా చ శర్వరీ
సుఖస్యాన్తః సదా దుఃఖం దుఃఖస్యాన్తం సదా సుఖమ్ (మ.భా.) 396.

తా. పగలు అస్తమయంతో అంతం అవుతుంది. రాత్రి సూర్యోదయంతో అంతం అవుతుంది. సుఖం దుఃఖంతో అంతం అవుతుంది. దుఃఖం సుఖంతో అంతం అవుతుంది. 396.

శ్లో. అనాగతం చ న ధ్యాయే న్నాతీతమనుచిన్తయేత్.
వర్తమానముపేక్షేత కాలకాఙ్క్షీ సమాహితః. (మ.భా.) 397.

తా. మోక్షేచ్ఛ గల జ్ఞాని సమాహితమైన చిత్తంతో కాలంకోసమే ఎదురు చూస్తూ రాబోయే దాన్ని గూర్చి ఆలోచించకూడదు; గడచిపోయిన దానిని గూర్చి చింతించ కూడదు. జరుగుతూన్నవాటి విషయంలో ఉపేక్షాభావం వహించాలి. 397.

శ్లో. అభ్యాగతో జ్ఞాతపూర్వో హ్యజ్ఞాతోఽతిథిరుచ్యతే
తయోః పూజాం ద్విజః కుర్యాదితి పౌరాణికీ శ్రుతిః(మ.భా.) 398.

తా. పూర్వపరిచయం ఉన్నవాడు అభ్యాగతుడు. పూర్వపరిచయం లేని వాడు అతిథి. ద్విజుడు వాళ్లిద్దరినీ కూడా పూజించా లని శాస్త్రం చెపుతూన్నది. 398.

శ్లో. అవజ్ఞయా న దాతవ్యం కస్యచిల్లీలయాపి వా
అవజ్ఞయా కృతం హన్యాద్ దాతారం నాత్ర సంశయః. (రామా)399.

తా. ఎవరికీ కూడ అనాదరంతో కాని దృష్టిపెట్టకుండా విలాసంగా గాని ఇవ్వకూడదు. అనాదరపూర్వకంగా చేసిన దానం దాతను చంపుతుంది; సందేహం లేదు. 399.

శ్లో. అస్వాధీనం కథం దైవం ప్రకారై రభిరాధ్యతే
స్వాధీనం సమతిక్రమ్య మాతరం పితరం గురుమ్. (రామా) 400.

తా. మనకు అందుబాటులో ఉన్న తల్లినీ, తండ్రినీ, గురువునీ కాదని అందుబాటులో లేని దైవాన్ని పూజించడంలో అర్థం లేదు. 400.

శ్లో. అసత్యాః సర్వలోకేఽస్మిన్ సతతం సత్కృతాః ప్రియైః
భర్తారం నానుమన్యన్తే వినిపాతగతం స్త్రియః. (రామా) 401.

రా. చెడ్డ స్త్రీలు ప్రియుడు ఎల్లప్పుడు ఆదరిస్తున్నా ఆతడు కష్టాల్లో ఉన్నప్పుడు గౌరవించరు. ఇది ప్రపంచకంలో అంతటా ఉన్న పద్ధతి. (ఇది అరణ్యానికి వెడుతూన్న సీతతో కౌసల్య అన్న మాటలు) 401.

శ్లో. అర్థధర్మౌ పరిత్యజ్య యః కామమనువర్తతే
ఏవమాపద్యతే క్షిప్రం రాజా దశరథో యథా (రామా). 402.

రా. అర్థ ధర్మాలు విడిచిపెట్టి, కామాన్ని మాత్రమే అనుసరించేవాడు దశరథమహారాజు వలె, శీఘ్రంగా చిక్కులలో పడతాడు. 402.

శ్లో. అనుత్థానే ధ్రువో నాశః ప్రాప్తస్యానాగతస్య చ
ప్రాప్యతే ఫలముత్థానాల్లభతే చార్థసంపదమ్(అర్థశాస్త్రం) 403.

రా. మానవుడు సర్వదా ప్రయత్నశీలుడుగా లేకపోతే పూర్వం లభించినదీ, భవిష్యత్తులో లభించనున్నది కూడా నశిస్తుంది. ప్రయత్నశీలుడుగా ఉండడంవల్ల ఫలం లభిస్తుంది. అర్థసమృద్ధి కూడా కలుగుతుంది.

శ్లో. అపి శక్యా గతిర్జ్ఞాతుం పతతాం ఖే పతత్రిణామ్
న తు ప్రచ్ఛన్నభావానాం యుక్తానాం చరతాం గతిః. (అర్థశాస్త్రం)

రా. ఆకాశంలో ఎగిరే పక్షుల గమనాన్నైనా గుర్తించవచ్చునేమో కాని పైకి ఏమీ తెలకుండా ధనం కాచేసే అధికారుల చేతలు కనిపెట్టడం కష్టం.

శ్లో. అనాగతవిధాతారమప్రమత్తమకోపనమ్
స్థిరారమ్భమదీనం చ నరం శ్రీరుపతిష్ఠతే. 405.

రా. రాబోయేవానికి ఇప్పుడే ప్రతిక్రియ చేసేవాణ్ణో, ఏమరుపాటు లేనివాణ్ణో, కోపస్వభావం లేనివాణ్ణో, ప్రారంభించిన పనిలో స్థిరంగా ఉండేవాణ్ణో లక్ష్మి స్వయంగా కోరి చేరుతుంది. 405.

శ్లో. అమ్బా తుష్యతి న మయా న స్నుషయా సాపి నామ్బయా న మయా
అహమపి న తయా న తయా వద రాజన్ కస్య దోషోऽయమ్. 406.

రా. మా తల్లికి నేనన్నా, కోడలన్నా కూడా ఇష్టంలేదు. ఇంటికోడలికి ఆమె అన్నా ఇష్టంలేదు, నేనన్నా ఇష్టం లేదు. నాకు ఆమె అన్నా ఇష్టం లేదు. రాజా ఇది ఎవరి దోషమో చెప్పు.(దారిద్ర్యదోషం అని భావం) 406.

శ్లో. అహో ను కష్టం సతతం ప్రవాస స్తతోఽతి కష్టః పరగేహవాసః.
కష్టాధికా నీచజనస్య సేవా తతోఽతికష్టా ధనహీనతా చ 407.

తా. అయ్యో! ఎల్లప్పుడూ దూరదేశాలకి వెళ్లడం కష్ట మైనది. అంతకంటె కష్టం ఇతరుల గృహాలలో నివసించడం. నీచుని సేవ చాలా కష్టం. దానికంటె కష్టం దారిద్ర్యం. 407.

శ్లో. అర్థా న సన్తి న చ ముఞ్చతి మాం దురాశా
త్యాగాన్న సం కుచతి దుర్లలితం మనో మే
యాచ్ఞా చ లాఘవకరీ స్వవధే చ పాపం
ప్రాణాః స్వయం వ్రజత కిం ప్రవిలమ్బితేన. 408.

తా. (చాలాకాలం ఐశ్వర్యం అనుభవించి కాలాంతరంలో దరిద్రుడైన ఒక దానశీలుని మాట లివి)
ధనం లేదు; అయినా దురాశ నన్ను విడిచిపెట్టకుండా ఉంది. నా చెడ్డ మనస్సు త్యాగగుణాన్ని వదలలేకుండా ఉన్నది. ఎవరినైనా యాచిద్దామా అంటే అందరి ముందూ తేలికై పోతాను. ఆత్మ హత్య చేసుకొందామా అంటే అది పాపం ; ఓ! ప్రాణమా! ఎందుకు ఆలస్యం చేస్తావు; నన్ను విడచి వెళ్ళిపో. 408.

శ్లో. అప్రస్తావస్తుతిభిరనిశం కర్ణశూలం కరోతి
స్వం దారిద్ర్యం వదతి వసనం దర్శయత్యేవ జీర్ణమ్.
ఛాయాభూతశ్చలతి న పురః పార్శ్వయోర్నైవ పశ్చా-
న్నిఃస్వః ఖేదం దిశతి ధనినాం వ్యాధివద్దుశ్చికిత్స్యః 409.

తా. సందర్భం లేని స్తోత్రాలతో మాటిమాటికీ చెవులకు బాధ కలిగిస్తాడు. తన దారిద్ర్యాన్ని గూర్చి చెప్తూంటాడు. చిరిగిపోయిన బట్టలు కనబడుతూనే ఉంటాయి. నీడల్లా తిరుగుతూ ముందూ ఉండడు, వెనక్కాలా ఉండడు, ప్రక్కలా ఉండడు. ఈ విధంగా దరిద్రుడు చికిత్స లేని వ్యాధి వలె ధనవంతుల్ని పీడుస్తూ ఉంటాడు. 409.

శ్లో. అయే లాజానుచ్చైః పథి వచనమాకర్ణ్య గృహిణీ
శిశోః కర్ణౌ యత్నాత్సుపిహితవతీ దీనవదనా.

మయి క్షీణోపాయే యదకృత దృశావశ్రుశబలే
తదన్తఃశల్యం మే త్వమివ పునరుద్ధర్తుముచితః 410.

తా. పేలాలు, పేలాలు(తీసికోండి) అని బైట అమ్మేవాని కేక వినగానే నా భార్య పిల్లవాని చెవులు గట్టిగా మూసివేసి దీనమైన ముఖంతో ధనసంపాదనోపాయం ఏమీ లేని నన్ను కన్నీళ్లతో నిండిన కండ్లతో చూచిన చూపు నా మనస్సులో ముల్లు వలె గుచ్చుకొంది. దాన్ని నీవే పీకివెయ్యాలి. 410.

శ్లో. అనుకూలే విధౌ దేయం యతః పూరయితా హరిః
ప్రతికూలే విధౌ దేయం యతః సర్వం హరిష్యతి. 411.

తా. దైవం అనుకూలంగా ఉన్నప్పుడు దానం చెయ్యాలి. ఎందుచేతనంటే విష్ణువు ఆ లోటు నింపుతాడు. దైవం ప్రతికూలంగా ఉన్నా దానం చెయ్యడమే మంచిది. ఎందుచేత ననగా నువ్వు దానం చేయకపోయినా దైవం సర్వాన్నీ హరించనుంది. 411.

శ్లో. అదాతా పురుషస్త్యాగీ ధనం సంత్యజ్య గచ్ఛతి
దాతారం కృపణం మన్యే మృతోఽప్యర్థం న ముఞ్చతి. 412.

తా. దానం చెయ్యని లోభియే నిజానికి త్యాగి అని చెప్పాలి. ఎందుచేత నంటే తన ధనం అంతా ఇక్కడనే విడిచి వెళ్ళిపోతున్నాడు. దానం చేసేవాడే నిజంగా లోభి. ఎందుచేత ననగా మరణించిన తరవాత కూడా (జన్మాంతరంలో ధనికుడు అవుతాడుగాన) తన ధనం కూడా తీసికొనిపోతున్నాడు. 412.

శ్లో. అపినామ స దృశ్యేత పురుషాతిశయో భువి
గర్వోచ్ఛూనముఖా యేన ధనినో నావలోకితాః. 413.

తా. గర్వంచేత ఉబ్బిన ముఖాలు గల ధనవంతుల్ని చూడవలసిన అవసరం కలగని ఉత్తమ పురుషు లెవరైనా ఈ ప్రపంచకంలో కనబడతారా?

శ్లో. అర్థిని కవయతి కవయతి పఠతి చ పఠతి స్తవోద్యతే స్తౌతి
పశ్చాద్యామీత్యుక్తే కృపణః ప్రణతోఽఞ్జలిం కురుతే. 414

తా. యాచకుడు వచ్చి కవిత్వం చెపుతూంటే లోభి తానుకూడా కవిత్వం చెపుతాడు. చదువుతూంటే తానుకూడా చదువుతాడు. స్తోత్రం

చేయడం ప్రారంభిస్తే తానూ స్తోత్రం చేస్తాడు. చివరికి "వెడతాను"
అని అంటే వంగి నమస్కారం చేస్తాడు. 414

శ్లో. అకృత్వా పరసంతాపమగత్వా ఖలనమ్రతామ్.
అనుత్సృజ్య సతాం వర్త్మ యత్ స్వల్పమపి తద్బహు. 415

తా. ఇతరులకు బాధ కలిగించకుండా, దుర్మార్గులకు నమస్కారాలు చేయ
కుండా, సత్పురుషుల మార్గాన్ని విడవకుండా సంపాదించుకొన్నది
స్వల్పమైనా అది చాలా గొప్పదే. 415.

శ్లో. అర్థీ కరోతి దైన్యం లబ్ధార్థో గర్వమపరితోషం చ
నష్టధనశ్చ సశోకం సుఖమాస్తే నిఃస్పృహః పురుషః. 416.

తా. యాచకుడు దైన్యాన్ని చూపిస్తాడు. ధనం సంపాదించగలిగినవాడు
గర్వం చెందుతాడు, అయితే ఆతనికి తృప్తి ఉండదు. ధనం
పోగొట్టుకొన్నవాడు దుఃఖిస్తాడు. ఆశ లేనివాడు సుఖంగా ఉంటాడు.

శ్లో. అకర్తవ్యేష్వసాధ్వీవ తృష్ణా ప్రేరయతే జనమ్
తమేవ సర్వపాపేభ్యో లజ్జా మాతేవ రక్షతి. 417.

తా. దురాశ చెడ్డ స్త్రీ వలె మానవుణ్ణి చెడ్డ పనులు చేయడానికి ప్రేరేపి
స్తుంది. లజ్జ (ఇతరు లే మనుకుంటారో అన్న సంకోచం) తల్లి వలె 417.
అన్ని పాపాలనుండీ రక్షిస్తుంది.

శ్లో. అఙ్గం గలితం పలితం ముణ్డం దశనవిహీనం జాతం తుణ్డమ్
వృద్ధో యాతి గృహీత్వా దణ్డం తదపి న ముఞ్చత్యాశా పిణ్డమ్. 418.

తా. శరీరం శిథిలం అయిపోయింది; జుట్టు నెరిసిపోయింది; పళ్ళన్నీ ఊడి
పోయి నోరు బోసైపోయింది. వృద్ధుడై కఱ్ఱ పట్టుకొని నడుస్తు 418.
ఉన్నాడు; అయినా ఆశ ఈ శరీరాన్ని విడిచిపెట్టడంలేదు.

శ్లో. అర్థాద్ధర్మశ్చ కామశ్చ స్వర్గశ్చైవ నరాధిప
ప్రాణయాత్రాపి లోకస్య వినా హ్యర్థం న సిధ్యతి (భార) 419.

తా. రాజా! ధర్మము, కామమూ, స్వర్గమూ కూడా ధనంవల్లనే లభి
స్తాయి. ధనం లేకపోతే లోకంలో మానవుల ప్రాణయాత్ర కూడా 419.
జరగదు.

శ్లో. అధనేనార్థకామేన నార్థః శక్యో విధిత్సితుమ్
అర్థైరర్థా నిబధ్యన్తే గజైరివ మహాగజాః. 420.

తా. ధనం లేనివాడు ధనం సంపాదించాలని కోరినా ప్రయోజనం లేదు. అసలంటూ కొంత ధనం ఉంటే దాని సహాయంతో, మహాగజాలను చిన్న ఏనుగుల సహాయంతో బంధించి నట్లు, అధికంగా ధనం సంపాదించవచ్చు. 420.

శ్లో. ఆదౌ సామ ప్రయోక్తవ్యం పురుషేణ విజానతా
సామసాధ్యాని కార్యాణి విక్రియాం యాన్తి న క్వచిత్ 421.

తా. తెలివైనవాడు ముందుగా సామోపాయాన్నే ప్రయోగించాలి. సామం చేత సాధించదగిన పనులు ఏనాడూ చెడిపోవు. (సామం అనగా మంచిమాటలతో పని చేయించుకోవడం) 421.

శ్లో. అహో దుర్జన సంసర్గాన్మానహానిః పదే పదే
పావకో లోహసఙ్గేన ముద్గరైరభిహన్యతే. 422.

తా. దుర్జనులతో సంబంధం పెట్టుకుంటే అడుగడుగునా గౌరవానికి భంగం కలుగుతుంది. ఇనుముతో సంబంధంవల్ల అగ్నిని సమ్మెటలతో కొడతారు. 422.

శ్లో. అవశ్యం భావి భావానాం ప్రతీకారో భవేద్యది
తదా దుఃఖైర్న లిప్యేరన్నలరామయుధిష్ఠిరాః 423.

తా. తప్పకుండా జరగవలసిన విషయాలకు ప్రతిక్రియ ఉండే పక్షంలో నలుడు, రాముడు, యుధిష్ఠిరుడు అన్ని కష్టాలు పడి ఉండేవాళ్లు కాదు. 423.

శ్లో. అనుకూలే సతి ధాతరి భవత్యనిష్టాదపీష్టమవిలమ్బమ్
పీత్వా విషమపి శమ్భుర్మృత్యుంజయతామవాప తత్కాలమ్. 424.

తా. బ్రహ్మదేవుడు అనుకూలంగా ఉంటే అనిష్టం నుండి కూడా ఇష్టమే వెంటనే లభిస్తుంది. శివుడు విషం తాగినా కూడా అప్పుడే మృత్యుంజయుడయ్యాడు. 424.

శ్లో. అలంకరోతి హి జరా రాజామాత్యభిషగ్యతీన్
విడమ్బయతి పణ్యస్త్రీమల్లగాయనసేవకాన్. 425.

తా. ముసలితనం రాజుల్ని, మంత్రుల్ని, వైద్యుల్ని సన్యాసుల్ని అలంకరి స్తుంది. అనగా ముసలి తనంలో వాళ్లు హుందాగా కనబడతారు. అయితే వేశ్యాస్త్రీలను, మల్లులను, గాయకులను, సేవకులను పరిహాస యోగ్యులను చేస్తుంది. 425.

శ్లో. అస్య దగ్ధోదరస్యార్థే కిం న కుర్వన్తి పణ్డితాః
వానరీమివ వాగ్దేవీం నర్తయన్తి గృహే గృహే. 426.

తా. ఈ పాడు పొట్ట కోసం పండితులు ఏమి చేయడంలేదు? వాగ్దేవిని ఇంటింటికి తీసికొని వెళ్ళి ఆడ కోతిని ఆడించినట్లు ఆడిస్తున్నారు.

శ్లో. అర్ధం దానవవైరిణా గిరిజయా ప్యర్ధం హరస్యాహృతం
దేవేత్థం భువనత్రయే స్మరహరాభావే సమున్మీలతి.
గఙ్గా సాగరమమ్బరం శశికలా శేషశ్చ పృథ్వీతలం
సర్వజ్ఞత్వమధీశ్వరత్వ మగమత్త్వాం మాం చ భిక్షాటనమ్. 427.

తా. (దారిద్ర్యంతో బాధపడుతూన్న ఒక కవి రాజుదగ్గరికి వెళ్ళి అంటున్న మాటలు)
రాజా! శివుని సగంభాగం విష్ణువు హరించాడు. పార్వతి మరొక సగం హరించివేసింది. ఈ విధంగా జగత్తులో శివుడే లేకుండా పోవడంతో ఆయన్ని ఆశ్రయించుకొని ఉన్న వన్నీ అక్కడక్కడకు పోయి సర్దుకు న్నాయి. గంగ సముద్రం చేరింది. చంద్రకళ ఆకాశంలోనికి వెళ్ళిపో యింది. అలంకారమైన ఆదిశేషుడు పాతాళంలోనికి వెళ్ళిపోయాడు. సర్వజ్ఞత్వము, అధీశ్వరత్వము (అందరికీ అధిపతిగా ఉండుట) నీదగ్గ రికి వచ్చేసినవి. భిక్షాటనం నాకు సంక్రమించింది. (హరిహరమూర్తిలో సగం హరి. అర్ధనారీశ్వర రూపంలో సగం పార్వతి). 427.

శ్లో. అభిభూతోఽ ప్యవజ్ఞాతో యో రాజ్ఞాం ద్వారి తిష్ఠతి
స తురాజ్ఞాం శ్రియం భుఙ్క్తే నాభిమానీ కదాచన. 428.

తా. తిరస్కరింపబడినా, అవమానింపబడినా రాజుల (ప్రభువుల) ద్వారం విడవకుండా ఉండేవాడే వాళ్ళ ఐశ్వర్యం అనుభవించగలుగుతాడు కాని ఆత్మాభిమానం కలవాడు ఎన్నడూ అనుభవించలేడు. 428.

శ్లో. అనుగన్తుం సతాం వర్త్మ కృత్స్నం యది న శక్యతే
స్వల్పమప్యనుగన్తవ్యం మార్గస్థో నావసీదతి. 429.

తా. సత్పురుషుల మార్గాన్ని పూర్తిగా అనుసరించడం శక్యం కాకపోయినా కొంచెమైనా అనుసరించడానికి ప్రయత్నించాలి. మంచి దారిలో ఉన్న వాడు నష్టపోడు. 429.

శ్లో. అవృత్తికం త్యజేద్దేశం వృత్తిం సోపద్రవాం త్యజేత్
త్యజేన్మాయావినం మిత్రం ధనం ప్రాణహరం త్యజేత్. 430.

తా. వృత్తి లభించని దేశం విడిచి వెళ్ళిపోవాలి. ఉపద్రవాలతో కూడిన వృత్తిని విడిచిపెట్టాలి. మాయావియైన మిత్రుణ్ణి విడిచిపెట్టాలి. ప్రాణాలకు ముప్పు తెచ్చే ధనం విడిచిపెట్టాలి. 430.

శ్లో. అకృతోపద్రవః కశ్చిన్మహానపి న పూజ్యతే
అర్చయన్తి నరా నాగం న తార్క్ష్యం న గజాదికమ్. 431.

తా. ఎంత గొప్పవాడైనా ఉపద్రవం సృష్టించకపోతే ఆతనిని పూజించరు. మానవులు సర్పాన్ని పూజిస్తారు కాని గరుత్మంతుణ్ణి కాని, గజాదులను కాని పూజించరు. 431.

శ్లో. అక్షరద్వయమభ్యస్తం నాస్తి నాస్తీతి యత్పురా
తదిదం దేహి దేహీతి విపరీతముపస్థితమ్. 432.

తా. పూర్వజన్మలో ఏ యాచకులు వచ్చి అడిగినా "నాస్తి" "నాస్తి" అనే రెండక్షరాలు పలకడం అలవా టయిపోయిన వాడు ఈ జన్మలో ఆ అక్షరాలకు బదులు "దేహి" "దేహి" అనే అక్షర ద్వయం పలకవలసి వస్తుంది. 432.

శ్లో. అగ్నౌ దగ్ధం జలే మగ్నం హృతం తస్కరపార్థివైః
తత్సర్వం దానమిత్యాహుర్యది క్లైబ్యం న భాషతే. 433.

తా. చేతకానితనం పైకి ఏమీ మాటలాడదు కాబట్టి చాలామంది అగ్నిలో కాలిపోయినదానినీ, నీటిలో మునిగిపోయినదానినీ, దొంగలూ రాజులు హరించినదానినీ దానం ఇచ్చేసినట్లుగా చెప్పకుంటారు. 433.

శ్లో. అన్నదానం పరం దానం విద్యాదానమతః పరమ్
అన్నేన క్షణికా తృప్తి ర్యావజ్జీవం చ విద్యయా. 434.

తా. దానాలన్నింటిలో అన్నదానం గొప్పది. దానికంటే కూడా గొప్పది విద్యాదానం. అన్నంవల్ల కలిగే తృప్తి తాత్కాలికమే. విద్యవల్ల కలిగే

ృప్తి జీవితాంతంవరకూ ఉంటుంది. 434.

ాహేరివ గణాద్భీతః పరాన్నాచ్చ విషాదివ.
ాక్షసేభ్య ఇవ స్త్రీభ్యః స విద్యామధిగచ్ఛతి. 435.

వడు జనాల గుంపులు చూచి పామును చూచి భయపడి నట్లు
య బడతాడో, పరాన్నానికి విషం చూచి భయపడి నట్లు భయపడ
ాడో, స్త్రీలకు రాక్షసస్త్రీలను చూచి భయబడి నట్లు భయపడతాడో
ాతడే విద్య సంపాదించకలుగుతాడు. 435.

ాతిథి ర్బాలకః పత్నీ జననీ జనకస్తథా
క్షైతే గృహిణః పోష్యా ఇతరే చ స్వశక్తితః. 436.

తిథి, పిల్లలు, భార్య, తల్లి, తండ్రి ఈ ఐదుగురినీ గృహస్థుడు తప్ప
ండా పోషించాలి. ఇంక మిగిలిన వాళ్లని శక్తి ఉంటే పోషించవచ్చు.

వజ్ఞాత్రుటితం ప్రేమ నవీకర్తుం క ఈశ్వరః
ంధిం న యాతి స్ఫుటితం లాక్షాలేపేన మౌక్తికమ్. 437.

వమానం చేత తెగిపోయిన ప్రేమను మళ్ళీ ఎవడు మామూలుగా
ండేటట్లు చేయగలడు? బ్రద్దలైన ముత్యాన్ని లక్క పెట్టి అతుకుతే
ాత్రం అతుక్కుంటుందా? 437.

ాతిదూరపథశ్రాన్తా ఛాయాం యాన్తి చ శీతలామ్
తలాశ్చ పున్యరాన్తి కా కస్య పరిదేవనా. 438.

ాలా దూరం నడిచి అలిసిపోయినవాళ్ళు చల్లని నీడను ఆశ్రయి
ారు. శరీరం చల్లబడగానే లేచి వెళ్లి పోతారు. ఇందు కోసం ఎవరు
ందుకు విచారించాలి? 438.

ాగ్నిహోత్రం గృహం క్షేత్రం మిత్రం భార్యాం సుతం శిశుమ్
క్తపాణిర్న పశ్యేత రాజానం దేవతాం గురుమ్. 439.

ాగ్నిహోత్రం, గృహం , పుణ్యక్షేత్రం, మిత్రుడు, భార్య, కుమారుడు,
శువు, రాజు, దేవత, గురువు- వీటి (వీరి) దగ్గరికి రిక్తహస్తాలతో
వెళ్లకూడదు. 439.

శ్లో. అస్తి పుత్రో వశే యస్య భృత్యో భార్యా తథైవ చ
అభావే సతి సన్తోషః స్వర్గస్థోఽసౌ మహీతలే. 440.

తా. పుత్రులు, భార్య, ఇతరపోష్యవర్గమూ ఎవనికి చెప్పిన మాట వింటారో, ఏదైనా లోటు ఉన్నప్పటికీ ఎవడు సంతోషంగా ఉంటాడో అలాంటి వాడు భూలోకంలోనే స్వర్గసౌఖ్యం అనుభవిస్తాడు. 440.

శ్లో. అదాతా వంశదోషేణ కర్మదోషాద్దరిద్రతా
ఉన్మాదో మాతృదోషేణ పితృదోషేణ మూర్ఖతా. 441.

తా. వంశదోషం చేత దాతృత్వగుణం లేనివాడు అవుతాడు. కర్మదోషం వల్ల దరిద్రు డవుతాడు. తల్లి దోషం వల్ల పిచ్చివా డవుతాడు. తండ్రి దోషం వల్ల మూర్ఖు డవుతాడు. 441.

శ్లో. అకృత్యం మన్యతే కృత్యమగమ్యం మన్యతే సుగమ్.
అభక్ష్యం మన్యతే భక్ష్యం స్త్రీణాం వాక్యప్రేరితో నరః. 442.

తా. స్త్రీల మాటల చేత ప్రేరేపింపబడినవాడు చేయకూడని పని చేయ దగినదానిని గాను, లభ్యం కాని దానిని లభ్యమైనదానిని గాను, తిన గూడనిదానిని తినదగినదానిని గాను భావిస్తాడు. 442.

శ్లో. అచలా కమలా కస్య కస్య మిత్రం మహీపతిః
శరీరం చ స్థిరం కస్య కస్య వశ్యా వరాఙ్గనా. 443.

తా. లక్ష్మి ఎవనిదగ్గర స్థిరంగా ఉంటుంది! రాజు ఎవనికి మిత్రుడు? ఎవని శరీరం స్థిరంగా ఉంటుంది. స్త్రీ (వేశ్య) ఎవని కి వశం అవుతుంది.

శ్లో. అర్థానామర్జనం కార్యం వర్ధనం రక్షణం తథా
భక్ష్యమాణో నిరాదాయః సుమేరురపి హీయతే. 444.

తా. ధనం సంపాదించుకోవాలి, వృద్ధి పొందించు కోవాలి, రక్షించు కోవాలి. ఆదాయం లేకుండా తినేస్తూ ఉంటే మేరుపర్వతం కూడా తరిగిపో తుంది. 444.

శ్లో. అనాదాయీ వ్యయం కుర్వన్నసహాయీ రణప్రియః
ఆతురః సర్వభక్షీ చ నరః శీఘ్రం వినశ్యతి 445.

తా. ఆదాయం లేకుండా వ్యయం చేసేవాడు, సహాయంలేని యుద్ధప్రియుడు,

అన్నీ తినివేసే రోగి శీఘ్రంగా నశిస్తారు. 445.

శ్లో. అసంభవగుణస్తుత్యా జాయతే స్వాత్మనస్త్రపా.
కర్ణికారం సుగన్ధీతి వదన్ కో నోపహాస్యతే. 446.

తా. లేని గుణాలు ఉన్నట్లు చెప్పి స్తుతిస్తూంటే స్తుతించేవానికే సిగ్గు వేస్తుంది. కర్ణికార పుష్పానికి మంచి సువాసన ఉన్నదంటే ఎవడు పరిహాసపాత్రుడు కాడు?. 446.

శ్లో. అతిపరిచయాదవజ్ఞా ఇతి యద్వాక్యం మృషైవ తద్భాతి
అతిపరిచితేఽ ప్యనాదౌ సంసారేఽస్మిన్న జాయతేఽవజ్ఞా. 447.

తా. అతిపరిచయంవల్ల అనాదరం కలుగుతుందనే మాట అసత్యంలాగే కన బడుతుంది. ఎందుచేతనంటే ఈ అనాదియైన సంసారంతో ఎంతో పరిచయం(సంబంధం) ఉన్నా దీనిమీద అనాదరం కలగడంలేదు.447.

శ్లో. అనుకూలాం విమలాఙ్గీం కులజాం కుశలాం సుశీలసంపన్నామ్
పఞ్చలకారాం భార్యాం పురుషః పుణ్యోదయాల్లభతే. 448.

తా. అనుకూలంగా ఉండేది, విమలమైన శరీరం గలది, సత్కులమునందు పుట్టినది, కుశలురాలు (పనులలో నేర్పుగలది) సుశీలము కలదీ - ఈ విధంగా ఐదు లకారా లున్న భార్య పురుషుని పుణ్యంవల్లనే లభిస్తుంది. 448.

శ్లో. అవ్యాకరణమధీతం భిన్నద్రోణ్యా తరఙ్గిణీతరణమ్.
భేషజమపథ్యసహితం త్రయమిదమకృతం వరం న కృతమ్. 449.

తా. వ్యాకరణజ్ఞానం లేని చదువు, బ్రద్దలైపోయిన నావమీద నదిని దాటడం, అపథ్యం చేస్తూ ఔషధం సేవించడం ఈ మూడూ చేయడంకంటె చేయకపోవడమే మేలు. 449.

శ్లో. అర్థో నరాణాం పతిరఙ్గనానాం వర్షా నదీనామృతురాట్ తరూణామ్
స్వధర్మచారీ నృపతిః ప్రజానాం గతం గతం యౌవన మానయన్తి.450.

తా. ధనం మానవుల గడచిపోయిన యౌవనాన్ని వెనుకకు తీసికొనివస్తుంది. అట్లే భర్త స్త్రీల యౌవనాన్ని, వర్షర్తువు నదుల యౌవనాన్ని, వసం తఋతువు వృక్షాల యౌవనాన్ని, తన ధర్మాన్ని సరిగా నిర్వహించే రాజు ప్రజల యౌవనాన్ని వెనుకకు తీసికొనివస్తాడు. 450.

శ్లో. అర్థా హసన్త్యుచితదానవిహీనలుబ్ధం
భూమ్యో హసన్తి మమ భూమిరితి బ్రువాణమ్.
జారా హసన్తి తనయానుపలాలయన్తం
మృత్యుర్హసత్యవనిపం రణరఙ్గభీరుమ్. 451.

తా. చేయదగిన దానం చెయ్యని లోభిని చూచి ధనం నవ్వుతుంది. ఇది నా భూమి అని అనేవాణ్ణి చూచి భూములు నవ్వుతాయి. కుమారులను లాలనచేస్తున్న (ముద్దాడుతున్న) వాణ్ణి చూచి జారులు నవ్వుకుంటారు. యుద్ధరంగాన్ని చూచి భయపడే రాజును చూచి మృత్యుదేవత నవ్వుతుంది. 451.

శ్లో. అన్తః ప్రతప్తమరుసైకత దహ్యమాన
మూలస్య చమ్పకతరోః క్వ వికాసచిన్తా.
ప్రాయో భవత్యనుచితస్థితిదేశభాజాం
శ్రేయః స్వజీవపరిపాలనమాత్రమేవ. 452.

తా. మరుభూమిలో లోపల వేడెక్కిన ఇసుకచేత మొదలు ఉడికిపోతూంటే చంపకవృక్షానికి వికసించే ఆలోచన కూడా ఉంటుందా? సాధారణంగా తగని ప్రదేశంలో నివసించేవారికి తమ ప్రాణాలు కాపాడు కోవడమే చాలా గొప్ప శ్రేయస్సు అనుకోవాలి. 452.

శ్లో. అత్తుం వాఞ్ఛతి వాహనం గణపతేరాఖుం క్షుధార్తః ఫణీ
తం చ క్రౌఞ్చపతేః శిఖీ చ గిరిజా సింహోఽపి నాగాననమ్.
గౌరీ జహ్నుసుతామసూయతి కలానాథం కపాలననో
నిర్విణ్ణః స పపౌ కుటుమ్బకలహాదీశోఽపి హాలాహలమ్. 453.

తా. గణపతి వాహనమైన ఎలకను ఆకలిగొన్న సర్పం తినడానికి చూస్తున్నది. ఆ కుమార స్వామివాహనమైన నెమలి దాన్ని తినడానికి చూస్తున్నది. పార్వతి వాహనమైన సింహం గజాననుణ్ణి తినడానికి చూస్తున్నది. పార్వతి గంగను చూచి అసూయ పడుతూన్నది. కపాలం చంద్రుణ్ణి చూచి అసూయపడుతూన్నది. ఈ కుటుంబ కలహాలు భరించలేక ఈశ్వరుడు కూడా హాలాహలం మింగాడు. 453.

శ్లో. అద్విగురద్వన్ద్వోఽహం గేహే మే నాస్తి చావ్యయీభావః
తత్పురుష కర్మధారయ యేనాహం స్యాం బహువ్రీహిః 454.

తా. నేను అద్విగువును, అనగా రెండు ఎద్దులు లేనివాడిని. అందుచేత నేల దున్నుకొని బ్రతకలేను. అంద్వంద్వుడను; అనగా రెండో వాళ్లెవరూ సహాయం చేసేవారు లేరు. నాయింట్లో అవ్యయీభావం, అనగా ఖర్చులేకపోవడం లేదు. (తత్+ పురుష=తత్పురుష, కర్మ+ధారయ=కర్మధారయ)- ఓ! పురుషుడా నేను దేనిచేత బహువ్రీహిని, అనగా చాలా ధాన్యం కలవాడను, అవుతానో అట్టి కర్మ (పని) ఆలోచించుము. దీనిలో సమాసాల పేర్లన్నీ వచ్చినాయి. ఇదే చమత్కారం. 454.

శ్లో. అంబలిద్వేషిణం వన్దే చిన్తకాయ శుభప్రదమ్
కూరగాయ కృతత్రాసం పాలనేతి ప్రియం గవామ్. 455.

తా. బలిద్వేషిణమ్=బలికి శత్రువు, చిన్తకాయ= స్మరించేవానికి, శుభప్రదమ్=శుభాన్ని ఇచ్చేవాడు, కు+ ఉరగాయ=కూరగాయ =చెడ్డ సర్పమైన కాళియునకు, కృతత్రాసమ్=చేయబడిన భయముకలవాడు, గవామ్=గోవులయొక్క, పాలనే=పాలించుటయందు, అతిప్రియమ్=చాలా ఇష్టమైనవాడు అయిన, అమ్=శ్రీకృష్ణుణ్ణి, వన్దే=నమస్కరించుచున్నాను. ఈ శ్లోకంలో "అంబలి" "చింతకాయ" "కూరగాయ" "పాలనేతి" అనేవి తెలుగు పదాలుగా కనబడడం చమత్కారం. 455.

ఆ

శ్లో. ఆరోగ్యం భాస్కరాదిచ్ఛేత్ శ్రియమిచ్ఛేద్ధుతాశనాత్
జ్ఞానం మహేశ్వరాదిచ్ఛే న్మోక్షమిచ్ఛే జ్జనార్దనాత్. 456.

తా. సూర్యుణ్ణి ఆరోగ్యం ఇవ్వమని కోరాలి. అగ్నిని ఐశ్వర్యం ఇవ్వమని కోరాలి. మహేశ్వరుణ్ణి జ్ఞానం ఇవ్వమని కోరాలి. మహావిష్ణువును మోక్షం ఇవ్వమని కోరాలి. 456.

శ్లో. ఆహారనిద్రా భయమైథునాని సమానమేతత్పశుభిర్న రాణామ్.
ఏకో వివేకో హ్యధికో మనుష్యే తేనైవ హీనః పశుభిః సమానః 457.

తా. ఆహారము, నిద్ర , భయము, మైథునము- ఇవి మానవులకూ పశువులకూ కూడా సమానమే. మనుష్యునిలో వివేకం ఒకటి అధికంగా ఉంటుంది. అది లేనివాడు పశువులతో సమానుడు. 457.

శ్లో. ఆకారైరిఙ్గితైర్గత్యా చేష్టయా భాషితేన చ
నేత్రవక్త్రవికారైశ్చ గృహ్యతేన్తర్గతం మనః. 458.

తా. ఆకారంచేత, ముఖకవళికలచేత, నడకచేత , చేష్టచేత, మాటలచేత, నేత్రముల వికారముచేత, ముఖమునందు ఏర్పడే వికారముల చేత లోపల ఉన్న ఆలోచనలు కనిపెట్టవచ్చును. 458.

శ్లో. ఆకారేణైవ చతురాస్తర్కయన్తి పరేఙ్గితమ్
గర్భస్థం కేతకీపుష్పమామోదేనేవ షట్పదాః. 459.

తా. గర్భంలో ఉన్న (మధ్య ఉన్న) మొగలి పువ్వును తుమ్మెదలు సువాసనను పట్టి గ్రహించి నట్లు నేర్పు గలవాళ్లు పరుల మనోగతాభిప్రాయాన్ని ఆకారాన్ని పట్టే గ్రహిస్తారు. 459.

శ్లో. ఆదావాయుః పరీక్షేత పశ్చాల్లక్షణముత్తమమ్
ఆయుర్హీననరాణాం చ లక్షణైః కిం ప్రయోజనమ్. 460.

తా. ముందుగా (జాతకంలో) ఆయుర్దాయాన్ని పరీక్షించి తరవాత ఉత్తమ లక్షణా లేవైనా ఉన్నాయా అని పరీక్షించాలి. ఆయుర్దాయం లేకపోతే లక్షణాలు ఉండి ఏమి ప్రయోజనం? 460.

శ్లో. ఆపన్నాశాయ విబుధైః కర్తవ్యాః సుహృదోఽమలాః
న తరత్యాపదం కశ్చి ద్యోఽత్ర మిత్రవివర్జితః . 461.

తా. తెలివైనవాళ్లు ఆపదలు తొలగించుకోవడం కోసం మంచి వాళ్లతో స్నేహం చేసుకోవాలి. మిత్రులు లేని వా డెవడూ ఆపదలు దాటలేడు.

శ్లో. ఆశాయా యే దాసాస్తే దాసాః సర్వలోకస్య
ఆశా యేషాం దాసీ తేషాం దాసాయతే లోకః. 462.

తా. ఆశకు దాసులైన వాళ్లు అందరికీ దాస్యం చేయవలసి వస్తుంది. ఆశయే ఎవరికి దాసి అవుతుందో వాళ్ళకి ఈ లోకం అంతా దాస్యం చేస్తుంది.

శ్లో. ఆపాతాలగభీరే మజ్జతి నీరే నిదాఘసంతప్తః
న స్పృశతి పల్వలామ్బుః పఞ్జరశేషోఽపి కుఞ్జరః క్వాపి. 463.

తా. గ్రీష్మఋతువులో వేడితో బాధపడుతూన్న ఏనుగు అస్థిపంజరం మాత్రమే మిగిలిన స్థితిలో ఉన్నా చాలా లోతైన నీటిలో మునుగు

తుంది కాని చిన్న చెరువు నీరు ముట్టుకోవడం కూడా చేయదు.

శ్లో.ఆన్ధ్రత్వమాన్ధ్ర భాషా చ ప్రాభాకరపరిశ్రమః
తత్రాపి యాజుషీ శాఖా నాల్పస్య తపసః ఫలమ్. 464.

తా. ఆంధ్రుడుగా పుట్టడం, ఆంధ్రభాష మాతృభాషగా ఉండడం, ప్రాభాకరమీమాంసలో పరిశ్రమ చేయడం, అందులోను యజుఃశాఖకు చెంది ఉండడం ఎంతో తపస్సు చేస్తేనే కాని లభించవు. 464.

శ్లో.ఆప్తద్వేషాద్భవేన్మృత్యుః పరద్వేషా ద్ధనక్షయః
రాజద్వేషాద్భవేన్నాశో బ్రహ్మద్వేషాత్కులక్షయః. 465.

తా. కావలసినవారితో ద్వేషం పెట్టుకుంటే మృత్యువు కలుగుతుంది. పరులతో ద్వేషం పెట్టుకుంటే ధనం నశిస్తుంది. రాజుతో విరోధం పెట్టుకుంటే నాశం కలుగుతుంది. బ్రాహ్మణద్వేషం వల్ల కులవినాశనం కలుగుతుంది. 465.

శ్లో.ఆత్మనో ముఖదోషేణ బధ్యన్తే శుకసారికాః
బకాస్తత్రన బధ్యన్తే మౌనం సర్వార్థసాధకమ్. 466.

తా. తమ ముఖదోషంచేతనే (మాటలాడ గలగడం అనే తప్పుకి) చిలకల్ని, గోరింకల్ని బంధిస్తారు. కొంగల్ని ఎవరూ బంధించరు. అందుచేత మౌనంగా ఉండడం అన్ని పనులూ సాధించడానికి తగిన ఉపాయం.

శ్లో.ఆపద్గతం హససి కిం ద్రవిణాన్ధ మూఢ
లక్ష్మీః స్థిరా న భవతీతి కిమత్ర చిత్రమ్.
ఏతాన్ ప్రపశ్యసి ఘటాఞ్జలయన్త్రచక్రే
రిక్తా భవన్తి భరితా భరితా శ్చ రిక్తాః. 467.

తా. ఐశ్వర్యంతో ఒడలు కానని ఓ! మూఢుడా! ఆపదల్లో ఉన్నవానిని చూచి ఎందుకు నవ్వుతావు? లక్ష్మి ఒక చోట స్థిరంగా ఉండక పోవడంలో ఆశ్చర్యం ఏముంది? జలయంత్రచక్రానికి అమర్చిన ఈ ఘటాలను చూడడం లేదా? నీళ్లు లేనివి నిండుతూ ఉంటాయి, నిండి ఉన్నవి కాళీ అయిపోతూ ఉంటాయి. 467.

శ్లో.ఆర్తా దేవాన్న మస్యన్తి తపః కుర్వన్తి రోగిణః
నిర్ధనా దానమిచ్ఛన్తి వృద్ధా నారీ పతివ్రతా. 468.

తా. కష్టాలలో ఉన్నవాళ్లు దేవతలకు నమస్కరిస్తారు. రోగంతో బాధపడు తున్న వాళ్లు తపస్సు చేస్తారు. ధనం లేనివాళ్లు దానాలు చేయ్యాలని కోరుతారు. వృద్ధ స్త్రీ పతివ్రత అవుతుంది. 468.

శ్లో. ఆదౌ వేశ్యా పునర్దాసీ పశ్చాద్భవతి కుట్టనీ
సర్వోపాయపరిక్షీణా వృద్ధా నారీ పతివ్రతా. **469.**

తా. ప్రారంభంలో వేశ్యగా ఉండి, కొంతకాలం తరువాత దాసిగా ఉండి తరవాత తార్పుడుకత్తెగా ఉంటుంది. చివరకి ఏ ఉపాయాలు లేక వృద్ధస్త్రీ పతివ్రతాధర్మాలు బోధిస్తుంది. 469.

శ్లో. ఆత్మబుద్ధిః సుఖాయైవ గురుబుద్ధిర్విశేషతః
పరబుద్ధిర్వినాశాయ స్త్రీబుద్ధిః ప్రలయాన్తికా. **470.**

తా. తన బుద్ధి (ఆలోచన) సుఖకరం. పెద్దల ఆలోచన ఇంకా మంచిది. పరుల ఆలోచన వినాశకరం. స్త్రీల ఆలోచన ప్రళయాంతకం. 470.

శ్లో. ఆచారః పరమోధర్మ ఆచారః పరమం తపః
ఆచారః పరమం జ్ఞానమాచారాత్ కిం న సాధ్యతే. **471.**

తా. మంచినడవడికకు ఆచార మని పేరు. ఆచారమే గొప్ప ధర్మము. ఆచారమే గొప్ప తపస్సు. ఆచారమే గొప్ప జ్ఞానము. ఆచారమువ లన సాధించరానిది ఏదీ లేదు. 471.

శ్లో. అదౌ చిత్తే తతః కాయే సతాం సంపద్యతే జరా
అసతతాం తు పునః కాయే నైవ చిత్తే కదాచన. **472.**

తా. సత్పురుషులకు ముదిమి (ప్రశాంతత్వము) ముందు చిత్తములో వస్తుంది, తరవాత శరీరములో వస్తుంది. అసత్పురుషుల కైతే ముదిమి శరీరాని కే కాని మనస్సుకు ఎప్పుడూ రాదు. 472.

శ్లో. ఆపది మిత్రపరీక్షా శూరపరీక్షా రణాఙ్గణే భవతి
వినయే వంశపరీక్షా స్త్రియః పరీక్షా తు నిర్ధనే పుంసి. **473.**

తా. ఎవరు మిత్రులో కాదో ఆపత్సమయంలో తేలిపోతుంది. శూరుని పరీక్ష యుద్ధరంగంలో జరుగుతుంది. వినయాన్ని పట్టి వంశం ఎటువంటిదో పరీక్షించబడుతుంది. స్త్రీ ఎటువంటిదో భర్త ధనవిహీను డైనప్పుడు తెలుస్తుంది. 473.

శ్లో. ఆమరణాన్తాః ప్రణయాః కోపాస్తత్క్షణభఙ్గురాః
పరిత్యాగాశ్చ నిఃసఙ్గా భవన్తి హి మహాత్మనామ్. 474.

తా. మహాత్ముల ప్రేమ ప్రాణా లున్నంతవరకూ ఉంటుంది. వారి కోపం క్షణంలో నశించిపోతుంది. వాళ్లు త్యజించినారంటే త్యజించిన దాని మీద ఆసక్తి కూడ లేకుండా త్యజిస్తారు. 474.

శ్లో. ఆరభన్తేఽల్పమేవాజ్ఞాః కామం వ్యగ్రా భవన్తి చ
మహారమ్భాః కృతధియస్తిష్ఠన్తి చ నిరాకులాః. 475.

తా. తెలివితక్కువవాళ్ళు పనులు ప్రారంభించడమే తక్కువ, ఏదైనా ప్రారంభించినా ఊరికే కంగారుపడిపోతూ ఉంటారు. ధీమంతులు పెద్ద పెద్ద కార్యాలు ప్రారంభిస్తారు. ఏ మాత్రమూ కంగారు పడరు. 475.

శ్లో. ఆరమ్భగుర్వీ క్షయిణీ క్రమేణ లఘ్వీ పురా వృద్ధిమతీ చ పశ్చాత్
దినస్య పూర్వార్ధ పరార్ధభిన్నా ఛాయేవ మైత్రీ ఖలసజ్జనానామ్. 476.

తా. దుర్మార్గుల స్నేహం పగటి పూర్వార్ధంలో (సూర్యోదయం మొదలు మిట్టమధ్యాహ్నం వరకూ ఉండే) నీడ వంటిది, ప్రారంభంలో పెద్దగా ఉంటుంది, క్రమంగా క్షీణిస్తుంది. సజ్జనుల స్నేహం పగటి ఉత్తరార్థంలో (మిట్ట మధ్యాహ్నం) మొదలు సూర్యాస్తమయం వరకు ఉండే నీడ వంటిది, ప్రారంభంలో చిన్నదిగా ఉంటుంది, క్రమంగా పెద్దది అవుతుంది. 476.

శ్లో. ఆరభమాణస్య ధ్రువం లక్ష్మీర్మరణమపి భవతి పురుషస్య
తన్మరణ మనారమ్భేఽపి భవతి లక్ష్మీః పునర్న భవతి
(ప్రాకృతగాథకు అనువాదం) 477.

తా. ఏదైనా ఒక గొప్ప కార్యం ప్రారంభించిన వానికి తప్పకుండా లక్ష్మి లభిస్తుంది. మరణం కూడా రావచ్చు. అయితే అలాంటి కార్యం ప్రారంభించకపోయినా మరణం రాక తప్పదు, లక్ష్మి మాత్రం రాదు.

శ్లో. ఆరోప్యతే శిలా శైలే యత్నేన మహతా యథా
నిపాత్యతే క్షణే నాధస్తథాత్మా గుణ దోషయోః. 478.

తా. ఒక పెద్ద శిలను పర్వతంమీద ఎక్కించా లంటే ఎంతో ప్రయత్నం చెయ్యాలి. పైన ఉన్న దానిని క్రిందికి క్షణకాలంలో త్రోసి వేయవ

చ్చును. ఆత్మను (తనను తాను) గుణదోషాలతో చేర్చుట కూడా అట్లే. ఎంతో ప్రయత్నం చేస్తేనే కాని సద్గుణాలు సంపాదించడం కష్టం, దుర్గుణాలు సంపాదించడానికి ప్రయత్నం చేయవలసిన పని లేదు. 478.

శ్లో. ఆయుః ప్రశ్నే దీర్ఘమాయుర్వా చ్యం మౌహూర్తికైర్జనైః
జీవన్తో బహుమన్యన్తే మృతాః ప్రక్ష్యన్తి కం పునః. (సీ.దీ.) 479.

తా. నాకు ఆయుర్దాయం ఎంత అని ఎవరైనా ప్రశ్నిస్తే జ్యోతిష్కుడు దీర్ఘాయుర్దాయం అని చెప్పాలి. వాళ్లు జీవించి ఉన్నారా ఉన్నంతకాలమూ అతనిని గౌరవిస్తారు. మరణిస్తే ఎవరిని అడుగుతారు?.

శ్లో. అవృత్య శ్రీమదేనాన్ధానన్యోన్యకృతసంవిదః
స్వైరం హసన్తి పార్శ్వస్థా బాలోన్మత్త పిశాచవత్. (సీ.దీ.) 480.

తా. పక్క నున్న వాళ్లందరూ ధనమదాంధుని చుట్టూ చేరుతారు. ముందు గానే కూడబలుక్కొని బాలులను, పిచ్చివాళ్లను, పిశాచాలను చూచి నవ్వి నట్లు తమలో తాము నవ్వుకుంటుంటారు. 480.

శ్లో. ఆమధ్యాహ్నం నదీవాసః సమాజే దేవతార్చనమ్
సతతం శుచివేషశ్చేత్యేతద్దమ్భస్య జీవితమ్. (సీ.దీ.) 481.

తా. మధ్యాహ్నం వరకు నదీతీరం దగ్గరనే గడుపుతూ ఉండాలి. పదిమంది ఉన్న చోట దేవతార్చన ప్రారంభించాలి; ఎప్పుడూ మడి బట్టలతో ఉండాలి; ఇది డాంబకానికి ప్రాణం. 481.

శ్లో. ఆనన్దబాష్పరోమాఞ్చౌ యస్య స్వేచ్ఛావశంవదౌ
కిం తస్య సాధనైరన్యైః కింకరాః సర్వపార్థివాః (సీ.దీ.) 482.

తా. కావలసినప్పు డల్లా ఆనందబాష్పాలూ, రోమాంచమూ తెప్పించుకో కలిగిన వానికి ఇంక ఇతరసాధనా లేవీ అవరసం లేదు. రాజు లందరూ అతనికి కింకరులు అవుతారు. 482.

శ్లో. అకల్యాదానిశీథాచ్చ కుక్ష్యర్థం వ్యాప్రియామహే
న చ నిర్వృణుమో జాతు శాన్తాస్తు సుఖమాసతే. 483.

తా. ప్రొద్దుటినుంచి అర్ధరాత్రి వరకూ పొట్టకోసం ఏమేమో చేస్తూనే ఉంటాం కాని క్షణమైనా సుఖంగా ఉండలేము. శాంతస్వభావులు మాత్రం ఏ బాధా లేకుండా సుఖంగా కూర్చుంటారు. 483.

శ్లో. అహత్య చినుమః స్వర్గమపవర్గమపి క్రమాత్
అనుకూలే హి దామ్పత్యే ప్రతికూలే న కించన. (సీ.దీ) 484.

తా. దాంపత్యం అనుకూలంగా ఉంటే పట్టు పట్టి స్వర్గాన్నీ మోక్షాన్నీ కూడా సాధించవచ్చును. ప్రతికూలం అయితే ఏమీలేదు. 484.

శ్లో. ఆస్తే కశ్చన భిక్షుః సంగృహ్ణన్నవ్యయాని దశ
న మమేత్యవ్యయ యుగలం యాచామస్తం కిమస్త్యన్యత్ 485.

తా. ఒకానొక భిక్షువు ఉన్నాడు. ఆయన పది అవ్యయాలు సంగ్రహించుకొని కూర్చున్నాడు. 'న' 'మమ' (నాది కాదు) అనే రెండు అవ్యయాలు మాత్రమే నా కిమ్మని ఆయనను యాచిస్తాం. అంతకంటే ఏమి కావాలి?

"జ్ఞానం విరాగతైశ్వర్యం తపః సత్యం క్షమా ధృతిః
స్రష్టృత్వమాత్మసంబోధో హ్యధిష్ఠాతృత్వమేవ చ
అవ్యయాని దశైతాని నిత్యం తిష్ఠన్తి శఙ్కరే."

అని వాయుపురాణంలో చెప్పి నట్లు - జ్ఞానం, వైరాగ్యం, సర్వసమర్థత్వం, తపస్సు, సత్యం, ఓరిమి, ధైర్యం, సృష్టించే శక్తి, ఆత్మజ్ఞానం, సర్వజగత్తుకు అధిష్ఠాతగా ఉండడం అనే పది అవ్యయాలు అనగా ఏనాటికీ నశించని ధర్మాలు, నిత్యమూ శంకరుని యందు ఉంటాయి. 'న' 'మమ' అనేవి కూడా వ్యాకరణ శాస్త్రం ప్రకారం అవ్యయాలు. ('మమ' అనేది విభక్త్యంతం వలే కనబడే అవ్యయం). ఇన్ని అవ్యయాలూ ఉన్నవాడు ఈ రెండు అవ్యయాలు కూడా సంపాదించి నాకు ఇస్తే చాలు అని కవి "అవ్యయ" శబ్దంలో శ్లేషచేత చమత్కరిస్తున్నాడు. 485.

శ్లో. అహృత్య పరిత్యక్తా జనయన్త్యర్థాః సుఖాభాసమ్
అత్యన్తపరిత్యక్తాః పరమానన్దాయ కల్పన్తే. (సీ. దీ.) 486.

తా. ధనం సంపాదించి దానిని విడవడంవల్ల (వెచ్చించడంవల్ల) ఏదో సుఖం ఉన్నట్లుగా కనబడుతుంది. అసలు సంపాదించకుండానే ఉంటే అది పరనమానందహేతువు అవుతుంది. 486.

శ్లో. ఆమన్త్ర్య ధనికాన్ భోక్తుం వ్యయార్థం కి ను తప్యతే
హస్త్యప్రవేశ్యగేహస్య కా మైత్రీ హస్తిపాలకైః (పా.లో) 487.

తా. ధనికుల్ని భోజనానికి పిలిచి చాలా ఖర్చు అయిపోయిం దని విచారిస్తా వెందుకు. ఏనుగు ప్రవేశించడానికి తగిన ఇళ్లు లేనివాళ్లకి ఏనుగులవాళ్లతో స్నేహం ఏమిటి? 487.

శ్లో. ఆకాశమార్గే విక్షిప్తం వర్తులం ఫలమాపిలమ్
ప్రాగ్ భూమౌ పతనాత్ పర్యావర్తతే హి సహస్రశః (పా.లో) 488.

తా. ఆకాశంలోనికి విసిరిన గుండ్రని ఆపిల్ పండు నేలమీద పడేలోగా వెయ్యి పల్టీలు కొడుతుంది. 488.

శ్లో. ఆసన్నా హి పరీక్షాసౌ వన్దతేఽధ్యాపకానపి
సింహోఽపి కార్యే సంప్రాప్తే ప్రవర్తేత శృగాలవత్. (పా.లో) 489.

తా. పరీక్షలు దగ్గరపడుతున్నాయి కదా- ఇతడు ఉపాధ్యాయులకి కూడా నమస్కారాలు చేస్తున్నాడు. పని వస్తే సింహం కూడా నక్క వలె ప్రవర్తిస్తుంది. 489.

శ్లో. అర్జ్యతాం వేతనం భూరి త్వయా కిం తేన నో భవేత్
గేహే ప్రదీపితో దీపో నోపకారాయ మస్జిదః (పా.లో) 490.

తా. నువ్వు ఎంత పెద్ద జీతం సంపాదించుకుంటే మాత్రం మాకేమి లాభం? ఇంట్లో దీపం పెట్టుకుంటే మసీదుకు ఉపకారమా! 490.

శ్లో. ఆదావేవోన్నతం స్థానం న ప్రాప్తమితి మా శుచః
నిశ్రేణికాధిరోఢవ్యా త్వయైకైకపదక్రమాత్ (పా.లో) 491.

తా. మొదటనే ఉన్నతపదం లభించలేదని విచారించకు. ఒక్కొక్క మెట్టు చొప్పునే నిచ్చెన ఎక్కాలి కదా? 491.

శ్లో. ఆత్మనైవ హి సంబద్ధం సర్వశ్చిన్తయతే సదా
చిన్తయత్యల్పకూర్చోఽపి సదైవ స్వస్య కూర్చికామ్ (పా.లో) 492.

తా. ప్రతివాడూ కూడా ఎల్లప్పుడూ తన విషయాలను గూర్చే ఆలోచిస్తూ ఉంటాడు. చిన్నగడ్డంవాడికి కూడా ఎప్పుడూ తన గడ్డంమీదనే దృష్టి.

శ్లో. ఆసీద్యదా బలం కాయే జ్ఞానహీనస్తదాభవమ్
జ్ఞానే కించిదవాప్తేऽద్య శరీరం హన్త దుర్బలమ్ (పా.లో) 493.

తా. నా శరీరంలో బలం ఉన్నన్నాళ్ళూ ఏమీ తెలియలేదు. ఇప్పుడు కొంచెం తెలిసి వచ్చేసరికి శరీరంలో బలం ఉడిగిపోయింధి. 493.

శ్లో. ఆసన్నమేవ నృపతిర్భజతే మనుష్యం
విద్యావిహీనమకులీనమసంస్కృతం వా.
ప్రాయేణ భూమిపతయః ప్రమదా లతాశ్చ
యత్పార్శ్వతో భవతి తత్పరివేష్టయన్తి 494.

తా. రాజు (అధికారి) దగ్గర ఉన్నవాడు విద్యావిహీనుడైనా సత్కులప్రసూతుడు కాకపోయినా, సంస్కారం లేనివాడైనా వానినే చేరదీస్తూ ఉంటాడు. సాధారణంగా రాజులు, స్త్రీలు, లతలు ప్రక్క నున్న వారి(టి)నే చుట్టుకుంటారు. 494.

శ్లో. ఆదిత్యచన్ద్రావనిలోऽనలశ్చ
ద్యౌర్భూమిరాపో హృదయం యమశ్చ
అహశ్చ రాత్రిశ్చ ఉభే చ సన్ధ్యే
ధర్మశ్చ జానాతి నరస్య వృత్తమ్ 495.

తా. సూర్యచంద్రులు, వాయువు, అగ్ని, ఆకాశము, భూమి, జలము, తన హృదయము, యముడు, పగలు, రాత్రి, రెండు సంధ్యలు, ధర్మము ఇవి మానవుని నడవడికకు సాక్షులు. 495.

శ్లో. ఆపత్కాలే తు సంప్రాప్తే యన్మిత్రం మిత్రమేవ తత్
వృద్ధికాలే తు సంప్రాప్తే దుర్జనోऽపి సుహృద్భవేత్. 496.

తా. ఆపదలలో కూడా మిత్రుడుగా ఉన్నవాడే నిజమైన మిత్రుడు. అభివృద్ధిలో ఉన్నప్పుడు దుర్జనుడు కూడా మిత్రు డౌతాడు.
496.

శ్లో. ఆలస్యం స్త్రీసేవా సరోగతా జన్మభూమివాత్సల్యమ్
సంతోషో భీరుత్వం షడ్వ్యాఘాతా మహత్త్వస్య. 497.

తా. సోమరితనము, ఎక్కువగా స్త్రీవ్యామోహము, అనారోగ్యము, జన్మభూమిమీద ఎక్కువ ప్రేమ, ఉన్న కొద్దితో సంతృప్తి చెందడము, పిరికితనము-ఈ ఆరూ గొప్పవా డవడానికి విఘ్నాలు. 497.

శ్లో. ఆశ్రితానాం భృతౌ స్వామిసేవాయాం ధర్మసేవనే
పుత్రస్యోత్పాదనే చైవ న సన్తి ప్రతిహస్తకాః. 498.

తా. ఆశ్రితులను పోషించడంలోను, ప్రభువును సేవించడంలోను, ధర్మం ఆచరించడంలోను, పుత్రోత్పాదన విషయంలోను ప్రతినిధులు ఉండరు, ఎవరికి వారే చేసుకోవాలి. 498.

శ్లో. ఆపద్యున్మార్గగమనే కార్యకాలాత్యయేషు చ
అపృష్టేనాపి వక్తవ్యం భృత్యేన హితమిచ్ఛతా 499.

తా. ఆపదలు వస్తాయి అనుకొన్నప్పుడు, ప్రభువు చెడు త్రోవలో నడుస్తున్నప్పుడు,పని చేయవలసిన సమయం మించిపోతున్నప్పుడు, ప్రభువు హితం కోరే భృత్యుడు అతడు అడగకపోయినా చెప్పాలి. 499.

శ్లో. ఆదేయస్య ప్రదేయస్య కర్తవ్యస్య చ కర్మణః
క్షిప్రమక్రియమాణస్య కాలః పిబతి తద్రసమ్ 500.

తా. ఏదైనా తీసికొనవలసి ఉన్నా, ఇవ్వవలసి ఉన్నా, చేయదగిన పని వెంటనే చేయకపోయినా కాలం దానిలో ఉన్న రుచిని హరించివేస్తుంది. 500.

శ్లో. ఆత్మనశ్చ పరేషాం చ యః సమీక్ష్య బలాబలమ్
అన్తరం నైవ జానాతి స తిరస్క్రియతేఽరిభిః. 501.

తా. తనకు శత్రువులకు ఉన్న బలాబలాలను పరీక్షించి వాటిలో ఉన్న హెచ్చు తగ్గులను తెలిసికొననివానిని శత్రువులు తిరస్కరిస్తారు. 501.

శ్లో. ఆధివ్యాధిపరీతాపాదద్య శ్వో వా వినాశినే
కో హి నామ శరీరాయ ధర్మాపేతం సమాచరేత్. 502.

తా. మనోవ్యాధులవల్ల,రోగాలవల్లా బాధపడుతూ నేడో రేపో రాలిపోయే ఈ శరీరం కోసం ఎవడైనా ధర్మానికి విరుద్ధంగా ప్రవర్తిస్తాడా! 502.